THE ANDHRA PATRIKA-MADRAS.

సిద్ధముగ నున్నవి! సిద్ధముగ నున్నవి!
రాజా - పేదా
(మార్క్ ట్వేన్) వెల రు. 2-0-0
అనువాదం: నండూరి రామమోహనరావు.
ఆంధ్ర గ్రంథమాల, పోస్టు బాక్సు 212, మద్రాసు-1.

ఆంధ్రపత్రిక

3182276

అత్యుత్కృష్టముగ సిద్ధముగా నున్నది
అలెగ్జాండర్ డ్యూమా రచించిన
కౌంట్ ఆఫ్ మాంట్ క్రిస్టో
(మొదటి, రెండవ భాగములు)
అనువాదం: మూరంపూడి సీతారాం.
ఒక్కొక్క భాగము వెల 3-8-0
ఆంధ్ర గ్రంథమాల, పోస్టు బాక్సు 212, మద్రాసు-1.

Regd. No. M, 1118 సంపుటం 39. సంచిక 115 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. శుక్రవారం 25-7-1952 వెల 1 అణా. హాలీ 0-1-2.

భారత రాష్ట్రపతి ఆమోదించిన వ్యక్తే కాశ్మీర్ అధిపతిగా ఎన్నిక

నేపాల్ ప్రధానిపై కాంగ్రెస్ కార్యవర్గ ఆంక్ష

ఖట్మాండు, జూలై 23. నేపాలు ప్రధానమంత్రి ఎం. పి. కోయిరాలాగారును మంత్రివర్గంలోని యితర కాంగ్రెసు సభ్యులును తమపదవులకు 48 గంటలలోగా రాజీనామా యివ్వనియెడల, వారిని 'నేపాలు కాంగ్రెసుపార్టీలోనుంచి 3 సంవత్సరాల వరకు బహిష్కరించబడుదురని నేపాలుకాంగ్రెసు కార్యవర్గము నేడు తీర్మానం చేసినది.

నేపాలు కాంగ్రెసు మంత్రివర్గంలోని సువర్ణ సంషేరు (ఖజానా మంత్రి) యమ్. పి. ఉపాధ్యాయ (హోంశాఖా మంత్రి) గణేశ్‌మాన్ సింగ్ (ఆహారమంత్రి) కాంగ్రెసు కార్యవర్గము యొక్క ఆదేశము వలన రాజీనామా యిచ్చారు. అఖిల నేపాలు కాంగ్రెసు కమిటీ సమావేశము జరుగనున్నదనియు యీ సమావేశము జరుగక పూర్వమే వన్ని అణగద్రొక్కి వేయాలని కాంగ్రెసు కార్యవర్గము నా ప్రైవేటు పత్రికద్వారా ప్రధానమంత్రి యగు యం. పి. కోయిరాలాగారు అన్నారు. నేపాలు కాంగ్రెసు ప్రెసిడెంటయిన టి. పి. కోయిరాలాగారు అఖిల నేపాలు కాంగ్రెసు కమిటీ సమావేశము 20 దినములలో జరుగవలెనని నిర్ణయించి సభ్యులను ఆంగుకు ఆహ్వానించారు. నేపాలు మంత్రివర్గంలో 11 మంది మంత్రులున్నారు. వారిలో 7 మంది కాంగ్రెసు పార్టీకి చెందినవారు. వీరిలో 5 మంది తమ పదవులకు రాజీనామా యిచ్చారు. నేపాలు కాంగ్రెసు కార్యవర్గం చేసిన తీర్మానానికి పై కెన్నడు మంత్రులు ఈ ఆరుగురు భూతులై యున్నారు. ప్రధానమంత్రి యగు కోయిరాలాగారు అనవసరమైన యువ్వదలచని భోమవారంనాడు తీర్మానం చేయబడెను. కాని ప్రధానమంత్రి ఆ నిర్ణయమును పరిహరించుటకు నిరాకరించెను. ఈ విధంగా కాంగ్రెసు కార్యవర్గం ఆదేశించుటకు కారణం వ్యక్తిగతమైనవి కాక రాజకీయాలే అని యం. పి. కోయిరాలాగారు అన్నారు. అఖిల నేపాలు కాంగ్రెసు కమిటీ ఏ విధంగా నిర్ణయిస్తే తాము అవిధంగా చేయడానికి సిద్ధంగా ఉన్నామని ప్రధాన మంత్రి కోయిరాలాగారు నేపాలు రేడియోలో తమ సందేశము పంపుతూ చెప్పారు. ప్రధాన మంత్రికిని కాంగ్రెసు కార్యవర్గ సభ్యులకును మధ్య సమాధానమును చేకూర్చుటకై జరిగిన ప్రయత్నములేవీ ఫలించలేదు. నేపాలు కాంగ్రెసు ప్రెసిడెంటయిన టి. పి. కోయిరాలాగారు ప్రధానమంత్రి యగు యం. పి. కోయిరాలాగారిని మన్నించి పాయం కొలము కలిసికొనినట్లూ దెలియదు. ఈవ్యవహార సందర్భములను గూర్చి పోలీసు జారీ వారాయకులైన జయప్రకాశ్ నారాయణగారు యిలా అన్నారు. నేపాలు మంత్రివర్గములో ఎవరెవరిని మంత్రులుగా చేర్చుకోవలెనే విషయమై నేపాలు కాంగ్రెసు కార్యవర్గము ఉత్తర్వులు జారీ చేసి ఆర్డినెంసు సక్రమముకోరు నేపాలు ప్రధాని యగు యం. పి. కోయిరాలాగారిని శాసించాలని కాంగ్రెసు అధ్యక్షుడైన బి. పి. కోయిరాలాగారికి కొన్ని తంతివార్తలను జయప్రకాశ్ నారాయణగారు పంపించారు. అయిదారు పోదరులకు స్నేహితుల్యా పంపిన సందేశములో యనిజయప్రకాశం గారు అన్నారు.

పాక్ ఆమోదము

పాకిస్థాన్ రాజ్యపరిషత్, జూలై 23:— కాశ్మీరు సంభాషణలను పాకిస్థాన్ విదేశాంగ మంత్రులతో జరిపే విషయమై డాక్టర్ గ్రహం చేసిన సూచనను పాకిస్థానుకూడా ఆమోదించిందని తెలుస్తున్నది. ఉభయులు అంగీకరించినట్లయితే ఈ విషయమై ప్రకటన జరుగుతుంది.

'హనుమకొండ అధ్యక్షుని

హైదరాబాదు, జూలై 24: హనుమకొండ కైలక్షనుకు తాము అభ్యర్థిగా నిలబెట్టిన శ్రీ రమణారావుని ఖైదులోంచి విడుదల చేయవలసిందని అపోజిషన్ పి. డి. ఎఫ్ పార్టీవారు హోంమంత్రి శ్రీ కంగూకు విన్నవించుకున్నారు. శ్రీ బిందు ఈ విషయాన్ని తాను ఆలోచించి నిలవని సమాధానం చెప్పారు.

తృప్తికరంగా ఢిల్లీ చర్చలు పర్యవసానం: పార్లమెంటులో ప్రధాని నెహ్రూ వివరణ

భారత పౌరహక్కులు పూర్తిగా అన్వయించ గలవని ప్రకటన: ఒప్పందం పరతులు

న్యూఢిల్లీ, జూలై 24. కాశ్మీర్ సంస్థానానికీ, ఇండియన్ యూనియనుకీ మధ్య సంబంధ బాంధవ్యాలమీద భారతప్రభుత్వానికీ కాశ్మీర్ ప్రభుత్వ ప్రతినిధులకూ సంతృప్తికరమయిన ఒప్పందం కుదిరిందని భారతప్రధాని నెహ్రూ నేడు పార్లమెంటులో వెల్లడించారు.

"ఈ ఒప్పందం కాశ్మీర్ ప్రజల ఆశయాలకు అనుగుణంగాను, భారత రాజ్యాంగాన్ని అనుసరించి చేసుకోబడినది. అయితే ఇది శాశ్వతంగా అమలు వుంటుందని అనుకోనక్కర లేదు. క్రమక్రమంగా మరిన్ని వివరాలనుకూడా దీనికి జేర్చవచ్చును," అని ఆయన వివరించారు.

కాశ్మీర్ ప్రధాని అబ్దుల్లా, ఇతర ప్రతినిధులూ పార్లమెంటు భవనంలో నే ఉండి ఈ ప్రసంగాన్ని ఆలకించారు.

కాశ్మీర్ ప్రభుత్వాధ్యక్షుడుగా ఎన్నికయిన వ్యక్తి, కాశ్మీర్ శాసనసభ సిఫార్సుమీద భారతప్రభుత్వాధ్యక్షుని అమోదంపొందిన వ్యక్తిఅయి ఉండాలన్న అంశమూ, భారత రాజ్యాంగంలోని ప్రాథమికహక్కులు కాశ్మీర్ భూమి సంస్కరణలకు అడ్డురాకున్న అంశమూ, సంస్థానంలో అంతరంగిక పరిస్థితులవల్ల అనాంతర పరిస్థితి ఏర్పడినట్లుగా భారతప్రభుత్వాధ్యక్షుడు ప్రకటించేట్లయితే, దానికి కాశ్మీర్ శాసనసభకూడా అధికారాన్ని ముందుగా పొందాలన్న నియమమూ ఈ ఒప్పందంలో ప్రధానమైనవి.

ఈ ఒప్పందం అమలుజరగటానికి భారతప్రభుత్వాధ్యక్షుడు 870 వ సూత్రంకింద ఉత్తరువులు చేయవలసి వుంటుందని నెహ్రూ తెలియజేశారు.

ఒప్పంద వివరాలు

ఒప్పందంలో ముఖ్యాంశాలను పండిత నెహ్రూ ఈ కింది విధంగా వివరించారు:

(1) కాశ్మీర్ ప్రభుత్వాధ్యక్షుడు కాశ్మీర్ శాసనసభ సిఫార్సు చేయగా భారతప్రభుత్వాధ్యక్షుడు, అమోదించిన వ్యక్తులే కాశ్మీర్ ప్రభుత్వాధ్యక్షులుగా ఉండవలెనని అంగీకరించబడ్డది. ఈ అధ్యక్షుడు సాధారణంగా రీజెంటు పదవిలో ఉంటాడు. ఎన్నిక పద్ధతిని కాశ్మీర్ శాసనసభే నిర్ణయించుకుంటుంది.

(2) జాతీయ జండా: భారత

(2-వ పేజీ చూడుడు)

ప్లానింగ్ కమిషన్ తుది నివేదిక

(ఆంధ్రపత్రిక విలేఖరి)

న్యూఢిల్లీ, జూలై 23: ప్లానింగు కమిషన్ అంతిమ నివేదిక భారత ప్రభుత్వానికి ఆగస్టు 9వ తేదీన సమర్పించబడుతుందనీ, 12 వ తేదీన అది దేశంలో అంతటా విడుదలచేయబడగలదనీ తెలుస్తున్నది.

లెజిస్లేచర్ కాంగ్రెసు పార్టీ

మదరాసు, జూలై 24: మదరాసు లెజిస్లేచర్ కాంగ్రెసు పార్టీ కార్యవర్గం 27 తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు హాంటులోని ప్రభుత్వభవనంలోని పార్టీ కార్యాలయంలో జరుగుతుందని కార్యదర్శులు ప్రకటిస్తున్నారు.

ఈజిప్టులో తిరిగి ఆలీమెహర్ పాషా మంత్రివర్గ ప్రతిష్ఠాపన

ఆకస్మిక సైనికవిప్లవం వివరాలు

కైరో, జూలై 23. జనరల్ మహమ్మద్ నాగ్వీబ్ నాయకత్వాన ఈజిప్టు సైన్యం ఈ వేళ తిరుగుబాటుజరిపి హిలాలీ పాషాస్థానే ఆలీ మహర్ పాషా అనే వృద్ధ రాజకీయవేత్తను ప్రధానమంత్రిగా ప్రతిష్ఠించింది. ఈ తిరుగుబాటుయావత్తూ రక్తపాతంలేకుండా ప్రశాంతంగా జరిగిపోయింది.

భూ సైన్యం పాలించిన ఈ తిరుగుబాటులో టాంకులూ విమానాలూ కూడా పాలొన్నాయి.

పి. పా. యి. కి మంచిలోనంచి తీవ్రగామాలైనవారిని తొలగించటం, రాజకీయపక్షాలు రద్దు చేయ్యటం అరికట్టడం ఈ విప్లవంయొక్క ముఖ్యోద్దేశ్యంగా ప్రకటించబడింది.

ఆలీ మహర్ పాషా నేటిరాత్రి ఒక ప్రకటన చేస్తూ "పరిస్థితి యింకా నివ మంగానే వుంది; ఒకటి రెండు గోల్లలో స్థితిగతులు కుదటబడవచ్చునని" అన్నారు.

ఆలీ మహర్ కొత్తమంత్రి వర్గాన్ని ఒకవారాని ఏర్పాటు చేసినట్లూ, ప్రధానమైన పాలు శాఖలను యుద్ధ, నౌకా, విదేశీ, మూలశాఖలను తమ చేతిక్రిందనే వుంచుకున్నట్లు తెలుస్తున్నది.

ఇప్పుడు ఈ విప్లవానికి నాయకత్వం వహించిన జనరల్ నాగ్వీబ్ మహమ్మద్‌ను రెండువారాల క్రిందట అప్పటి ప్రధానమంత్రి మిర్రీపాషా యుద్ధశాఖామంత్రిగా నియమించాలని ఉద్దేశించగా ఈజిప్టురాజు ఫరూక్ దానికి అడ్డుపడి ఆ నియామకం జరగనివ్వకుండా చేశాడు. జనరల్ మహమ్మద్ తన సైన్యాలతో ఈ వేళ ఈజిప్టులోని ముఖ్యనగరాలన్నిటినీ ఆక్రమించుకోగానే, యిక నుంచి సర్వసేనానిని తానేనని ప్రకటించుకున్నాడు.

ఇది జరిగిన తర్వాత కొద్దిసేపటికి, రాత్రి ప్రొద్దుపోయినతర్వాత, ఫరూక్ రాజు నాగ్వీబ్ ఈ సర్వసేనాధ్యక్షత్వాన్ని గ్రహించవలసిందిగా ఒక ఫర్మానా జారీ చేశాడు.

నేటి సాయంత్రానికి కైరో యింకా మిలిటరీ ఆక్రమణ క్రిందనే వుంది. కాని సైనికదళాలు కైరో వీధులలోనుంచి క్రమక్రమంగా అప్పుడే ఉపసంహరించి వేయబడుతున్నాయి.

హిలాలీపాషా మంత్రివర్గం అక్కడ అలెగ్జాండ్రియాలో అధికార స్వీకారంచేసి యింకా సరిగా 9 గంటలన్నా కాలేదు ఇంతలో కైరోలో మధ్యాహ్నం 8 గంటలకు ఈ విప్లవం ప్రారంభమైంది. పాయంత్రానికల్లా హిలాలీ పాషా రాజీనామా ఇచ్చేశాడు. జనరల్ నాగ్వీబ్ ఈ తిరుగుబాటును ప్రారంభించే ప్రారంభం చిటలోనే కొంతమంది ఉన్నత సైనికోద్యోగులను కస్టడీలోకి తీసుకున్నాడు. వీరికి ఎలాంటిశిక్షగాని ఎటువంటి అపకారం గలగనివ్వనని, అదనంగానే వారిని విడిచిపెడతానని, జనరల్ నాగ్వీబ్ హామీ ఇచ్చాడు. ఈ నాగ్వీబ్ కైరోలోని సైనికోద్యోగుల క్లబ్బుకు అధ్యక్షుడు. రాజాగారు మంత్రుల నియామకంలో నేమి ఉద్యోగుల నియామకంలో నేమి యాక్తా యుక్త విదక్షణ ఏమీ చూపించటం లేదని ఈ క్లబ్బులోని సభ్యులు అనేకమంది బాహాటంగా విమర్శ చేసిన కారణంగా ఈ క్లబ్బు ఇటీవల మూసివేయబడింది. నేటి తిరుగుబాటు ముగింపుకు రాగానే, జనరల్ నాగ్వీబ్ ఒక ప్రకటన చేస్తూ, పరిపాలనా వ్యవస్థ అంతటా అవినీతి లంచగొండితనం వ్యాపించి పోవటం వల్ల ప్రభుత్వానికి స్థైర్యం అన్నది లేకుండా పోయిందనీ, పాలస్తీనాలో తమ పిటమికూడా ఇదే కారణం అనీ అన్నాడు.

ఫరూక్ రాజు అంతరంగిక అమాత్య మండలి అధ్యక్షుడైన మాజీ అలీ పాషా సెక్రటరీ రాజీనామా ఇచ్చినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది. ఫరూక్ రాజు పాలికాబోగ్ విమానం కైరో విమానాశ్రయం నుంచి బయలుదేరిపోతుండగా క్రిందకు తూలి పేయబడినట్లు కైరోనుంచి తప్పిన ప్రయాణీకులు చెబుతున్నారు. రాజాగారు విమానంలో ఉన్నదీ లేదీ తమకు తెలియదని వారు చెప్పారు. విమానాశ్రయ అధికారుల ఉత్తర్వులు ఉల్లంఘించి యీ విమానం బయలుదేరి పోలోగా యీ పని జరిగిందట.

బ్రిటిష్ ప్రధాని చర్చిల్ పార్లమెంటులో యీ వేళ ప్రతిపక్షనాయకుడు అట్లీ వేసిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, తనకు తెలిసినంతవరకు విప్లవం కైరోలో చేరిప్పటికి ఆలెగ్జాండ్రియాలో జరగలేదనీ ఏది ఏమైనా, ఇందువల్ల ఈజిప్టులోని బ్రిటిష్ వారి ధన ప్రాణాలకు హానికలిగే ప్రమాదం ఏమీలేదని స్పష్టంచేశారు. జనరల్ నాగ్వీబ్ విదేశీయుల ప్రాణాలకు కాపాడుతామని హామీ ఇచ్చాడు

'చీరెలదుత్పత్తి పూర్తిగా చేనేత పరిశ్రమకు ఇవ్వాలి'

కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర చేనేతకాంగ్రెస్ విజ్ఞప్తి: పరిశీలిస్తామని మంత్రి సోమీ

(ఆంధ్రపత్రిక విలేఖరి)

న్యూఢిల్లీ, జూలై 23. మద్రాసు రాష్ట్ర చేనేత కాంగ్రెసు (నిషేధం), మూల సంపదలలో కొన్ని కొన్ని విధాలాన్ని అమలుపరించాలని, చీరల ఉత్పత్తి కేవలం చేనేతపరిశ్రమకు అప్పగించాలని ప్రభుత్వానికి ఒక విజ్ఞప్తిచేసింది—ఆ విజ్ఞప్తిని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని వాణిజ్య పరిశ్రమలమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు రాజ్యసభలో శ్రీ కొమ్మా వాడి సూర్యనారాయణ ప్రశ్నకు సమాధానమిచ్చారు. మూలధనాన్ని తగ్గించాలని, ప్రభుత్వం చాలాబరకు చేనేత సంస్థలే కొనాలని, చేనేత పరిశ్రమకు ఎక్కువ పన్ను మంచి ధరపరిహారం చేయాలి—కొందరు మద్రాసు శాసన సభ్యులు విజ్ఞప్తిచేశారా అని అడగగా, లేదు అని మంత్రి చెప్పారు. మూలధనం ఎగుమతికి అనుమతి ఇచ్చేముందు, ఆ విషయమై రాష్ట్రప్రభుత్వాల అభిప్రాయాలను తెలుసుకొనటం లేదనికూడా మంత్రి తెల్పారు. మూలధనానికి యంత్రాలుఉన్న ప్రతి పవ్రత్ర పారిశ్రమికుడు, 1949-50 సంవత్సరాలలో తాను అమ్మగలిగిన నూలులో 1/8 వంతును ప్రస్తుతం ప్రతి మూడు నెలలో అమ్మకానికి పెడ్తూ ఉండాలి. యుద్ధానంతరం చేసిన నిబంధనల ప్రకారం ప్రతి రాష్ట్రంలో మిల్లులు నూటికి 25 వంతులు, మద్రాసురాష్ట్రంలో నూటికి 50 వంతులు చేనేతపరిశ్రమకు పనిలాలి. కాని ఈమధ్య వచ్చిన ఆర్థిక మాంద్యంవల్ల కొందరు నూలు తీసుకోటంలేదు అని మంత్రి తెల్పారు. ధోవతులు, చీరెలు మొదలైనవి కొరగా ఉత్పత్తిచేయటానికి చేనేతపరిశ్రమకు పోయం ఎంతవరకు విరాళముందో చూస్తామని శ్రీ మూర్తి వారాయణ ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. మరొక ప్రశ్నకు, మార్చి 1952 నాటికి (అంటే ఏప్రిల్‌లో ఎగుమతి నిబంధనలు సడలించటానికిముందు) మన మిల్లులో 80652 బేళ్ల నూలు (రేలు 400 పౌన్లు) పడిఉన్నదని తెల్పారు. ప్రభుత్వం ప్రతి సంవత్సరం రైల్వే, రక్షణశాఖ, తంతిపాలాశాఖలు మొదలైన వాటికోసం దాదాపు రూ. 9 కోట్ల విలువైనకుడ్డ (నూలు, ఊలు, పట్టు) కొంటూ ఉంటుందని తెల్పారు.

'కాశ్మీర్ నిర్ణయాలు భారత రాజ్యాంగానికి విరుద్ధంకావు'

తనపై సంపూర్ణ విశ్వాసం వుంచమని కాంగ్రెసుపార్టీ సభలో అబ్దుల్లా విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూలై 23. "కాశ్మీరు రాజ్యాంగ పరిషత్తు నిర్ణయాలు భారత రాజ్యాంగ విధానానికి సంపూర్ణంగా అనుగుణమైనవి. నాయందుమీరుసంపూర్ణమైన విశ్వాసము వుంచవల్సింది. భారత రాజ్యాంగ విధానంలో సంతకం చేసిన నేను దానికి భిన్నంగా యేమీ చేయను. కాంగ్రెసు సిద్ధాంతాలకు నేను అనుగుణంగా వ్యవహరిస్తున్నాను." అని కాశ్మీర్ ముఖ్యమంత్రి షేక్ మహమ్మద్ అబ్దుల్లా కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సభలో ఉపన్యసిస్తూ చెప్పినట్లు తెలుస్తున్నది.

నెహ్రూ అధ్యక్షతన జరిగిన ఈ సభలో కాశ్మీరు ముఖ్యమంత్రి యింకా యిలా అన్నారు కాశ్మీరు పరిస్థితులు విలక్షణమైన పరిస్థితుల్లో కాశ్మీరులో కాంగ్రెసు విధానాలను శీఘ్రంగా అమలుచేయడం అవసరము. 20 సంవత్సరాలనుంచీ నేను కాంగ్రెసును అనుసరిస్తున్నాను. కాంగ్రెసు ఆశయములు నాకు ఉత్సాహం కలిగించాయి కాశ్మీరు ప్రభుత్వ విధానాలు కాంగ్రెసు ఆశయాలకు అనుగుణమైన దమటకు యిట్టి సందేహమూ లేదు భారత రాజ్యాంగానికి భిన్నంగా ఏమీ చేయవని మీరు విశ్వసించదగుదురు. ఒకానొక వార్తాసంఘము పారణ్‌ధీర్ సింగ్‌పురా ఉపన్యాసాన్ని తప్పుగా ప్రకటించడంవల్ల భారతదేశంలో అపోహలు వ్యాపించాయి. నేనే యము. మరునాడే కాశ్మీరు సమాచార శాఖ వైరక్తులు నేను చేసిన ఉపన్యాసముయొక్క సత్య ప్రతిని ఆవార్తా సంఘమువకు అందజేశాడు. కాని ఆ వార్తా సంఘం దాన్ని ప్రకటించక వికృతమైన తమ పూర్వ వార్తనే అంటిపెట్టుకున్నారు. ఆవార్తాసంఘము వికృతమైన వార్తను ప్రకటించినప్పటికీ, నా పూర్వములు, విశ్వాసములు బాగా తెలిసిన మీరు, ఇండో-కాశ్మీరు సఖ్యము ఆశయ సామ్యముపై ఆధారపడివున్నదని తెలిసిన మీరు నా విషయమై యిట్టి అనుమానాలు పెట్టుకోనివ్వరనుకోను. నిరంకుశ రాజరికాన్ని అంతం చెయ్యడానికి చిరకాలం క్రిందటనే కాశ్మీరు ప్రజలు కంకణంకట్టుకున్నారు. ఈ ప్రతిజ్ఞను నెరవేర్చాల్సి వున్నది. కాశ్మీరులో రాజరికాన్ని రద్దుచేస్తే నిజాముగతి యేమవుతుందో! అని భారతదేశంలో కొందరు అనుకుంటున్నారు. ఈ విషయాన్ని నిర్ణయించుకొనవలసినది హైదరాబాదు ప్రజలు, కేంద్ర ప్రభుత్వము అయివున్నారు. ఇంక

(2-వ పేజీ చూడుడు)

భూమిని సేద్యంచేసే కౌలుదార్ల రక్షణకు హైదరాబాద్ ఆర్డినెన్సు?

హైదరాబాదు, జూలై 23 ప్రస్తుతం శాసనసభ సమావేశం ముగియగానే హైదరాబాదు ప్రభుత్వం భూమిలో కౌలుచేస్తున్న రైతులను వెళ్ళగొట్టేయకుండా వీలు లేకుండా ఒక ఆర్డినెన్సు జారీచేయ నిశ్చయించుకున్నట్లు రూఢిగా తెలుస్తున్నది.

కౌలాలను కౌలుకు చేసేవాళ్ళను వెళ్ళగొట్టకుండా త్వరలోనే తగిన కార్యక్రమ రీతులకోసం గలవని నేడు శాసనసభలో ముఖ్యమంత్రి ప్రకటించారు ఈ విషయంలో ఎట్లా వ్యవహరించవలసింది, మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ మాణిక్యరావు దానిపట్టి వున్నారనిగూడా ఆయన అన్నారు.

బాలి.

గంటల పంచాంగం

శ్రీమన్మహా పంచదశ్వర శ్రీభవన శకే 1952 సం॥ జూలై 25 శుక్రవారం శకే తృతీయ ప 12-40 బుధ ప 9-6 వర్జ్యం లే 6-5 ల 7-58 కు.

శుభ చవితి జూలై 26 శనివారం శకే చవితి ప 8-0 పూర్వ ప 12-8 వర్జ్యం రా 8-2 ల 9-48 కు.

ఆంధ్రపత్రిక

ఒడుదొడుకులు దొంతరించిన జీవనపు యాత్రికుడు తన మనఃశాంతి కరిగి పోకుండ కనిపించుకునేటి కరాయంగను పరమదుర్గమపరమాం కెంపన్-(మహాభారతము)

మందన సం॥ శ్రావణ శు॥ తృతీయ

శుక్రవారం

రాయలసీమ

రాష్ట్ర అసెంబ్లీకి చెందిన ఎందరుమంది ఆంధ్ర శాసన సభ్యులు కేంద్ర ఆహార మంత్రి కిద్వాయిగారికి వేమారెడ్డిగారి అధ్యక్షతన ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. రాయలసీమలో నంభవిస్తున్న నిరంతర క్షామ ప్రమాదాన్ని శాశ్వతంగా నివారించడానికీ, నీటి పారుదల విద్యుచ్ఛక్తి, స్కీములు అమలు చేయడానికీ భారత ప్రభుత్వం వెంటనే పదికోట్ల రూపాయలు కేటాయించాలని వినతిపత్రంలో అభ్యర్థించారు. ఇది మద్రాసు శాసనసభలోని వివిధ పక్షాలకు చెందిన సభ్యులు పార్టీ విభేదాలను పాటించకుండా చేసిన విజ్ఞప్తి; కేవలం ప్రజల మేలుకోరి తక్షణ అవసరాల నిమిత్తం చేసిన విన్నపం.

రాయలసీమ ఘోరమైన క్షామబాధనుంచి ఇప్పటికీ కోలుకోనే లేదు; వచ్చే సాలు వరికైనా కోలుకుంటుందో లేదో, పంటలు ఏవిధంగా వుంటవో, క్షామబాధ కొంతవరకైనా తగ్గిపోతుందో లేదో చెప్పలేము.

గత నాలుగైదు నెలలనుంచీ గంజికేంద్రాల స్థాపనద్వారా, తదితర సహాయకార్యకలాపం ద్వారా జరిగిన పని శాశ్వతిక ఉపశమనాన్ని కలిగించి, తక్షణ ప్రమాదాన్ని తగ్గించేదేగాని, శాశ్వత క్షామ నివారణకు విశేషంగా దోహదం చేసేదికాదు.

రాయలసీమకు తరుచూ సంభవిస్తున్న ఘోర క్షామబాధను శాశ్వతంగా నివారించాలంటే స్థిరమైన విధానాన్ని, అభివృద్ధి పథకాన్ని అమలు జరపడం ద్వారానే అది సాధ్యపడుతుంది. దీనికి పట్టుదల, సంకల్పం అవసరం. ధనసహాయం చేయవలసిన బాధ్యత ప్రభుత్వానిది.

రాయలసీమ అభివృద్ధి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చేయవలసినసహాయాన్ని చేయలేకపోతున్నది; దీనికి ధనాభావమే కారణం కావచ్చు.

విద్యుచ్ఛక్తి అభివృద్ధి విషయంలో గత ఆరు సంవత్సరాలలోనూ రాష్ట్ర ప్రభుత్వం దాదాపు 29 కోట్ల ధనం ఖర్చుపెట్టగా అందులో రాయలసీమకోసం వెచ్చించింది 79 లక్షలేననీ, అధికారోత్పత్తి పథకాలకుగాను ఈ సాలుకు ఖర్చుయే 45 లక్షలలో రాయలసీమ వంతు 5½ లక్షలేననీ, ప్రైమరీ, సెకండరీ విద్యావ్యాప్తి విషయంలోకూడా మొత్తం 9 కోట్లలో తమ వంతు 93 లక్షలేననీ రాయలసీమ శాసనసభ్యులలో కొందరు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర వాదాన్ని బలపరుస్తూ చేసినప్రకటనను ఎవరూ కాదనలేరు. రాష్ట్రప్రభుత్వం చూపే ఈ వివక్షణాభావం ఒక్క రాయలసీమవిషయంలోనేగాక మిగతా ఆంధ్ర జిల్లాల విషయంలో కూడా గోచరిస్తూనే వున్నది. మన ప్రత్యేక రాష్ట్రం మనకు ఏర్పడడమే దీనికి విరుగుడు.

రాయలసీమ కరువుబాధను శాశ్వతంగా తొలగించి వేయడానికీ, అక్కడ వున్న జలాశయ నిర్మాణావసరాలను, పారిశ్రామికాభివృద్ధి అవకాశాలను పరిశీలించడానికీ త్వరలోనే భారతప్రభుత్వం ఒక ప్రత్యేక సంఘాన్ని నియమించబోతున్నట్లు కిద్వాయి గారు రాయబార సభ్యులకు తెలియజేశారు. ధనాభావం ఇందుకు అడ్డురాదని కూడా హామీ ఇచ్చారు. ఇట్టి కమిటీ ఇదివరకేనాడో ఏర్పాటు కావలసింది. ఇప్పుడైనా ఇది ఎంత త్వరగా ఏర్పడి, పరిశీలన సాగిస్తే అంత మంచిది.

అన్నిటికంటే ముందు అవసరంగా జరగవలసిన పనులు తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కాలవను పంచవర్ష ప్రణాళికలో చేర్చడం; రాష్ట్ర ప్రభుత్వం ప్రజాభిప్రాయాన్ని గాని, సత్వర ప్రయోజనాలను గాని పాటించకుండా నీపారుదల చేసిన కృష్ణాపెన్నాడు ప్రాజెక్టును విరమించి సందికొండ ప్రాజెక్టును నిర్వహించడం; మైనరు ఇరిగేషన్ కార్యక్రమాన్ని శీఘ్రగతిని కొనసాగించడంఅయి వున్నది.

చేక పారిశ్రామిక, ప్రముఖ జలాశయ, విద్యుచ్ఛక్తి అభివృద్ధి కలాపమంతా పంచవర్ష ప్రణాళికను అనుసరించి కేంద్ర అధ్యక్షతనే జరగవలసి వున్నది కాబట్టి, భారత ప్రభుత్వం సముచితమైన నిర్ణయాలను త్వరలో చేయవలసి వుంటుంది.

ఫ్రెంచి ఇండియాలో జనవాక్య నిర్ధారణ

పార్లమెంటులో నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 24: 'భారతదేశము నందలి ఫ్రెంచి భూభాగాల భవిష్యత్తును నిర్ణయించడానికి జనవాక్యం తీసుకొనే పద్ధతిని ఫ్రెంచి ప్రభుత్వం వారు ప్రస్తుతం పాటిస్తున్నారా? అనే విషయమై భారత ప్రభుత్వానికి సమాచారం తెలియలేదు' అని ప్రధాని పండిత నెహ్రూ నేడు ప్రజాసభలో తెలిపారు. ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రధాని ఇలా అన్నారు: "ఫ్రెంచి ఇండియాలో పరిస్థితులు అధ్వాన్నమైనవి. జనవాక్యం తీసుకోవాలికి పరిస్థితులు అనుకూలంగా లేవు. పరిస్థితులు అధ్వాన్నం కావడానికి ఫ్రెంచి ఇండియా అంతరంగిక పరిస్థితులే కారణము. ఇటీవల ప్రకటితమైన తటస్థ పర్యవేక్షకుల నివేదికలో పూర్తిగా వివరించబడినవి."

ఈ విషయమై భారత ప్రభుత్వం ఫ్రెంచి ప్రభుత్వానికి యేమైనా విజ్ఞాపనలు చేసిందా? అని ప్రశ్నించగా కొన్ని లేఖలు వాటాము. కాని చెప్పటం కంటే పెరగలేదు' అని ప్రధాని అన్నారు.

చంద్రనగర్ భవిష్యత్తుకు ప్రభుత్వంవారు యేపథకాన్నయినా తయారుచేశారా అని అడగా 'ఇప్పుడు ఈ విషయమై ఏమీ చెప్పజాలము. చంద్రనగర్ ప్రజలతో ఆలోచించి తమనిర్ణయమైనా చెప్తామనిమాత్రం యిప్పుడు చెప్పగలము' అని ప్రధాని అన్నారు.

ఈజిప్టు నూతన మంత్రి వర్గ ప్రమాణ స్వీకారం

అలెగ్జాండ్రియా, జూలై 23:— హిలాలి పాషా యేర్పరిచిన నూతన ఈజిప్టు మంత్రివర్గము ఫరూక్ రాజు ఆమోదంపొంది నేటి మధ్యాహ్నం ప్రమాణ స్వీకారం చేసింది. అధికారము నిమిత్తమై ఒక మార్పుజరిగింది. ఈ మార్పువల్ల ఫరూక్ రాజు బాబరురిది కర్నల్ ఇస్మాయిల్ షెరీఫ్ యుద్ధశాఖ, జాతీయశాఖమంత్రి అయినాడు. 18 రోజులు అధికారంలో ఉండిన శిద్కీ పాషా మంత్రివర్గం రాజీనామా ఇవ్వడంవల్ల ఏర్పడిన నూతనరాజకీయ ప్రతిష్టంభనను తొలగించడానికి మంత్రివర్గం ఏర్పరచాల్సిందని రాజాగారు హిలాలీ పాషాను కోరారు. ఆయన ఎంచుకొన్న మంత్రులపేర్లను రాజాగారు ఆమోదించారు.

వినోబా భూదానయజ్ఞంపై హైద్రాబాద్ అసెంబ్లీసభ్యుల విమర్శలకు ముఖ్యమంత్రి జవాబు

హైద్రాబాదు, జూలై 23: హైదరాబాదు శాసనసభలో నేడు బడ్జెట్టు శాఖకు కొన్ని పద్దులు మంజూరు చేయవలసిన వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని, కమ్యూనిస్టులు, వారితోటి మనుష్యులు మరికొంతమంది ఆచార్య వినోబాభావే భూమిదాన యజ్ఞోద్యమాన్ని విప్లవ వ్యతిరేక వ్యవహారంగా విమర్శించడమేగాక, కృషక యూనిటీ మూరడం అంటూ ఎక్కడన్నా వున్నదా అని ప్రశ్నలుకూడా వేశారు.

కమ్యూనిస్టులు ఏవంవిధ విమర్శలకు కొంతమంది కాంగ్రెస్ వాదులు, ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణరావు అతి సూటుగా సమాధానాలు చెప్పారు. ఆచార్య భావేవంటి మహాపురుషుని చేత ప్రపంచించబడుతున్న ఈ భూమిదాన యజ్ఞం దేశాన్నంతా చైతన్యవంతం చేసివేసింది. భూమి సమస్యను శాంతియుతంగా పరిష్కరించడానికి అతి ఉదాత్తమైన మార్గాన్ని ఆయన ఈ విధంగా చూపించడమేగాక, దాన్ని పనిచేసికూడా చూపిస్తున్నారు అని ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణరావు అన్నారు.

అసలు ఈ భూమిదాన యజ్ఞాన్ని గూర్చిన భావం ఆచార్యభావేకు తెలంగాణాలో కాలి పర్యటనం సందర్భంలో తట్టి వుండటం కూడా గమనించదగిన విషయం అని శ్రీ రామకృష్ణరావు తెలియజెప్పారు. ఇక వారు వీరు దానంచేసిన భూమిని వారికి వీరికి పంచేసిమిత్తం ఒక భూమిదాన యజ్ఞసమితి ఏర్పాటు చేయబడింది. భూమి లేనివారికి భూములను ఇస్తున్నప్పుడు, ఆగృహీతలు ఎట్టి వర్గాల ప్రయోజనాలను కాకుండా వుండేటి నిమిత్తం ప్రభుత్వం త్రివినోబా భావే భూమిదాన యజ్ఞసమితిని ఏర్పాటు చేసింది. వీటి ప్రకారం గృహీతలు రిజిస్ట్రేషను వ్యయాన్ని గాని, స్టాంపు ఖర్చునుగాని భరించవక్కరలేదు. ఇక ఈసమితి సహాయార్థం ప్రభుత్వం నిరుడు 5 వేల రూపాయలు మంజూరు చేసింది. ఈఖర్చుతో రం నూడా అట్టి గ్రాంటును మంజూరుచేయ నిశ్చయించుకుంది. ఇప్పుడు ఈప్రభుత్వం తనినిశ్చయాన్ని గూర్చి సభలో ఇంత చర్చజరిగింది.

ఈభూమిదాన యజ్ఞాన్ని ప్రతిపక్షులు పొమ్మనిస్తు పద్ధుడు శ్రీ రాజారాం ఒక్కరుమాత్రం మెచ్చుకున్నారు. తక్కినవారంతా పి. డి. ఎఫ్. వారు, అంటే కమ్యూనిస్టులు. శ్రీ రాజారాం తెలంగాణాలో కమ్యూనిస్టులు అనుసరించిన దోపిడీ పద్ధతులను, మనుష్య మారణ పద్ధతులను ఇట్లు తగలబెట్టే పద్ధతులను తీవ్రంగా విమర్శించారు. భూములు పంపకం చేసుతో కమ్యూనిస్టులు ఇన్ని అసభ్యపు పనులు చేయవలసివచ్చింది. అయినా వారు పొధించింది ఏమన్నా వున్నదా? అటు ఆచార్య వినోబా నిర్వహిస్తున్న పనిని చూస్తే ఇట్టిపనులు వేటితోనూ ప్రమేయం లేకుండా అయిన లక్షలతో, లక్షల ఎకరాలను పంచిపెట్టడంకన్పిస్తున్నది. ఒక్క పెద్దలుబోట్టు రాలకుండా భూమిపరిపక్వ లేనివారికి అతి శీఘ్రకాలంలో ఆచార్య భావే భూమి పరిపక్వ కల్గారు అని శ్రీ రాజారాం అన్నారు.

ప్రభుత్వం ఈ భూమిదాన యజ్ఞ కార్యక్రమాన్ని పార్టీ సమస్య కాకుండా, దీన్ని సమర్థించే అందరికీ సంబంధించినదిగా చూడాలని శ్రీ రాజారాం విజ్ఞప్తిచేశారు. అంతేకాక ప్రభుత్వం భూమి పంపకాలను సూడా త్వరగా ప్రకటన పెట్టాలన్నారు.

పీపుల్స్ డెమొక్రాటిక్ ఫ్రంటు, (కమ్యూనిస్టు మాటమ) తరఫున మాట్లాడుతూ శ్రీ రాజారెడ్డి, ఆచార్య భావే ఈ కేంద్రీకరణ ఆచరణ కూడా గ్రామీణాభివృద్ధి అని ఒక్క ధర్మం కన్నతల్లించి చేసారు. యజార్థ విషయంలో, మూసవుల అభివృద్ధికి అయిన ఆలోచనలను గూడా ఇది తగిలిపోవుతున్నట్లు లేదనిగూడా తాయిన మరో అభిప్రాయాన్నిగూడా వ్యక్తం చేశారు. ఆలాగ్రత్త కూడ అంటే వారాట్టి అగౌరవభావమున్నూ లేదు. అయితే అంతిమ తూచిన ఈ మార్గంవల్ల భూమి సమస్య తీరదు అని ఒక విశ్వాభిప్రాయాన్ని గూడా శ్రీ రాజారెడ్డి ప్రకటించారు. ఇక్కడ కృషకత్వంలో విశ్వాసం, హృదయపరివర్తనలో తక్కువగా ఇట్టిభావాలకూడ పరిణామాన్ని గూర్చి ఏమీ తెలియని బాల్యకు తప్పే భావాలు. అ అజ్ఞానం ఇట్టి భావాలలో బాగా కన్పిస్తుంది. ఎవరో ఒకరు ధర్మం చేస్తున్నట్లు భూమిని దానంచేస్తే, దాన్ని గ్రహించడం గూడా మానవుని ప్రతిపత్తికి, గౌరవానికి అవమానంగా కన్పిస్తుంది. ఇట్టి పనులవల్ల భూమి సమస్య పరిష్కారం కాదు పరిగణా, రైతులో కల్గే నైతికస్థాయిని అది చంపివేస్తుంది. వారి హక్కులను వారు నిల్వచ్రక్కుకోకుండా చేస్తుంది అని తాయిన ఉపన్యాసం చేశారు.

చర్చకు సమాధానం ఇస్తూ ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణరావు భూదాన యజ్ఞాన్ని గూర్చి ప్రతిపక్షాలలోకొంతమంది వ్యక్తులభావాలు అనుమానంమీద, విషయం అర్థంకాక పోవడంమీద ఆధారపడి వున్నట్లు చెప్పక తప్పదన్నారు. ఇంతకీ అసలు విషయం ఏమిటంటే, ఒక సమస్యను తీసుకొని, దాన్ని పరిష్కరించడానికి చేసే ప్రయత్నాలలో కాంగ్రెస్ వాదులకు, కమ్యూనిస్టు వాదులకు హస్తిమశకాంతరం లేదా వుంది ఇప్పుడు ఆ మాట్లాడిన కొంతమంది కమ్యూనిస్టు. సభ్యులు మాట్లాడి అ లేదా ఏమిటో ప్రదర్శించారు. వారి అనుమానాన్ని, వారి సందేహయాన్ని వ్యక్తం చేసుకున్నారు. ఇట్టి రకం మనుష్యులను గూర్చి, ఇట్టి రకం సంకీయాత్ములనుగూర్చి "సంశయాత్మా వినశ్యతి" అని గీతల్లో ఒక్కటేమాట చెప్పివుంది.

ప్రతిపక్షంలో కొంతమంది శ్రీ వినోబాజీ చేత ఉద్యమాన్ని ప్రభుత్వము, భూస్వాములు ప్రోత్సహించి ప్రారంభింప చేసినట్లు అందుబల్ల రైతు విప్లవం వస్తుకు పోవాలని వీరు అనుకుంటున్నట్లు అర్థంపర్థం లేని ఆరోపణలకు గూడా దిగుతున్నారు. ఇందులో నిజం ఏమీ లేదు. ఆ ఆరోపణలన్నీ అబద్ధాలు. మనుష్యునిలో మంచితనం అంటూ ఒకటి వున్నదనివిశ్వాసం లేనివారిలో మాట్లాడినూడా లాభం లేదు. అదీకాక వినోబాజీ ఈ ఉద్యమంతో భూమి సమస్య అంతా పరిష్కారం అయిపోతుందని ప్రభుత్వం ఎన్నడూ అనలేదు. అప్పుడు ఈ సమావేశంలో రైతుకవులు చిట్టాన్ని తీసుకు రాలేక పోయినందువల్ల ఈ సమస్యను నేను చెప్పక్కు ద్రోయ చూస్తున్నాను. అని అనడంలోగూడా సబబేమీ లేదు. ప్రభుత్వం ఇప్పుడు ఈ బిల్లును తయారు చేస్తున్నది. దాని ఫలితాలు ఎంతో ఇదిగా వుండగలట్లు తయారు చేస్తున్నది అందువల్ల దాన్ని రచించడంలో ఎంతో జాగ్రత్తను చూపారి. తొందరపడి లాభంలేదు. పోతే ఈ బిల్లు వచ్చే శాసనసభ సమావేశానికి ఎంతో ముందుగానే ప్రకటించ బడుతుంది. సభ్యులు దాన్ని గట్టిగా చదివి, మంచి మంచి సూచనలను చేసేందుకు వీలుగా అది ప్రకటింపబడుతుంది.

ప్రతిపక్షంలో పాలిత్రుల మనస్సులో ఆ భ్యుదయం అంటే వున్నదర్థం అందులో కన్పించకపోవచ్చు. అయితే, ప్రభుత్వం మాత్రం తనకు అభివృద్ధి అని తోచిన పద్ధతుల్లో ఈ బిల్లును తయారు చేస్తున్నది. భూమి సమస్యను పరిష్కరించడం విషయంలో ప్రభుత్వం ముందడుగు వేస్తున్నది, అన్నట్లు అందరికీ మాత్రంమీద తిట్టేవిధంగా ఈ బిల్లువుంటుంది. సాధ్యసాధనలనుబట్టి పరిహారం ఇవ్వడం, ఇవ్వకపోవడం రెండు సూత్రాలు ఇందులోవున్నాయి. అని ముఖ్యమంత్రి అన్నారు.

చర్చలో పీరుగారి, శ్రీమతి సంగం లక్ష్మీబాయి, శ్రీ గోపాలరావు ఎక్బోటే, శ్రీ ఎం. ఎస్. రాజలింగం, వర్కర్సు పెజంటుపార్టీ తాటూరు అన్నాజీరావుగారావాలే, శ్రీ ఉద్ధవ్ రావు ప్రభృతులు పాల్గొన్నారు. శ్రీమతి లక్ష్మీబాయి మాట్లాడుతూ, భూస్వాములందలో భూమి పంపకాలకు దిగిన కమ్యూనిస్టులకు, ఇప్పుడు కాంతియంగా ఈ పని జరిగిపోకూడదు అంటూ వేస్తే కొంతకష్టం కల్గుతున్నట్లు కల్పిస్తున్నది. ఇది ఇటా జరగడం వారికి గిట్టుతున్నట్లు లేదని అన్నారు. భారత రాజ్యాంగాన్ని అనుసరించి, పరిహారం లేకుండా ఒకరిఆస్తిని కైవసం చేసుకోవడం తగదు. గనుక, ఒక్క ఈ భూమి దానయజ్ఞంవల్లనే అట్టిపరిహారంతో నిమిత్తంలేకుండా భూమి పంపకం సాధ్యంఅవుతుందని, అందువల్ల అట్టి పరిహారంతో నిమిత్తంలేకుండా భూమి పంపకం జరగాలంటే భూదానయజ్ఞాన్ని బలపరచడం ఒక్కటేమార్గం అని శ్రీ గోపాలరావు ఎక్బోటే అన్నారు.

శ్రీ ఎం. ఎస్. రాజలింగం భూమి పంపకరణలను అనులు జరపడానికి తగిన వాతావరణం ఈ భూమి దాన యజ్ఞోద్యమంవల్ల ఏర్పడిందని, అన్నారు. శ్రీ గౌరవే, శ్రీ ఉద్ధవ్ రావులకు భూమిని బలవంతంగా పరిహారం లేకుండాలాక్కోవడంకన్నా, ఈ భూమి సంస్కరణకు ఇంకో మార్గం కన్పించలేదు.

పర్షియారాజుతో మొసాదిక్ అభిప్రాయభేదాల పరిష్కారం

యుద్ధశాఖపై షా రాజీసూచన

టెహరాన్, జూలై 23: పర్షియా రాజుకు ప్రధాన మంత్రి డాక్టర్ మొసాదిక్‌కు ఏర్పడిన అభిప్రాయభేదాలు తొలగిపోయి ఉభయులూ ఏకీభావానికి వచ్చినట్లు నేటిరాత్రి ఇక్కడ అధికారికంగా ప్రకటించబడింది. అక్కడివారికే యుద్ధశాఖ మంత్రిగా నియమించబడాలనే షరతు పట్టుకున్నాడని తెలుస్తున్నది. డాక్టర్ మొసాదిక్ సూచించినట్లుగా ఒక పౌరుణ్ణే ఆ పదవికి నియమించేటానికి అయన అంగీకరించారు.

ఖుజిస్తాన్ మాజీ గవర్నర్ జనరల్ సైనికాధికారులకు అధిపతిగానియమించబడినట్లు తెలుస్తున్నది.

కొత్త సేనానాయక మండలి అధ్యక్షుడు, కొత్త పోలీసుశాఖ అధిపతి, కొత్త మిలిటరీ గవర్నరు ఈనేటి యిక్కడ విడుదలకావలసి వుంటుంది.

పెర్షియా ప్రభుత్వం ఈ పెట్రోలును విదేశాలకు అమ్మకుండా నిరోధించడానికి బ్రిటన్ ఎన్ని విధాల ప్రయత్నించాలో అన్ని విధాలా ప్రయత్నిస్తుందని గూడా అయన హామీ చెప్పారు.

పెట్రోలు వివాదము విచారించే అధికారం తనకు లేదని అంతర్జాతీయ కోర్టు తీర్పు ఇచ్చినంత మాత్రంచేత, పెర్షియా ప్రభుత్వం వాదం వెనక్కిపోదు. కోర్టువారు తమకు విశ్వాసాలకు శోక్యం కల్పించుకోలేదు అని మాత్రమే అన్నారు; అంతేగాని పెర్షియా ప్రభుత్వం వాదాన్ని కోర్టు బలపరచలేదు.

అంగ్లో ఇరానియన్ ఆయిల్ కంపెనీకి తనకు అవసరమైన శాస్త్రీయ నిపుణుల్ని సేకరించడానికి ప్రయత్నించే హక్కుంది' బ్రిటిష్ ప్రభుత్వానికి ఆ ప్రయత్నాలలో ఆటంకపెడితే చలపడితే హక్కు కెండూ వుండనేవున్నాయి" అని చర్చిల్ వివరించారు.

' అంతర్జాతీయ కోర్టు తీర్పు ఎల్లా వున్నప్పటికీ, విదేశాలలో జప్తుచేస్తున్న బ్రిటిష్‌వారి హక్కులూ సంరక్షించటం బ్రిటిష్ ప్రభుత్వం వున్నది గనుక, అవిధిని ఎవరు అడ్డువచ్చినా వారి నిర్వర్తించి తీరుతామని మీరు హామీ ఇవ్వగలరా? అని కైర్ హార్డియర్ కూల్లిన్ ప్రశ్నించగా, చర్చిల్ ఈ ప్రశ్నకు సమాధానం తాను మొదట చెప్పిన మాటల్లోనే ఇమిడి వుందని జవాబిచ్చారు. అటుపిమ్మట ఆర్థర్ హెండర్సన్ (లేబర్) "బ్రిటిష్ ప్రభుత్వం ఆ పనూ మార్గాన్ని పట్టదనీ, పర్యరాజ్య సమితియొక్క అనీక్యాన్ని గుర్తించి, అవసరమైతే భద్రతా మండలికి ఈ వివాదను నివేదించ గలమని తమకు హామీ ఇవ్వగలరా అని ప్రశ్నించారు. దానికి చర్చిల్ "ఇది చాలా పెద్దప్రశ్న అనీ, ఇంతకుముందు ప్రస్తుతం ఈ విషయమై తాను ఏమీ చెప్పదలచుకోలేదనీ జవాబిచ్చారు.

ఈజిప్టు తిరుగుబాటు

నాగ్విబ్ కోరికలు

కైరో, జూలై 24: ఈజిప్టు నూతన ప్రధాని అలీ మెహర్ పాషా, మంత్రివర్గ నిర్మాణాన్నిగురించీ, ప్రస్తుత పరిస్థితులలో ప్రభుత్వం అవలంబించవలసిన కార్యక్రమాన్నిగురించీ, తన రాజకీయ సహచరులతో సంప్రతింపులు సాగిస్తున్నారు. జనరల్ మహమ్మద్ నాగ్విబ్ మిలిటరీకి సంబంధించినంతవరకు ముఖ్యంగా 8 గూర్పులు జరగాలని అలీ మెహర్ పాషాకు సూచించారు. అవి ఏవనగా, ఒకటి ఇదివరదాకా సర్వసేనానిగావున్న ఫీల్డ్ మార్షల్ మహమ్మద్ హైదర్‌ను, చీఫ్ఆఫ్‌స్టాఫ్ జనరల్ ఫరీద్ చౌను బర్తరఫు చేయాలి. సేనానాయక మండలిని సంస్కరించాలి. రెండు, సైన్యానికి కావలసిన వస్తుసామగ్రిని కొనడానికి నియమించబడిన కమీషనునుకూడా మార్చాలి. మూడు, మిలిటరీ బడ్జెట్టు తగ్గించకూడదు.

రాజుగారి ధర్మకార్యం అలీ మెహర్ పాషా ఈ ఉదయం కైరో నుంచి ఆలెగ్జాండ్రియాకు వెళ్లాడు.

సేనల పయనం

నల్ప్రస్, జూలై 23: నిశోసియా నుంచి ఈనేటి 500 మంది బ్రిటిష్ సైనికులతో చార్లటన్ స్టాన్ అనే యుద్ధనౌక మాయిజ్ కాల్వ ప్రాంతానికి పంపించబడింది.

బాగ్దూరు, జూలై 23: ఇద్దరు భార్యలను నిషేధించడానికి, రాష్ట్రముపందలి హిందువులకు విడాకులు హక్కు ఇవ్వడానికి శ్రీ రాధాదేవ్ గోంకా (కాంగ్రెసు) నేడు మధ్యప్రదేశ్ ఎసెంబ్లీలో రెండు బిల్లులు ప్రతిపాదించారు

కాశ్మీర్ ఒప్పందం: నెహ్రూ వివరణ

(1-వ పేజీ తరువాయి)

జాతీయ పతాకానికి దేశంలో ఇతర ప్రాంతాల్లో ఎటువంటి గౌరవము, స్థానాయి ఉన్నవో కాశ్మీర్‌లో కూడ అవే ఉండగలవు. కాశ్మీర్ పతాకం జాతీయ పతాకానికి ఏవిధంగానూ ప్రతిద్వంద్వి కాదు. చారిత్రక, ఆపేక్షయతో కారణాల ననుసరించి, కాశ్మీర్ ప్రజల స్వాతంత్ర్యోద్యమ చిహ్నంగా దీనిని ఉంచటానికి అంగీకరించ బడ్డది.

(3) భారత ప్రభుత్వాధ్యక్షుని అధికారాలు: కాశ్మీర్‌లోని పౌరుల మరణశిక్షలను తుమించటానికీ, ఇతర శిక్షలను తగ్గించవచానికీ భారత ప్రభుత్వాధ్యక్షునికి అధికారం ఉన్నది. విడిది దండయాత్ర, బయటి నుంచి వచ్చే ఇతర ప్రమాదాలు, ఆంతరంగిక కల్లోలాలు మొదలైన సందర్భాలలో 'అవాంతర పరిస్థితి' ఏర్పడినట్లు ప్రకటించే అధికారం భారతప్రభుత్వాధ్యక్షునికి కాశ్మీరులో కూడా అధికారం ఉంటుంది. అయితే అంతరంగిక వ్యవహారాల్లో మాత్రం సంస్థాన శాసనసభకి ఆహాదించిన ఆ చర్యను తీసుకోవాలి.

(4) పౌరస్వత్వం: భారత పౌరస్వత్వ నియమాలన్నీ కాశ్మీరుకు కూడా అన్వయిస్తవి. అయితే చాలాకాలం వరకూ ఇతర ప్రాంతాలవాళ్లు అక్కడ స్థిరాస్తులను సంపాదించటంకానీ, అనుభవించటంకానీ చేయకూడదు. అట్లా నియమం పెట్టకపోతే, కేవలం ఎక్కువ డబ్బు ఉన్నదనే అర్థబలగల వాళ్లంతా కాశ్మీరు సంతటినీ ఆక్రమించుకుంటారని కాశ్మీర్ ప్రభుత్వం పహెచ్చరికగా అన్నారు.

(5) భారతి రాజ్యాంగ ప్రాథమిక హక్కులు:- భారతి రాజ్యాంగంలో చెప్పిన ప్రాథమిక హక్కులు కాశ్మీరుకు కూడా అన్వయం కావాలని ఆంగీకరించ బడ్డది. అయితే భూమి అమరకపు శాసనాలకూ, కార్మిక సర్వీసు నిరోధ శాసనాలకూ మాత్రం ఇవి అడ్డు రావేవు.

(6) సుప్రీంకోర్టు అధికారాలు:- భారతి రాజ్యాంగంలో 181 వ సూత్రం కింద వచ్చే వివాదాల సందర్భంలో కాశ్మీరుమీద భారత సుప్రీం కోర్టుకు అధికారం ఉన్నది. ప్రాథమిక హక్కుల్లో కాశ్మీర్ ఆమోదించిన వాటి అమలు విషయంలో కూడా సుప్రీంకోర్టుకుఅధికారం ఉంటుంది.

ఇదివరదాకా కాశ్మీర్‌లో ఉన్న సంస్థాన న్యాయసలహాదార్ల స్థానాన్ని సర్వోన్నత న్యాయస్థానం రద్దుచేసి, దాని అధికారాలను సుప్రీంకోర్టుకు ఇవ్వాలని భారత ప్రభుత్వం సూచించింది. అన్ని వివాదాల్లో మా చివరి అపీలు కోర్టుగా సుప్రీంకోర్టే ఉండాలని కూడా సూచించింది. ఈవిషయమే నిర్ణయించుకునేందుకు కాశ్మీర్ ప్రభుత్వం వ్యవధి కోరింది.

(7) ఆర్థిక వ్యవహారాలు: ఇవి ముందుముందు ఇంకా బాగా ఆలోచించటం, వివరాలు తయారు చేయటం జరగవలసి వున్నది.

విదేశీయ జోక్యం అనవసరం

ఇండియా: కాశ్మీరుల సంబంధాలను గురించి భద్రతా మండలిలో జరిగిన చర్చలను పండిత నెహ్రూ ప్రస్తావిస్తూ ఇండియా, కాశ్మీరుల సంబంధాలలో ఇతరుల జోక్యం ఎందుకో అర్థంకావటం లేదని అన్నారు. ఇతరులు జోక్యం చేసుకోదలిస్తే దీనికి గట్టిగా అక్షేపించటం జరిగిందని అన్నారు.

కాశ్మీర్ మధ్యవర్తి గ్రామం ఓపిగలే, చిత్తశుద్ధితో చేసిన ప్రయత్నాలను నెహ్రూ ప్రశంసించారు.

కాశ్మీర్ భూసంస్కరణలకు అభినందన

కాశ్మీర్ ప్రభుత్వం చేసిన భూమి సంస్కరణలను పండిత నెహ్రూ ఎంతో అభినందించారు.

కొత్త సంస్కరణలు ఇంకా త్వరలోనూ, ఇంతే సాహసంగానూ జరుపుచేయగలిగినందుకు నేను అభినందిస్తున్నాను. భూమి సంస్కరణల విషయంలో ఇతర రాష్ట్రాలలో వచ్చిన ఆటంకాలు, అడ్డంకులు ప్రతిఘటనలు గమనిస్తే కాశ్మీరు చాయకులను చూసి అసూయ పడకతప్పదు.

కాశ్మీరు ఇండియన్ యూనియన్‌కి అప్పగించిన అధికారాలు మిగిలిన సంస్థానాలు ఇచ్చిన అధికారాలకన్నా తక్కువగా ఉన్నందువల్ల, కాశ్మీర్ అసలు యూనియన్‌లో చేరిందా అన్న విషయంలోనే ప్రజలకు అనుమానాలు కలుగుతున్నవి. కాని అది నిరాధార మయినది. చట్టరీత్యా, ఆచరణీత్యా కూడా ఇండియన్ యూనియన్‌లో కాశ్మీర్ చేరిక సంపూర్ణంగా జరిగింది. ఇతర సంస్థానాలు కూడా మొదట్లో కాశ్మీర్ వలెనే కొన్ని అధికారాలను కేంద్ర ప్రభుత్వానికి అప్పగించినవి. మనం ఈ అధికారాలను ఇంకా విస్తరించటానికి నిశ్చయించాము. ఎవరికీ వారే ఆమోదంతో దీనికి ప్రయత్నిస్తాము" అని ఆయన తెలియజేశారు.

కాశ్మీర్ చరిత్రలో తేదీలతో నిర్ణయిస్తారు

ఎక్సయిజు పన్నులో వాటా

రాష్ట్రప్రభుత్వ సూచన: అసెంబ్లీలో ప్రశ్నలు

మదరాసు, జూలై 24: మదరాసు ప్రభుత్వం ఆదాయపన్నులోను ఎక్సైజు పన్నులోను తమకు రావలసిన వాటాగూర్చి ఆర్థికకమిషనుకు ఒక విజ్ఞప్తిని అందజేసియున్నది. ఈ విషయములనుగూర్చియు కొన్ని యితర విషయాలుగూర్చియు రాష్ట్ర ప్రభుత్వము ఆ కమిషనుతో చర్చలుకూడా జరిపినది. కమిషను విచారణ యింకా పూర్తికాలేదు. గనుక మదరాసు ప్రభుత్వం అందజేసిన విజ్ఞప్తిని సభవారి ఎదుట పెట్టుటగూర్చి కమిషనుతో ఉత్తరప్రత్యుత్తరములు జరుపుచున్నది. అని సభాధ్యక్షుడు శ్రీ పి. సుబ్రహ్మణ్యంగారు శ్రీ తెన్నేటి విశ్వనాథంగారి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

శ్రీ టి. విశ్వనాథం: ఆర్థిక కమిషనుకు రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన విజ్ఞప్తిని సభవారి ముందర పెట్టారా?

స: అనుమతిరాగానే సభవారి ఎదుట పెట్టాము.

శ్రీ విశ్వనాథం: ఆ విషయమై సభలో చర్చించటానికి అవకాశమివ్వగి, సభవారి అభిప్రాయాలనుకూడా తెలియజేస్తారా?

స: ఆ సంగతికూడా ఆలోచిస్తాము.

వెటరినరీ కాలేజి

మదరాసు వెటరినరీకాలేజిలో బి. యస్. సి తరగతికి యీ సంవత్సరం విద్యార్థులను చేర్చుకొని సందర్భంలో సెలెక్షను పూర్తికాలేదు. విద్యార్థులకు 80 స్థానాలుమాత్రమే ఉన్

హరిజనుల అభివృద్ధికి వైద్య, విద్యా సౌకర్యాలు

74 లక్షల మొత్తానికి అసెంబ్లీ చర్చ

మదరాసు, జూలై 23: నేటిమధ్యాహ్నం అసెంబ్లీ శ్రీ కె. శివషణ్ముగం పిళ్ళై అధ్యక్షతన సమావేశమైనప్పుడు విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు గారు "హరిజనోద్ధరణ శాఖకు" రూ. 74 లక్షలకు మించని మొత్తమును మంజూరు చేయవలసిందని ప్రతిపాదన చేశారు.

హరిజనోద్ధరణ కార్యములకు యీ సంవత్సరం రూ 113 లక్షలు వ్యయం పట్టునని అంచనా వేయబడింది. వెనుకబడ్డ జాతులకు సౌకర్యాలు కలుగజేసే నిమిత్తం రూ 10 లక్షలు వ్యయపరచడమగును. హరిజనోద్ధరణ కార్యమును మదరాసు ప్రభుత్వం 30 ఏండ్లు క్రింద ప్రారంభించి గత 10 ఏండ్లలో విశేష అభివృద్ధితో సాగించింది. రాయలసీమలో క్షామనివారణకు విశేష ధనము వెచ్చించవలసి వచ్చినందున యీ పనికి అనుకొన్నంత ఎక్కువ డబ్బు ప్రత్యేకింపలేక పోయాము. హరిజనులకు నివాసములు బళ్ళు విద్యాధివేతనములు మున్నగు సౌకర్యము కలుగ జేయుటకు యీ బడ్జెటులో డబ్బు ప్రత్యేకించి యున్నాము. ప్రభుత్వాధీనంలో గల భూములిచ్చే విషయంలో హరిజనుల దరఖాస్తులకు ప్రాధాన్యం ఇవ్వబడుతోంది. హాస్టలుసౌకర్యములు విద్యా సౌకర్యములకు రూ 22.5 లక్షలు ఉపాధ్యాయుల జీతాలు అలవెన్సులకు రూ 21 లక్షలు ప్రత్యేకించాము. ప్రస్తుతం రాష్ట్రం 492 ప్రభుత్వ సహాయంతో హాస్టెళ్లు హరిజనుల నిమిత్తం కలవు. ప్రభుత్వమే 22 అట్టి హాస్టెళ్లు నిర్వహిస్తోంది. దాదాపు 15 వేల విద్యార్థులు ప్రభుత్వ సహాయం పొందే హాస్టెళ్లలో ఉంటున్నారు. ఈ శాఖ ఉపకారవేతనము హిందూ హరిజనులకు ముసాంపరులైన హరిజనులకు కూడా వర్తిస్తుంది. హరిజన విద్యార్థులకు విద్యావసతులు హాస్టెలు వసతి కలుగజేయుటకు పాధ్యమై సంతవరకు ప్రయత్నిస్తోంది. హరిజనులకు మంచి నీటివసతి కలుగజేయటానికి బావులు త్రవ్వటానికి డబ్బు ప్రత్యేకించబడియున్నది. కలెక్టరులు అట్టి పనులకైరు 4500 వరకు శాంక్షను చేయవచ్చును.

అస్పృశ్యతా నివారణ శాసనములు మరింత కట్టుదిట్టముగా అనుసరించవలసిన అవసరము కలదు. హరిజనుల స్థితి త్వరలో అభివృద్ధి కాగలదని ఆశిస్తున్నాను. అని మంత్రిగారు అన్నారు.

స్పీకరు ఈడిమాండు చర్చకు శీగంవిర్యయించినట్లు ప్రకటించారు.

శ్రీ వి. వి. రామస్వామి (స్వతంత్ర విరుద్దవగర్) కోరిన ప్రతిపాదిస్తూ గాంధీయుగంలో హరిజనోద్ధరణకు ప్రత్యేకంగ శాఖ వుండటమే కోచనీయం. ప్రతివారు, ప్రతిసంఘం ఈ దురదృష్టకులను స్వప్రయోజనమునకు వినియోగించుకుంటున్నారు. గ్రామాల్లో హరిజనులకు మంచి నీటి సౌకర్యాలు విద్యాసౌకర్యాలు కలిగించాలి. హరిజనవాడలను నివాసయోగ్యముగ మార్చాలి. హరిజనోద్ధరణ కార్యము భారమును కలెక్టరుపై పెట్టాలి.

శ్రీ ఎ. యం. రత్నస్వామి (కాంగ్రెసు-గుడియాత్తం): హరిజనోద్ధరణకు ఇంకా జరుగవలసినపని ఎంతో వుంది. దేవాలయ ప్రవేశచట్టం, అస్పృశ్యతా నివారణచట్టం వున్నా పవర్గులకు భయపడి హరిజనులు ధైర్యం చేసి దేవాలయములకు వెళ్ళలేకపోతున్నారు. ఈ భీతి హరిజనులను ఆర్థికంగా, సాంఘికంగా అభివృద్ధి చేసినగాని ఈ చట్టములు సమర్థంగా అమలు జరుగవు.

శ్రీ జి. రామారావు (కమ్యూనిస్టు-గుడివాడ):- చట్టములు చేసినంతమాత్రమున హరిజనులకు పవర్గులవల్ల జరుగుతున్న అన్యాయములు తొలగవు. కనుమూరు గ్రామంలో హరిజన కుటుంబములను స్థలంనుండి తొలగించుటకు ఇళ్లను తగులపెట్టారు. హరిజనులను హింసిస్తున్న దంపుతున్న కేసులను ఎన్నియైనా ఉదహరించగలను. ఈ దేశంలో హరిజనులయెడల ప్రభుత్వ విధానం మలాస్ నిరంకుశిత్వాన్ని మరిపించేదిగావుంది. హరిజనులకు వేద్యమునకు భూమి ఇవ్వకుండా అధిక అహారోత్పత్తిని కూడ లెక్కచేయక భూస్వాముల సంరక్షణనే ప్రభుత్వం ప్రధానంగా గమనిస్తున్నది. ఉద్యోగాల విషయంలోకూడా హరిజనులకు న్యాయం కలుగుటలేదు. హరిజనోద్ధరణకు బడ్జెటులో కేటాయించిన మొత్తం చాల స్వల్పం.

స్వామి సహజానంద (కాంగ్రెసు-చిదంబరం): గృహ నిర్మాణ సంఘములను ఏర్పాటుచేసి హరిజనులకు గృహవసతి ఏర్పాటు చేయాలి. ప్రభుత్వంఎడల ప్రజలకు విశ్వాసం వుండాలంటే తంజావూరు జిల్లాలో మిరాశీదార్లకు రైతులకు మధ్య ఏర్పడిన తగాదాను గూర్చి విచారించుటకు వెంటనే కమిటీని వేయాలి.

శ్రీ యస్. వేమయ్య (స్వతంత్ర) నెల్లూరు: హరిజనోద్ధరణకు ప్రభుత్వం కేటాయించిన మైకం అతి స్వల్పం. ఈవాళ ఉదయం ప్రశ్నోత్తరాల సమయంలో బంజరు భూములను కేటాయించే సందర్భాలలో భూవసతులు లేని హరిజనుల దరఖాస్తులను ప్రాధాన్యం యిచ్చేట్లు మంత్రిగారు చెప్పారు. అయితే యిదివరకు రాజకీయబాధితులకు ప్రాశాన్యమిస్తూ ఒక ప్రభుత్వ ఉత్తరవు ఉండింది. దానిని ప్రభుత్వం మార్చాలి. బ్రిటిష్ ప్రభుత్వం హరిజనులకు కొంత బంజరుభూములు ప్రత్యేకించి యుండినది. అయితే కాంగ్రెసు ప్రభుత్వం ఆ పద్ధతి యేమీ అనుసరించలేదు, హరిజనులకు నివేశనము లిచ్చే కార్యం కూడా సవ్యంగా జరుగలేదు. దానిలో కాలయాపనం జరగడంవల్ల హరిజనులు చాలా అగచాట్లకు పాలవుచున్నారు. నెల్లూరు మునిసిపాలిటీ హరిజనులకు యిండ్ల స్థలముల నిచ్చుటలో సక్రమంగా ప్రవర్తించ లేదు. హరిజనులకు మంచినీటి బావుల వసతులు లేవు. హరిజనుల బడిపిల్లలకు మధ్యాహ్నం భోజనం ఏర్పాట్లులోపభూయిష్టంగా నుంటున్నవి.

శ్రీ కొవలి వారాయణ (కృషికర్లోక్-శ్రీకాకుళము): హరిజనోద్ధరణ కార్యక్రమమును ప్రభుత్వమే నిర్వహించాలి. హరిజనులు నివేశనములు మొదలగువాని విషయంలో వారిమీద ఎన్నికేసులు వున్నాయో ప్రభుత్వం విచారణ చేయాలి. ఉద్యోగులు హరిజనోద్ధరణ చట్టాలను పరిగ అమలు జరుపుటలేదు. హరిజనులకు ప్రస్తుతం కావలసిన నివేశనములు, మంచినీటి, విద్య, వైద్య సౌకర్యాలు ప్రభుత్వం వారు కలుగ చేస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ టి. మల్లయ్య (కాంగ్రెసు-ఆకాని) హరిజనులు ఆర్థికంగ బాగు పడినకొని వారి ఇబ్బందులు తొలగవు. ప్రభుత్వం వారిని ఆర్థికంగా బాగు చేయాలి. బంజరు భూములను హరిజనులకు ఇప్పించాలి. సహకార సంస్థలద్వారా హరిజనులకు ప్రయోజనం లేకుండావుంది. కనుక హరిజనుల నిమిత్తం ప్రత్యేకంగ ఏర్పాటు చేయాలి. పరపతి సంఘాలలో హరిజనులు తీసుకొన్న అప్పులు తిరిగి చెల్లించే గడువును పెంచాలి. ప్రభుత్వం హరిజనుల విద్యాభివృద్ధికి మంజూరుచేసిన మొత్తం సక్రమంగ హరిజనులమీద ఖర్చు అయ్యే టట్లు చూడాలి. హరిజన విద్యార్థుల మాధ్యమిక భోజనంకోసం ప్రభుత్వం చాల ఖర్చుచేస్తున్నది. ఈ మొత్తమును సెకండరీ విద్యాభివృద్ధికి వినియోగించిన బాగుంటుంది. హాస్టళ్లకు భవనములు పరిగలేవు. ప్రతిజిల్లాలో ప్రభుత్వమే స్వయంగ హాస్టళ్లను నిర్వహించిన మంచిది.

శ్రీ కుట్టిమత్తు (తి. క్రి. పా-వృద్ధాచలం): మంత్రివర్గంలో తమిళ హరిజనునికి ప్రాతినిధ్యం ఇవ్వాలి. దేవాలయ కమిటీలలో హరిజనులకు కూడా స్థానం కల్పించాలి.

శ్రీ ఎం. రాజేశ్వరరావు (స్వతంత్ర-కొవ్వూరు): హరిజన సమస్య చాల క్లిష్టమైందని ప్రభుత్వం హరిజనోద్ధరణ శాఖ వివేదికలో వాపివుంది. హరిజన అవసరాలకు తగినట్లుగ ఈ బడ్జెటులో ధనం కేటాయించబడలేదు. హరిజనోద్ధరణకు ఈ సంవత్సరం నికరంగ రు. 64 లు ఖర్చు పెడుతున్నారు. హరిజన సమస్య చాల క్లిష్టమైంది. ప్రభుత్వం ఈ సమస్యను నిర్లక్ష్యం చేస్తున్నది. ఎన్నికల ఫలితాలను బట్టి అయినా కాంగ్రెసు ఈ సమస్య తీవ్రతను గుర్తించివుండవలసింది. విద్యకు ఖర్చు పెట్టే మొత్తమును హరిజనోద్ధరణ కాతాకు ఖర్చు ప్రాయటం న్యాయం కాదని కమిటీవారు సూచించారు. విద్య నిమిత్తం 112 లక్షల్లో 54 లక్షలు ఖర్చు పెట్టారు. ఇంత చిన్న మొత్తమును ఖర్చుచేయుటకు డిపార్టుమెంటును నిర్వహించటం శుద్ధదండగ. హరిజనోద్ధరణశాఖను రద్దుచేయవచ్చును. ఆ పనిని విద్యాశాఖే నిర్వహించవచ్చును.

హరిజనులకోసం ప్రత్యేకంగా విద్యాశాఖ, సిబ్బంది వుండకూడదని నా అభిప్రాయం. హరిజనోద్ధరణశాఖ వారు నిర్వహించేస్కూళ్లను విద్యాశాఖ క్రిందకి మార్చాలి. హరిజనుల కోసం వ్యక్తులు నిర్వహించే హాస్టళ్ళను రద్దుచేయాలి. హాస్టళ్లలో నూటికి 90 లినామాహాస్టళ్ళు. ప్రభుత్వమే అన్ని జిల్లాలలో హాస్టళ్లను నిర్వహించాలి. గ్రామోద్యోగులు గాని, భూస్వాములు గాని హరిజనులను భూమినుండి తొలగించుటకు వీలులేకుండా జి. ఒ. 1523 ని సంస్కరించాలి.

శ్రీ పి. గున్నయ్య (కాంగ్రెసు-చీరుపల్లి): మదరాష్ట్రంలో శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలు ముఖ్యముగ చీరుపల్లి తాలూకా వెనుకబడివుంది. ఇది జమీందారీ ప్రాంతమైనందున ఇరిగేషన్ పనులు ఏమీ జరుగలేదు. ప్రభుత్వం ధనం కేటాయించి ఇరిగేషన్ సౌకర్యాలు కలుగచేస్తారని ఆశిస్తున్నాను. హరిజనుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రతితాలూకాలో బోర్డింగు వసతి కల్పించాలి. దరఖాస్తులు పెట్టుకొని డిపాజిట్లు చెల్లించి నా నివేశన స్థలములు మంజూరు కాలేదు. ప్రభుత్వం యుద్ధకాలంలోనివలే స్థలములను వశపరచుకొని హరిజనులకు నివేశ స్థలములు ఇవ్వాలి. జిల్లాలోని బంజరు భూమిని సాగుచేసుకొనుటకు హరిజనులకు పట్టాలు ఇప్పించాలని కోరుతున్నాను. తిలారీలకు జీతమును కనీసం 30 ల వరకైనా పెంచుట అవసరం.

హరిజన క్రైస్తవులకు గూడ హరిజనులకు ఇస్తున్న విద్యా సౌకర్యాలు కలుగచేయాలి. చాలమంది హరిజన క్రైస్తవులు హిందూమతంలో చేరకా మంటున్నారు కూడ. కనుక ఈ విషయాన్ని పరిశీలించాలి.

శ్రీ శ్యామసుందర రావుగారు (కమ్యూనిస్టు-నరసాపురం):- హరిజనులు ఎక్కువగా వ్యవసాయ కూలీలుగాను కౌలుదార్లుగాను ఉంటున్నారు. వ్యవసాయ కూలీలకు కనీసరేటు కౌలుదారుకు ఒక కౌలురేటు ఏర్పాటు చేస్తూ శాసనం చేయాలి.

కనీస కూలికోరిన హరిజనులు కమ్యూనిష్టులనే నిందమోపి శ్రీఅల్లూరి సత్యంగారు వెనుకటి కాంగ్రెసుప్రభుత్వం లోజిల్లాలో నానాహింసలు పెట్టారు. పశ్చిమ పల్లిలో కనీసకూలిని హరిజనులు కోరగా కాంగ్రెసువాదియైన భూస్వామి శ్రీలింగమూర్తి తుపాకులతో భయపెట్టి వారిని అణచడం యీప్రభుత్వంలో కూడా జరిగియున్నది రాజకీయబాధితులనే పేరుతో పెద్దభూస్వాములకు మదరాజీ ప్రభుత్వం గడికిన్నమీద లేటు అనేక ఎకరాలు భూము లివ్వబడ్డవి. ఈవ్యవహారాలు ప్రభుత్వానికి సంబంధంలేకుండా జరుగుతున్నదా? ఇదంతా పక్షపాతమంతో నే జరిగిన వ్యవహారాలు కాని వేరు కావు. మాలీసైనికుల కిదివరకు యిచ్చిన భూములు వారు సాగుచేసుకు పేందుకు తగిన సహాయం ప్రభుత్వం యివ్వలేదు.

శ్రీముత్తుకుమారస్వామి (కాంగ్రెస్ నన్నిల) మాట్లాడిన తరువాత స్పీకరు సభను గురువారం ఉదయం 10-30 గంటలవరకు వాయిదా వేశారు.

గురువారం చర్చ

మదరాసు, జూలై 24: నేడు అసెంబ్లీలో "హరిజనోద్ధరణ" గూర్చి చర్చ జరిగింది. స్పీకరు శ్రీకె. శివషణ్ముగం పిళ్లై అధ్యక్షత వహించారు.

శ్రీమతి సౌందరం రామచంద్రన్ (కాంగ్రెసు-ఆత్తూర్) మాట్లాడుతూ పారిపత్యంలోను హరిజనులకని ప్రత్యేకంగా నిధ్యాట్లు వుండకూడదు. ప్రత్యేకంగ హరిజనులు కోసం హాస్టల్సు వుండడం మంచిది కాదు. వ్యవసాయ కూలీల భూమిలేనివారి సమస్య పరిష్కారమైన ఈనాడైన సమస్య సంతృప్తికరంగ పరిష్కార మౌతుంది. ఇన్ని కులాలు లేకుండా అందరూ హరిజనకులమనుకోవాలన్నారు.

శ్రీ కె. వినాయకం (ప్రజాపార్టీ): ఈసభలో షుమారు 100 మంది వరకు వెనుకబడినవారు వక్తృలుగ వున్నారు. వెనుకబడిన జాతులను కూడా నిన్నుజాతులతో సమానంగా చూడాలనిమాత్రం కోరుతున్నాను. కనీసం వెనుకబడిన జాతులకు నిన్నుజాతుల వారికి ఇచ్చినట్లుగా విద్యాసౌకర్యాలు ఇవ్వాలని కోరుతున్నాను. నిరుకు వెనుకబడిన వారికి విద్యాలయ ప్రవేశంలో అన్యాయం జరిగింది.

ముఖ్యమంత్రి: నిరుకు జరిగిన దానిని వదిలి వేయండి. ఈసంవత్సరం అన్యాయం జరిగితే పరిచేస్తానని హామీ ఇస్తున్నాను.

శ్రీవినాయగం: రేపో మాపో ఈ విషయమై ముఖ్యమంత్రికి విజ్ఞప్తి సమర్పించు కుందామనుకున్నాం. ముఖ్యమంత్రి హామీ ఇచ్చినందున ఆ ఆలోచనను విరమించుకుంటాము.

కమ్యూనిజం వ్యాపించకుండా వుండాలంటే వెనుకబడిన జాతులను సంతోషంలో తృప్తిలో వుంచటం అవసరం అన్నారు.

శ్రీ వాసేశ్వరరావు (కమ్యూనిస్టు-రాజోలు) హరిజనోద్ధరణకోసం ప్రభుత్వం కేటాయించిన ధనం ఏమీ సరిపోదు. హరిజనులకు భూములిచ్చినగాని ఇతర కులాలతోపాటు పైకి రారు. ఈ ప్రభుత్వం వ్యవసాయ సంస్కరణలు చేయుటకు సిద్ధంగలేదు. హరిజనులను ఆర్థికంగ అభివృద్ధి చేసినగాని బనీదారీ, భూస్వామి విధానము పోయినగాని హరిజనులకు మేలుజరగదు. హరిజనులకు జరుగుతున్న అన్యాయములు గూర్చి ప్రభుత్వం విచారణ జరిపించాలి. డిపాజిట్లు కట్టినా హరిజనులకు నివేశనస్థలములు మంజూరు కాలేదు. ప్రభుత్వం ఒక ప్రక్క హరిజనోద్ధరణ అంటూ మరొక ప్రక్క భూస్వాములు జమీందార్ల చేత వారిని అణచివేస్తున్నది. హరిజనులను బంజరు భూములనుండి, నివేశనస్థలముల నుండి తొలగించకుండా చూడాలి. హరిజన హాస్టళ్లను ప్రభుత్వమే ప్రతితాలూకాలో నిర్వహించాలి.

శ్రీ ఈశ్వర (కాంగ్రెసు-పుత్తూరు) అస్పృశ్యతా నివారణచట్టం జిల్లాలలో సరిగ అమలు జరుగుటలేదు. కనుక ప్రభుత్వం వెంటనే యీ విషయంలో తగుచర్య తీసుకోవాలి.

శ్రీ స్వయంప్రకాశం (స్వతంత్ర-పాపనాశం):- హరిజనులు, వెనుకబడిన జాతులకొరకు ఉద్దేశించబడిన హాస్టల్సు, స్కూల్స్సు హరిజనులు, వెనుకబడిన జాతులవారి చేతనే నిర్వహింపబడిన ఎక్కువ ప్రయోజనంగ ఉంటుంది. స్కూలర్ షిప్పులు కొన్ని మివహాయింపులుతప్ప బడ్జెటులో వెనుకబడిన జాతులకొరకు ఏమీలేదు. వెనుకబడిన జాతులవారు కొన్నిచోట్ల హరిజనుల కంటే హీనంగవున్నారు. ఈ విషయమై ప్రభుత్వం తగుచర్య తీసుకోవాలి. రిజర్వుచేయబడిన స్థానాలకు తగినంతమంది అభ్యర్థులు లేనప్పుడు ఆ స్థానములను హరిజనులకో వెనుకబడినవారికి మాత్రము యివ్వాలి.

శ్రీ ధర్మలింగం: హరిజనోద్ధరణకు ప్రభుత్వం ఎక్కువ ధనం కేటాయించాలి.

శ్రీ ఎ. కె. సుబ్బయ్య (కమ్యూనిస్టు- తిరువూరు):- హరిజనులను వ్యవసాయ కూలీలను భూములనుండి తొలగించకుండా ప్రభుత్వం అవసరమైతే అర్డినెన్సు చేసి తగు చర్యలు తీసుకోవాలి.

శ్రీ పింగారం (కృషికర్లోక్ చిత్తూరు) హరిజనులు బాగు పడాలంటే వారి ఆర్థిక స్థితిబాగుపడుట అవసరం. 30, 40 సంవత్సరములనుండి సాగుచేయుచున్న భూమికి పట్టాలు కూడ ఇవ్వలేదు. హరిజనులు గ్రామకరణాలకు బానిసలుగ వున్నారు. హరిజనులకు విద్యవైద్య సౌకర్యాలు ఎక్కువ చేయాలి. హరిజన క్రైస్తవులకు కూడ విద్యాసౌకర్యాలు కలుగచేయాలి. భూముల నుండి హరిజనులను తొలగించకుండా భూస్వాములు వారిని హింసించకుండా ప్రభుత్వం తగు రక్షణ చర్యలు తీసుకోవాలి.

శ్రీ టి. పి. ఏరుమలై (కాంగ్రెసు-పైదాపేట): కేవలం విద్యా సౌకర్యాలేగాక హరిజనోద్ధరణ కొరకు చేసిన చట్టములన్నీ సరిగ అమలు జరుగునట్లు ప్రభుత్వం శ్రద్ధవహించాలి.

శ్రీ జి. సి. కొండయ్య [కమ్యూనిస్టు-ఆత్మకూరు] హరిజన సమస్య జన సమస్యకు భిన్నమైనదికాదు. మూలకారణం తెలుసుకొని పరిష్కార మార్గాలు అన్వేషించాలి. హరిజనులలో చాలమంది వ్యవసాయ కూలీలు. వ్యవసాయంలో కనీస మజూరీలను నిర్ణయించినగాని హరిజనులలో కొనుగోలు శక్తి పెరిగి వారిస్థితి చక్కపడదు. సాగుకు లాయకీ అయినభూమిని, బంజర్లను వెంటనే వ్యవసాయ కూలీలకు ఇవ్వాలి. హరిజన గృహ సమస్య ఒక పెద్దసమస్య. మురికి కూపాల్లో నివసిస్తున్నారు. నివేశన స్థలముల సంబంధంలో ప్రభుత్వ వుత్తర్వున్న సరిగ అమలు జరుగుటలేదు. ధనవంతులు హరిజనులను హింసించకుండా చూసి వారికి కనీసం జీవనానికి పరిపోయే మజూరీలను బంజరు భూములను మంజూరుచేయాలి.

శ్రీ మారిముత్తు డిమాండును శ్రీ కున్హన్ కోత తీర్మానమును బలపరచారు.

అంతటితో డిప్యూటి స్పీకరు సభను మధ్యాహ్నంకు వాయిదా వేశారు.

'రాష్ట్ర విస్తీర్ణంలో నాల్గో వంతు అడవులవసరం'

ఆటవికశాఖ పద్దుపై మంత్రి వివరణ: డిమాండుకు అసెంబ్లీ ఆమోదం

మదరాసు, జూలై 23: "నేడు అసెంబ్లీలో ప్రశ్నోత్తరములు కాగానే శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు రిసిన్యూబోర్డుకు" సంబంధించిన ప్రశ్నపై అరగంటసేపు చర్చ జరగాలని కోరగా స్పీకరు నిరాకరించారు.

తరువాత వ్యవసాయ మంత్రి శ్రీ ఆర్. వాగన్నగౌడ్ "అడవులశాఖ" క్రింద రు 83,48,000 కు మించని మొత్తమును మంజూరు చేయవలసిందని ప్రతిపాదించారు.

ఈ పద్దుపై చర్చకు రెండుగంటలు నిర్ణయించామని స్పీకరు శ్రీ శివషణ్ముగంపిళ్లై ప్రకటించారు.

వ్యవసాయ మంత్రి ఈ డిమాండును ప్రతిపాదిస్తూ అడవులను ఐదిన పద్ధతుల్లో ప్రత్యేకపరముగా అభివృద్ధి చేయుట ప్రభుత్వంవారి విధానముగా వుంటుందని అన్నారు.

"రాష్ట్రం విస్తీర్ణంలో 15% భూమి అడవులక్రిందవుంది. 25% వరకు అడవులక్రిందికి మార్చటం ప్రభుత్వంవారి లక్ష్యము. అడవులను వీలునుబట్టి అన్ని ప్రాంతాలలో సమానముగ పెంచవలెనని ప్రభుత్వఉద్దేశ్యం. ఈ అడవులలో కొన్ని ఎన్నుకోబడిన పంచాయతీల నిర్వహణక్రిందవున్నాయి. ఈ పద్ధతి నిర్వహణ విఫలమైనందున ప్రభుత్వం ఈ పద్ధతికి స్వస్తి చెప్పి నిర్వహణను రిసిన్యూ శాఖనుండి తీసివేసి అడవులశాఖ క్రిందకి మార్చింది. జమీందారీల రద్దు ఫలితంగా 3500 చ. మైళ్ళ అడవులు అడవులశాఖ క్రిందకి వచ్చింది. ఈ అడవుల అభివృద్ధికి ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది.

కోయంబత్తూరులోని ఫారెస్టు కాలేజీని శాశ్వతంగా 4 సం॥ ములపాటు ఇండియా ప్రభుత్వంవారి అధీనం చేయబడింది. ఈ కళాశాలలో ఈ రాష్ట్ర విద్యార్థుల నిమిత్తం కొన్ని సీట్లను రిజర్వు చేశారు.

ప్రయోగపటువులనిర్వహణక్రమబద్ధం చేయుటకు ప్రభుత్వం మదరాసు ప్రయోగపటువు ఫారెస్టు రక్షణ చట్టమునుపునరుద్ధరించింది ప్రయోగపటువు అడవుల సక్రమ నిర్వహణకు తగు చర్యలు తీసుకొనుటకు ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారు.

ప్రభుత్వ అవసరాలకు కావలసిన కేటు, అగ్గిపెట్టెల పరిశ్రమకు కావలసిన మెతెకకట్టె తోళ్ళ పరిశ్రమకు అవసరమైన తుమ్మచెక్క మొదలయిన ఆటవిక వస్తువులు లభిస్తున్నాయి. 1950-51 లో అడవులవల్ల ప్రభుత్వానికి 186 లక్షల 26 వేలు ఆదాయం వచ్చింది.

అడవులశాఖ కార్యకలాపములు గురించి చర్చకు సమాధానం ఇచ్చేటప్పుడు చెప్పగలను అని వ్యవసాయ మంత్రి అన్నారు.

శ్రీ శిద్దన్నగౌడ్ (స్వతంత్ర-మదకశిర): కోతి తీర్మానమును ప్రతిపాదిస్తూ అడవులశాఖ ఉద్యోగులకు ఫలహారం ఇచ్చుటకు పూర్వపు పంచాయతీల స్థానే సలహాసంఘములను నియమించాలని సూచించారు.

శ్రీ విరూపాక్షయ్య (కాంగ్రెసు-కొల్లేగల్): పద్దును బలపరిచారు.

శ్రీ డి. రామబ్రహ్మం (కాంగ్రెసు-పలమనేరు) ప్రభుత్వం అడవులపట్ల అశ్రద్ధ చూపుతోంది. వ్యవసాయదశ మునకు అడవులు చాల అవసరం. అడవులలో వృత్తి అయ్యేవస్తువులతో కుటీరపరిశ్రమలను స్థాపించి బిచ్చగాండ్రకు జీవనాధారం ఏర్పాటు చేయవచ్చును. అడవి పరిశ్రమ శాంద్రాలే గాకుండా జిల్లాబోర్డులు, పంచాయతీలు గూడా కేంద్రములను ఏర్పాటు చేయవచ్చును. మా నియోజకవర్గంలో ఊరు పరిహద్దుల్లో నే రిజర్వులున్నాయి. అడవుల ఉద్యోగులకు రైతులకు ఒప్పందాలు కుదరనప్పుడు తగాదాలు వచ్చి రైతులు ఇబ్బందులకు లోనవుతున్నారు. కనుక రిజర్వును పరిహద్దు గ్రామానికి మైలు దూరంలో వుంచాలి. జమీందారీ ప్రాంతాల్లోని రిజర్వు అడవులు చాల వరకు నాశనమయ్యాయి. పశువులను మేపుకొనుటకు రైతులు చాల ఇబ్బంది పడుతున్నారు. రాష్ట్రంలోని అడవుల్లో విలువగల గంధపు చెక్క ఉత్పత్తి అవుతోంది. ఈ రకం విలువగల చెట్లను అభివృద్ధిచేయాలి.

శ్రీ కూనిశెట్టి వెంకటవారాయణదొర (కృషికర్లోక్-పాలూరు) జమీందార్లు ఏనాడో అడవులను నరికివేశారు. ఆనాడు జమీందార్లు కొండజాతులను పీడిస్తే ఇప్పుడు కొత్తమనుష్యులు ప్రభుత్వ అడవులశాఖ ఉద్యోగులు కేంద్రుల్లు గార్డులు అమాయకమైన కొండజనాన్ని పీక్కుతింటున్నారు. ఎందుకర్థ కొట్టుకొనుటకు వీలులేదు. బోదిసాగుచేయుటకు వీలులేదు.

కొన్నిచోట్ల వ్యవసాయం లేక కొండజనం ఒరిస్సాకు వెడుతున్నారు. అడవుల్లో గుగ్గిలం, జేకు, గంధంచెట్లను వేసి అడవుల అభివృద్ధిచేసి కొండజాతులను అభివృద్ధిచేయాలి. కొండజాతులు అడవులసిబ్బంది వల్ల బాధపడుతున్నారు వాళ్లజీవితం మృగాలకన్న హీనంగావుంది. జమీందార్లు ఏనాడో అడవులను నరికివేశారు. అడవులను వృద్ధి చేసి పోరులేని కొండజాతివారి జీవన స్థితిని బాగుపరచాలి. సహకార సంస్థలు, రెవిన్యూకౌనములను ఏర్పాటుచేసి కొండజాతులకు స్వాతంత్ర్య ఫలితమును కొంతవరకు కలుగచేయాలని కోరుతున్నాను.

శ్రీ లక్ష్మీపతి వాయకర్ (వర్డాన్ సత్రం-స్వతంత్ర), కె. ఆర్. విశ్వనాథన్ (తి. శ్రీ. పా-జయకొండన్) అడవుల నిర్వహణను విమర్శించారు.

శ్రీ కుపేరిరావు (కమ్యూనిస్టు చింతలపూడి): కోతి తీర్మానము బలపరుస్తూ అడవులను పేద రైతులకు ఇబ్బంది లేకుండా నిర్వహించాలని అన్నారు.

శ్రీ పి. వెంకటస్వామిరెడ్డి (కాంగ్రెసు-పంకటగిరి): డిమాండును బలపరుస్తూ ఇల్లా చెప్పారు: నేనును యొక్క సహజసంపదలో అటవీ సంపద చాల ప్రధానమైనదైనా యుద్ధకాలంలో సమూలంగా నాశనం చేయబడ్డది. వర్షాభావమునకు ఇది ఒక కారణమని శాస్త్రజ్ఞులు చెప్పుచున్నారు. అడవులను పెంపుచేయడం ప్రభుత్వం ప్రాధాన్యంగా గమనించతగినయున్నది. ఈ సందర్భంలో జమీందారీ యినాకా అడవులు ఏవిధంగా నిర్లక్ష్యంచేయబడుచున్నవో మనవి చేస్తాను. జమీందార్లు, అగ్రహారం దార్లు లిట్లు దాఖలుచేసి ప్రభుత్వం ఎస్టేట్లకు సంబంధించిన ఏవిధయంలో జోక్యం కలిగించుకోకూడదని వుత్తర్వులు పొందారు. ఈ కారణంవల్ల జమీందార్లు అడవులను స్వంతఆస్తిగా ఎంచి సమూలంగ నరికించి విక్రయించి డబ్బుచేసుకుంటున్నారు. వారు డబ్బుచేసుకొనుటకంటే అడవులను సమూలంగ నరికించుటద్వారా దేశానికి అనర్థకం కల్గించబడుచున్నది. జమీందారీట్లు చెల్లుతుందని తీర్పు వచ్చి ఆరునెలలు అయినా ప్రభుత్వం రిట్లను విడుదల చేయించలేదు. వెంటనే రిట్లను విడుదలచేయించకపోతే అమూల్యమైన అడవులు సమూలంగా నాశనం కాగలవు. అచ్చటి రైతులకు అది తీరని గొడ్డలి పెట్టు కాగలదు. ప్రభుత్వానికి విపరీతనష్టము కల్గుతుంది. నెల్లూరుజిల్లాలో వెంకటగిరి జమీందారుగారు కూడా రిట్ దాఖలు చేసి అడవులను స్వాధీనపరచుకున్నారు. చిత్తూరుజిల్లాలో గొల్లపల్లి, కలవకుంట అడవులు పూర్తిగా నరికివేయబడినాయి. ఇందువలన సుమారు లక్షన్నర రూపాయలను జమీందారుగారు సంపాదించుకున్నారు. అడ్వాంటేజు జనరలుకు వుత్తర్వు ఇచ్చి వెంటనే రిట్లను విడుదల చేయుంచగోరుచున్నాను. ఇది సాధ్యం కాకపోయినచో ఆర్డినెన్సుద్వారానైనా అటవీ సంపదనష్టం కాకుండా చూడవలసి వుంది. వెంకటగిరి జమీందారుగారు రిట్లు రద్దు అవుతాయని తెలిసి అడవులను 20 సం॥ల కవులకు ఇవ్వవలసిందని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలుస్తున్నది. అచటి రైతులు జమీందారుతో పోరాడి అనాది ఆచారహక్కులను స్థిరపరచుకొని అనుభవిస్తున్నారు. ఈ పరిస్థితులలో జమీందారుకు కవులు ఇవ్వటం రైతులకు జమీందారుకు తగాదా కల్పించినట్లు అవుతుంది. కనుక ఎట్టి పరిస్థితులలోనూ జమీందారుకు అడవులను కవులకు ఇవ్వకూడదు. అడవు లన్నింటినీ ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ప్రతిగ్రామమునకు ఆయకట్టుకు రెండింతలకు తక్కువ లేకుండా సాముదాయక భూమిగవదిలి మిగిలిన అడవులను రిజర్వుచేసి కాపాడవలెను. జమీందారీ రద్దుబిల్లు సవరించి రైతులు అనాదిగ అనుభవిస్తున్న ఆచారఅనుభవహక్కులకుభంగంకలుగకుండా చూడాలి. వెంకటగిరి యినాకా కంచలను ఏలం చేయకూడదనే ఆచారమును ప్రభుత్వం గమనించుట లేదు. జమీందారు రైతులను అదుపులో ఉంచుటకు కొట్టించిన లైనును స్థిరపరచకుండా చాలినంత గ్రామములకు వదిలి రైతులను హక్కులను కాపాడవలెను. మరిన్ని జమీందారుగారు యీ అడవుల్లో ఆసేర మేలు రాలను బినామీ పట్టాలయిచ్చి స్వంత కమతంగా అక్రమంగా మార్చుకుంటున్నారు. ఇట్టి అన్యాయములు జరుగకుండా అమూలాగ్రంగ విచారణ జరిపి పదరు బినామీపట్టాలను రద్దు పరచవలెను.

శ్రీ లక్ష్మీనారాయణరెడ్డి (స్వతంత్ర- పెనుకొండ) కోతి తీర్మానమును బలపర్చారు.

శ్రీ పప్పులభాపునాయుడు (ఎలమంచిలి-కృషికర్లోక్) "ఆటవిక పంపడవు రైతులకు ప్రయోజనకరంగా ఉండేట్టు చెయ్యాలి."

శ్రీ ఎం. వెంకటసుబ్బారెడ్డి (కోయలకుంట్ల-పోలీస్టు) అడవులను వృద్ధి చెయ్యాలనీ అడవులను అరమరలేక కొట్టివేయడం అపుచెయ్యాలి. కొన్ని జిల్లాలలో రిజర్వు ఫారెస్టు ఉన్నా ఒక్క చెట్టు లేకుండా ఉన్నది. అట్టిచోట పశ్యాభివృద్ధికి తోడ్పడవచ్చు."

ఆటవిక శాఖామంత్రి రా

స్టేట్స్ కౌన్సిలులో ఆంధ్రరాష్ట్రి తీర్మానం

తమ తాటస్థ్య వైఖరిని వివరిస్తూ రంగాగారి ప్రకటన

మద్రాసు, జూలై 23: ఎన్. జి. రంగాగారు కౌన్సిల్ ఆఫ్ స్టేట్సులో రాష్ట్రనిర్మాణ తీర్మాన ఓటింగులో తమ తాటస్థ్యాన్ని వివరిస్తూ ఈవిధంగా ప్రకటిస్తున్నారు.

"ప్రధానమంత్రి విజ్ఞప్తి మనపరించి ఆంధ్రరాష్ట్రి తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని నేను చేసిన విన్నపం లక్ష్యం నెయ్యక పోవడం శోచనీయం. ఆయా పార్టీలమధ్య ఒప్పందం తీసుకురావడానికి తాము యత్నిస్తామని నెహ్రూగారు ఒక అడుగు ముందుకు వేశారు. అధ్యంతరాలు తీరిపోవడంలో నే రాష్ట్రనిర్మాణానికి చర్యతీసుకుంటామనే తమ నిశ్చయాన్ని పండిత నెహ్రూ పునశ్చరణ చేశారు. స్నేహపూర్వకవాతావరణం, పరస్పరవిశ్వాసం ఏర్పడటంలో నే ఆయన వ్యవహరిస్తామన్నారు. ఈ పరిస్థితులలో పండిత నెహ్రూపై విశ్వాసరాహిత్యం చెల్లదించడం ఆంధ్రోద్యమానికే విఘాతకరం. అందువల్ల ఆంధ్రరాష్ట్రనిర్మాణంలో విశ్వాసంగల మా పోటివారికి గౌరవప్రదము, రాజనీతియుతమూ అయిన పద్ధతి తటస్థవిధానమే."

హైద్రాబాద్ సోషలిస్ట్ సత్యాగ్రహం విరమణ

హైద్రాబాదు, జూలై 23. హైదరాబాదులో ఆహార సత్యాగ్రహాన్ని సోషలిస్టులు ఉపసంహరించి వేసారు. ఇవ్వాళ్ల పాయంత్రం సోషలిస్టు పార్టీ కార్యవరణసంఘం సమావేశమై రాష్ట్రప్రభుత్వమంత్రి నిన్నటి బ్రాడ్ కాస్ట్ ఉపన్యాసంలో ప్రకటించిన కొన్ని పరిహారాలను పురస్కరించుకొని, దీన్ని ఉపసంహరించడానికి నిశ్చయించారు.

వరంగల్లు జైలులో ఆహార సత్యాగ్రహులు

హైద్రాబాదు, జూలై 23: జూలై 21వ తేదీనాడు వరంగల్లు జైలులో నిర్బంధితులై వున్న 78 మంది సోషలిస్టు ఆహార సత్యాగ్రహులు పురవాసం చేశారు.

తమ్ము అరెస్టు చేసిన వెంటనే కోజస్ట్రేటు ముందు హాజరు పెట్టవందుకుగాను అనుమతి నూచకంగా వీరు ఈ పనిచేశారు.

సికింద్రాబాద్ గుర్రపు పందాల వాయిదా

హైదరాబాద్, జూలై 23: ఈనెల జరగవలసివున్న సికింద్రాబాద్ గుర్రపు పందాలు బానమూలంగా ఆగిపోయినవి. శేషపు జరుగుతవి. (స్వ. వి.)

మెట్రోపాలిటన్ ఇన్సురెన్సు కంపెనీ లిమిటెడ్, కలకత్తా.

మెట్రోపాలిటన్ ఇన్సురెన్సు కంపెనీ లిమిటెడ్ 1951-వ సంవత్సరమున రు. 7,51,91,000 లకు కొత్త జీవితభీమా వ్యాపారము పూర్తిచేసింది. 1951-వ సంవత్సరాంతమున ఈ కంపెనికి అమలులో నున్న జీవిత భీమా వ్యాపార మొత్తము లోపసులు కలుపుకు, రు. 22,10,61,000 లు. పెట్టుబడులు తరుగు నిధి క్రింద రు 12,40,000 లును కట్టడముల తిరుగు నిధిక్రింద రు. 3,00,000 లును ఏర్పరచిన నిమ్మట ఈ సంవత్సరాంతమున జీవితభీమా నిధి రు. 3,03,76,000 లకు హెచ్చినది. 1951-వ సం॥న మరణముల వలన రు. 9,97,000 లకును, మెచూరిటీవలన రు. 4.81,000 లకును క్లెయిములు కలిగినవి. ఈ సంవత్సరము క్లెయిం చిన క్లెయిముల మొత్తము రూ. 15,71,000 లు రెన్యువల్ వ్యయ బోనూసా ఇన్సురెన్సు నిబంధనల ప్రకారము గుణించగా 15.74% అయినది. 1950-వ సం॥న ఇది 16.69% అయినది. ప్రస్తావన సాలువ సగటున 3¼% బడ్డీ గడించినది.

ప్రకటన

ది దుర్గా కో-ఆపరేటివు అర్బన్ బ్యాంకు లిమిటెడ్,

నెం. H. 958, విజయవాడ.

విషయం:- రేటు శ్రీమతి పొన్నక్క-విత్రెడ్ డిపాజిట్లు అనామతు ఖాతాకు మార్పుట - వానను.

కొంతకాలము క్రితము పై వారి తాలూకు నెం. 278, 284 లు ఫిక్సెడ్ డిపాజిట్లు నిర్ణీతకాలముగడిచినందున అనామతు ఖాతాకు మార్చబడినవి. బ్యాంకుకు రావలసిన మొత్తములు అందుండి మినహాయింపు చేయగా మిగిలిన మొత్తము వారి తాలూకు వారసులమని పినిలు కోర్టు ద్వారా నిరూపించుకొని Succession Certificate దాఖలుచేసి కొనుచో, సదరు మొత్తము అట్టి వారలకు వాపసు యిచ్చుటకు పై బ్యాంకు డైరెక్టరేటు నిర్ణయించుచున్నది. ఇట్లు,

పోలిశెట్టి లక్ష్మీనారాయణ శాస్త్రి, B A., L L B. ప్రెసిడెంటు,

21-7-52. విజయవాడ

ధర్మవరం దొమ్మీ కేసు

ప్రాసిక్యూషన్‌కు వ్యతిరేకంగా అప్రూవరు మార్పు

అనంతపురం, జూలై 21: ధర్మవరం వర్తకుడగు నామా లక్ష్మీనారాయణగారిని హత్యచేయాలన్న సంకల్పంతో ఫిబ్రవరి 22 తేదీ రాత్రి ఆయన యింటిపై దొమ్మీ చేశారని నేరము ఆరోపించి, మద్రాసు మాజీ ఎం. ఎల్. సి. జి. వెంకటరెడ్డి, ఆయన యిరువురు సోదరులపహా 28 మరిపై పెట్టబడిన కేసు పందర్భంలో యిప్పటికి 44మంది సాక్షులనువిచారించారు.

అప్రూవరుగా మారిన ఎరికల నరసింహుడు (ప్రాసిక్యూషన్ 48 వ సాక్షి) యిప్పుడు ప్రాసిక్యూషన్‌కు ఎదురు తిరుగుట చేత, ప్రాసిక్యూషన్ వారు అతను తమకు విరోధిగా మారినట్లు పరిగణించారు.

అప్రూవరు ఎరికల నరసింహుడు ప్రధాన విచారణలో, దొమ్మీకి సంబంధించి, ప్రాసిక్యూషన్ అనుకూలంగా సాక్ష్యమిచ్చాడు. కాని క్రాసు విచారణలో, తాను యీ దొమ్మీ నేరాలలో పాల్గొనలేదని చెప్పాడు.

సబ్ మేజస్ట్రేటుగారికి, నేరాన్ని అంగీకరిస్తూ యితరుల నేరాలను బయటపెడుతూ, యిచ్చిన వాఙ్మూలము అంతా అబద్ధమనిన్నీ, ఆదినారాయణరెడ్డి అనే వ్యక్తి తనపు పాలుడబ్బు యిస్తానని ఆశ చూపడం చేత, అలా అబద్ధపు వాఙ్మూల మిచ్చానని అప్రూవరు సరిసింహుడు చెప్పాడట.

అప్రూవర్‌కు భూర్వం, పెదిరెడ్డి అను వతను సాక్ష్యం చెబుతూ మొదటి ముద్దాయి (వెంకటరెడ్డి) యింట్లో ఫిబ్రవరి 10 వ తేదీన అక్కౌంటు పుస్తకాలు కాజేసి నామా లక్ష్మీనారాయణని పథా చేయాలని కుట్ర జరిగినట్లు చెప్పాడు. కృష్ణప్ప వెంకట్రామప్ప అను సాక్షులు, యీ సాక్ష్యాన్ని ధృవపరిచారు.

దొమ్మీ వివరాలను చర్చించేందుకు ఫిబ్రవరి 18 వ తేదీన మాల్యవంతం గ్రామంలో సమావేశం జరిగినట్లు చెన్నప్ప సాక్ష్యం చెప్పాడు. ఈయన సాక్ష్యాన్ని పెద్దన్న బలపర్చాడు.

ఇంకా నలుగురు సాక్షులను విచారించవలసి ఉన్నది. కేసు జూలై 24 కు వాయిదా వేయబడింది.

శ్రీయుతులు పి. హనుమంతరావు (స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటరు) లనిన్నీ పబ్లిక్ ప్రాసిక్యూటరు వి. నరసింగరావు, అడ్వొకేట్ కె. జయరాంగారల తోడ్పాటులో ప్రాసిక్యూషన్ తరపున వాదించారు.

పి. కృష్ణశాస్త్రి, ఆర్. హనుమంతరావు మరి ముగ్గురు ముద్దాయిల తరపున వాదించారు. (స్వ. వి.)

చిలకలూరిపేట అనాథ బాలబాలికా శరణాలయం

చిలకలూరిపేట, జూలై 20: తలిదండ్రులను కోల్పోయిన బీదబాలబాలికలను చేర్చి విద్యాభివృద్ధి పనులను నేర్పించి అభివృద్ధికి తేవాలనే సత్సంకల్పంతో అంకిరెడ్డి అంజనేయులు నాయుడుగారు యీగ్రామంలో ఒక శరణాలయమును యేర్పాటు చేశారు. ఈ శరణాలయమును స్థాపించుటలో, చిలకలూరిపేట వాస్తవ్యులు, గ్రంథి వరదయ్య శ్రేష్ఠిగారు మరియు 20 మంది రూ. లు ఖర్చుపెట్టి భవనము బాగు పర్చారా పదుపాయం కల్పించారు.

ఈశరణాలయము పశ్చిమ నెలనుండి తెరువబడునని, యిందు చేరదలచుకొన్న బాలబాలికలు (గుంటూరు జిల్లా వారు) తమతమ గ్రామాధికారుల వద్ద దీనస్థితిని గురించిన ధృవపత్రములతో సహ దరఖాస్తులు అంకిరెడ్డి అంజనేయులు నాయుడు అనాథ శరణాలయం స్థాపకులు చిలకలూరిపేట పోస్టు గుంటూరు జిల్లా చిరునామాకు పంపవలెనని, శరణాలయ స్థాపకులు అంకిరెడ్డి అంజనేయులుగారు వ్రాస్తున్నారు.

యావజ్జీవ శిక్ష ఉరిశిక్షగా మార్పు

మద్రాసు, జూలై 23: పశ్చిమగోదావరిజిల్లా సెమన్సుజడ్జి హత్యానేరానికి యావజ్జీవశిక్ష విధించిన ఏలూరు తాలూకా రామచంద్రపురం కేసులో ఆశిక్షను మద్రాసు హైకోర్టు న్యాయమూర్తులు సోమసుందరం, బషీర్ అహమద్ సయ్యద్‌గారలు ఉరిశిక్షగా మార్చారు. కేసు వివరాలు క్లుప్తంగా ఇవి: "ఏలూరు తాలూకా రామచంద్రపురం గ్రామంలో ఎన్. జి రామమూర్తి అనే అతనుసీతమ్మ అనే ఆమెను పెట్టుకొని, తిరుగాడుతూ వ్యవహారం నడుపుతూఉండేవాడు. ఒకపారిఆమె అతనితో అల్లరిగా దెబ్బలాడిపుట్టినింటికిపోగా, అతను వెళ్లి రమ్మన్నట్లు ఆమె రావన్నట్లు అతడు 5-5-51 తేదీన సీతమ్మను నాగేండ్ల ఆమె కుమార్తెను గూడా చంపివేయ్యటకు ప్రాసిక్యూషను ఆరోపణ. కోపంలో అతనుఅల్లా చేశాడని పి॥సో॥జిల్లాజడ్జి యావజ్జీవ కారాగారశిక్షను వేశారు. అతను హైకోర్టుకు అప్పీలుచేశాడు. అధికారులు రెండను పిటిషను వేశారు. నేరస్థుడు నిర్దాక్షిణ్యంగా రెండు హత్యలకు కారకుడయ్యాడనీ, తను నివసించుచున్నచోట సద్దుమణ్యాడనీ, ఇతనికి ఉరిశిక్ష వేసి తీర్చిందేనని న్యాయమూర్తులు తీర్పు ఇచ్చారు.

సత్వర ఆంధ్రరాష్ట్రి నిర్మాణం

నెల్లూరుజిల్లా ఎం. ఎల్. ఎల అభ్యర్థన

మద్రాసు, జూలై 23: నిర్వివాద ప్రాంతాలతో వెంటనే ఆంధ్రరాష్ట్రిన్ని యేర్పాటు చేయాలని కోరుతూ, రాయలసీమకు చెందిన కొందరు ఎం. ఎల్. ఎల వైఖరిని తీవ్రంగా గర్హిస్తూ, నెల్లూరు జిల్లానుండి రాష్ట్రశాసనసభకు ఎన్నికైన ఖండవల్లి కృష్ణారావు, జి. సి. కొండయ్య, జి. ఎల్లమందారెడ్డి, టి. శంకరయ్య, యస్. కాశిరెడ్డి, కె. రామయ్యచౌదరి, టి. రామకృష్ణారెడ్డి, స్వర్ణ వేలయ్యగారలు సంయుక్తంగా యీ దిగువ ప్రకటన చేస్తున్నాము. నెల్లూరుజిల్లా ఎం. ఎల్. ఎలమైన మేము, నిర్వివాద ప్రాంతాలతో వెంటనే ఆంధ్రరాష్ట్రమును నిర్మించాలని హృదయపూర్వకంగా కోరుతున్నాము.

ఆంధ్రప్రజల న్యాయమైన, చట్టబద్ధమైన సత్వర రాష్ట్రనిర్మాణవాంఛను వ్యతిరేకిస్తూ, రాయలసీమకు చెందిన కొందరు ఎం. ఎల్. ఎలు భారత ప్రభుత్వమునకు పంపినట్లుగా చెప్పబడు ప్రకటనను, మేము తీవ్రంగా గర్హిస్తున్నాము. తెలుగుజాతి ఆంధ్ర రాష్ట్రం నిర్మించాలని కోరుతూ, రాయలసీమ మిత్రులు చేసిన ప్రకటనను మేము బలపరుస్తున్నాము.

మంగళగిరి చేనేతవారి యిబ్బందులు

కలెక్టరుకు విజ్ఞప్తి

మంగళగిరి, జూలై 21: ఈ పట్టణ చేనేత కాంగ్రెసు అధ్యక్షుడు జంజనం వరసింహారావుగారు మరికొందరు చేనేత కాంగ్రెసు సభ్యులు, యిటీవల యిచటికివచ్చిన జిల్లా కలెక్టరుగారిని, రహదారీ బంగళాలో కలుసుకొని, చేనేత పారిశ్రామికుల యిబ్బందులను తెలుపుతూ ఒక విజ్ఞాపన సమర్పించారు.

అందు "చేనేతబట్టకు మార్కెట్‌లో గిరాకీ లేకపోవుటవల్ల, మంగళగిరి కేంద్రంలో సుమారు 8 లక్షలరూ. ల విలువగల చేనేతబట్ట నిల్వ ఉన్నదని యిందువల్ల మా పూరు పీరయ్య చేనేతవారికి కావలసిన నూలు కొని పని చూపించలేకపోతున్నారని ప్రభుత్వం వారు వెంటనే చేనేతబట్టల విడుదలకు తగిన మార్గాలను చూపించవలసిందని" అర్థించారు.

కంట్రోలు రద్దయిన అనంతరం బియ్యం ధర పెరిగినందున, బీద చేనేత పారిశ్రామికులు చాలా యిబ్బందిపడుతున్నారని కొనట్టి చాకడిపోలు పెట్టించాలని కోరారు.

చాకడిపోలు ఏర్పాటు చేసెదమని, చేనేతబట్టల విడుదల విషయమై రాష్ట్ర ప్రభుత్వానికి శిఫార్సుచేసెదనని కలెక్టరుగారు చెప్పినట్లు, పట్టణ చేనేత కాంగ్రెసు కార్యదర్శి కొండ్రు ఆదిశేషుగారు తెలుపుతున్నారు.

చిట్టివలస లారీ డ్రైవర్లపై దౌర్జన్యం

ఒక కాన్‌స్టేబిల్ సహా 12 మంది అరెస్టు

(స్వకీయవిలేఖరి)

విశాఖపట్టణము, జూలై 22: చిట్టివలస మోటారు లారీ డ్రైవర్లను దొమ్మిగా కొట్టారనే నేరారోపణ మీద యస్. వెంటయ్య అనే ఒక పోలీసు కాన్‌స్టేబులును మరో పదకొండుగురినీ, స్థానిక పోలీసులు అరెస్టు చేశారు.

లారీలు చిట్టివలస వెడుతూండగా-వెంటయ్య, అతని అనుచరులూ లారీలను ఆపమన్నట్టూ డ్రైవర్లు ఆపనందున బలవంతగా లారీలు ఆపి డ్రైవర్లనీ, క్లీనర్లనూ కొట్టినట్లు ఆరోపింపబడినది. ఇద్దరి లారీ డ్రైవర్లకీ-ఒక క్లీనరికీ తీవ్రమైన దెబ్బలు తగిలాయి. ముగ్గురినీ కేజీ. ఆసుపత్రిలో చేర్పించారు. కె. యస్. వెంకటరామన్, అపిస్టెంటు సూపరింటెండెంటుగారు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

తెనాలిలో దొమ్మరి స్త్రీ హత్య

తెనాలి, జూలై 22: (తెనాలి) నాజరుపేట కాపుండ్రుకాలు ముప్పది సంవత్సరాల వయస్సుగల దొమ్మరి పడుచును ఎవరో తల పగులగొట్టి చంపారు. రైల్వేస్టేషనవద్ద పడవేసి పోయినారు. హత్యచేయబడ్డట్టు శవ పంచాయితీలలో నిర్ణయింపబడినది. ఈసందర్భంలో పోలీసువారు దర్యాప్తు చేస్తున్నారు. (స్వ. వి.)

హరిహరునకు విద్యుచ్ఛక్తి

బళ్లారి, జూలై 19. క్రితం వారం బళ్లారి రాయదుర్గం రోడ్లపైనున్న హరిహరు గ్రామమునకు విద్యుచ్ఛక్తి సరఫరా ప్రారంభోత్సవమును, బళ్లారి జిల్లాకలెక్టరు డి. ఆర్ సుందరంగారు జరిపారు. ఈగ్రామజనాభా 8 వేలు. గ్రామంలో 10 వీధి దీపములు యేర్పాటుచేయబడినది. యిండ్లకు విద్యుచ్ఛక్తి యివ్వబడెను.

హోస్పేటలో కలరా తగ్గుదల

హోస్పేట, జూలై 21: ఇటీవల యిచ్చట ఉధృతంగా ఉన్న కలరా వ్యాధి యిప్పుడు తగ్గినట్టు యినది. వారం రోజులుగా కొత్తకేసులు కాని మరణములు గాని లేవు.

'బుడమేరు, ఉప్పుటేరు, కొల్లేరుల ముంపు నివారణ స్కీములు'

అమలుజరుపుటకు పూనుకోవాలని ప్రభుత్వానికి తూర్పు కృష్ణాజిల్లా రైతు కాంగ్రెసు విజ్ఞప్తి

బందరు, జూలై 22.

కైకలూరులో 20 వ తేదీన తూర్పు కృష్ణాజిల్లా రైతుకాంగ్రెసు కార్యనిర్వాహకవర్గ సభ్యులు ప్రెసిడెంటు శ్రీ వామిరెడ్డి వెంకటసుబ్బారావు రెడ్డిగారి అధ్యక్షతక్రింద సమావేశమై బుడమేరు ఉప్పుటేరు, కొల్లేరు ముంపునివారణ స్కీములను అమలు జరపవలసిన అవసరాన్ని ప్రభుత్వదృష్టికి తెస్తూ యీ దిగువ తీర్మానం చేశారు:

"చిరకాలమునుండి బుడమేరు, కొల్లేరు, ఉప్పుటేరు మురుగునీటి ముంపువల్ల లక్షలాది రొకరముల భూమి నిరుపయోగమగుటయు అనేకటన్నుల ఆహారధాన్యముల పంటలు నష్టపడుటయు, యిందువలన రైతులకు మితిమీరిన నష్టము కలుగుటయేగాక, ప్రతియేటా రిమిషన్ యిచ్చుట మూలంగా భూమి మొత్తములు ప్రభుత్వమునకు నష్టము కలుగుట యు సంభవించుచున్నది. యీ ముంపునివారణ నిమిత్తమును, ముంపు తొలగిన అనంతరం తేలిన భూతిఘాములను పొగులోనికి తెచ్చుటకు ను వ్యయప్రయాసలు తీసుకొని కొన్ని స్కీములు కూడా ప్రభుత్వమువారిచే తీయారు చేయబడినవి."

"కాని కొన్ని దశాబ్దములు గడచినా, బడ్జెట్టులో కొంత మొత్తమును ప్రతియేటా చూపబడు చున్నప్పటికీ యీ స్కీములలోఒక్కటికూడా అమలులోనికి రానందులకు యీ కమిటీ వారు తమ అసంతృప్తిని తెలియజేయుచున్నారు."

"కావున ముంపు నివారణకుగాను ముందుగా పుష్కలేరు సు రెట్టింపు వెడల్పుగాను, సముద్ర మట్టమునకు అనుగుణంలోతుగాను త్రవ్వించుటకును బుడమేరునకు బలమైన కట్టలు పోయించుటకును పుత్తర్వు లొసంగవలసిందిగా ప్రభుత్వమువారిని యీ కమిటీ వారు కోరుచున్నారు."

ఇందువలన రైతులకు లాభము, ప్రోత్సాహము, అధికాహారోత్పత్తి కలుగగలదనియు, ప్రతియేటా రిమిషన్ యిచ్చుట తప్పుటయే గాక నూతన పొగువలన అధికమైన పన్నులు వసూలగుటచే అధిక ఆదాయము ప్రభుత్వమునకు లాభగలదనియు యీ కమిటీ వారు విశ్వసించారు."

అధికపన్నుల భారము, గిట్టుబాటు లేని వ్యవసాయముకలిగి ఆర్థిక దుస్థితికి లోనైన వాటికి కార్మికవర్గములోనికి చేరుచున్న సామాన్య రైతులపై పర్ చార్జీపన్ను అదనంగా ప్రభుత్వము వారు విధింపనున్నందులకు యీకమిటీ వారు తమ విచారమును తెలియజేయుచున్నారు."

బస్సు ఛార్జీలపైకూడా పర్ చార్జీ పన్నువిధించుట అన్యాయమనియు, సామాన్య ప్రజానీకముపైన పే యిందులో అత్యధిక భాగము పడుచున్నదనియు తెలియజేస్తూ బస్సు ఛార్జీలపై గల పర్ ఛార్జీ విధింపును ప్రభుత్వము వారు శాసనము చేయనున్న బిల్లు నుండి తొలగించవలసిందిగా కోరుచున్నారు.

మైనరు ఈనాములపై శిస్తు

చిరకాలము నుండియు మైనరు యీనాము భూముల మీద చాల తక్కువ శిస్తు వసూలు కావబడుచున్నది. యీ మైనరు యీనాములపై ప్రక్కనున్న రైత్వారి భూములతోబాటు శిస్తులు విధించిన అధిక ఆదాయము రాగలదు. ఇందువలన రాష్ట్ర బడ్జెటులో గల లోటు భర్తీ కాగలదనియు ప్రభుత్వమువారికి యీ కమిటీ వారు సూచించుచున్నారు.

ఈ సందర్భములో మైనా పర్ చార్జీ విధింపు అనివార్యమగుచో రూ.100/-లకు పైగా భూమి శిస్తు చెల్లించు రైతులపైన మాత్రమే పర్ చార్జీపన్ను విధింపబడునట్లు బిల్లును సవరించవలసిందిగా ప్రభుత్వమును కోరడమైనది.

కలిదిండి పెదలంక యేరియాలలో గల బరజరు భూములగూర్చియు, ఫీల్డు లేబర్ కోఆపరేటివు సొసైటీల గూర్చియు వచ్చిన పిటిషనలను విచారించుటకు జిల్లా రైతుకాంగ్రెసు ప్రెసిడెంటు శ్రీ వామిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, అల్లూరు గురురాజు, తన్నంకెట్టి సత్యనారాయణ గార్లతో కూడిన ఒక సబ్ కమిటీని నియమించడమైనది.

తాలూకా రైతుకాంగ్రెసు కార్యకర్తలను ఆహ్వానించి వెంటనే ప్రతి తాలూకానూతనరైతు కాంగ్రెస్సంఘము యేర్పాటు చేయుటకు జిల్లా రైతు కాంగ్రెసు ప్రెసిడెంటు, ప్రధాన కార్యదర్శులకు అధికారమీయబడినది.

వరలక్ష్మి వ్రతోత్సవం

నారాయణవనం, జూలై 23. నారాయణవనంయందు వేంచేసియుండు శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయములో ఆగస్టు నెల 1 వ తేదీ శుక్రవారం ఉదయం 7 గంటలు మొదలు రాత్రి 7 గంటలవరకు శ్రీ పద్మావతీ తాయారుకు సహస్రనామార్చనలతో వరలక్ష్మీ వ్రతోత్సవం జరుగునని దేవాలయాధికారులైన శ్రీ చివుకుల శివరామకృష్ణయ్యగారు వ్రాయుచున్నారు.

ఉత్పత్తిపంపిణీలపై కేంద్ర అధ్వర్యం

మరొక ఏడాదిపాటు శాసనం పొడిగింపు

న్యూఢిల్లీ, జూలై 22. ఏ రాష్ట్రంలో నైనా వర్తక వాణిజ్యాలను, ఉత్పత్తి, పంపిణీ సరఫరాలను గూర్చి తగిన శాసనాలను చేయడం విషయమై కేంద్ర ప్రభుత్వానికి వుండుకున్న అధికారాన్ని పార్లమెంటు రాష్ట్రసభ నేడు 1952 ఆగస్టు 15 దాకా పొడిగించింది. ఇందుకుగాను కామర్సు మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ప్రతిపాదించిన తీర్మానాన్ని రాష్ట్రసభ 112 ఓట్లు అనుకూలంగాను, 24 ఓట్లు ప్రతికూలంగాను ఆమోదించింది.

ఇంతేగాక వాణిజ్య మంత్రి ప్రతిపాదించిన ఇండియన్ టీ కంట్రోలు (సవరణ) బిల్లు, రబ్బరు ఉత్పత్తి, మార్కెటింగు సవరణ బిల్లు, వీటినిగూడా రాష్ట్రసభ ఆమోదించింది, ఆ అనంతరం ఆర్థిక మంత్రి శ్రీ జేన్ ముఖ్ కంపెనీ చట్టం [సవరణ] బిల్లును సభవారి ముందు వుంచారు. ఈ సందర్భంలో మాట్లాడుతూ, ప్రస్తుతంప్రభుత్వం ఇంతో నూనె కంపెనీతో వ్రాసుకుంటున్న ఒప్పందం గూడా పూర్తి అయిన తర్వాత, ఈ నూనె కర్మాగారాలకు సంబంధించిన ఒప్పందాలన్నింటిని సభవారి ముందు వుంచగలనని ఆర్థిక మంత్రి వ్యక్తపరిచారు.

వాణిజ్యమంత్రితనశాఖ తాలూకుబిల్లులను చర్చకుపెట్టిన సందర్భంలో, శ్రీ సి. కె. రెడ్డి సభలోంచి లేచి వెళ్లిపోయిన కారణంగా సభలో కొంత కదలిక కల్గింది. ఈయన మైనూరునుంచి రాష్ట్రసభకు ఎన్నికయిన సోషలిష్టు సభ్యుడు. వాణిజ్య మంత్రి అన్న కొన్నిమాటలకు కోపంవచ్చి సభలోంచి వెళ్లిపోయాడు. రాష్ట్రాలవిషయమైన వర్తక వాణిజ్యాలవిషయంలో కేంద్రానికి శాసనాధికారాన్ని సంక్రమింపజేసే బిల్లును కదిలి చేయవలసిందిని కమ్యూనిస్టులు సూచించారు. 'అట్లా చేయడం ఉచితంకాదు' అని వాణిజ్య మంత్రి సమాధానం ఇచ్చారు. వాణిజ్య మంత్రి మాట్లాడేటప్పుడు సభ్యుల మర్యాదను పాటిస్తున్నట్లు కన్పించదని శ్రీరంగా అన్నారు. శ్రీ సి. జి. రెడ్డి, వాణిజ్యమంత్రి ప్రతిపత్తులు చెప్పే విషయాన్ని కొంత చెవిని పట్టించుకొని, వారికి తగువిధంగా సమాధానం చెప్పడం తగునన్నారు. మీరు ఎక్కడో కొండల్లో వున్నామనుకొని మాట్లాడుతున్నట్లు కన్పిస్తున్నదని శ్రీ రెడ్డి ఒక విసురుగూడా విసిరారు.

ఏవం విధమైన విమర్శలకు సమాధానం ఇస్తూ, శ్రీరంగాగారు, తాను అన్నమాటలు అపార్థం అయినాయని అన్నారు. అయితే అందుకుగూడా కారణం నేను మాట్లాడిన దోరణే కారణం కావచ్చు. అయితే ప్రతి పక్షంలో వున్నవారు ఒక విషయం గుర్తు వుంచుకోవాలి. ఇక్కడ ప్రభుత్వస్థానాలల్లో కూర్చున్న వారిని ఆ పేరుపెట్టి, ఈ పేరుపెట్టి పిలిచి, మీరు ఇచ్చేసమాధానంమాత్రం మర్యాదగా, భియభక్తులతో కూడినదై వుండాలని కోరడం సబబుకాదు అని వాణిజ్య మంత్రి శ్రీ కృష్ణమాచారి స్పష్టంచేశారు. శ్రీ సి. కె. రెడ్డివంక తిరిగి, నేను అనే మాటలు, మైసూరు కొండల అంత ఎత్తునలేవు అన్నారు ఈమాట అనగానే ఆయన సభనుంచి వెళ్లి, శ్రీ కృష్ణమూచారిబిల్లు వ్యవహారం పూర్తి అయ్యేదాకా సభలోకి రాలేదు.

శ్రీ కృష్ణమూచారి తెచ్చిన ఈతీర్మానాన్ని శ్రీ హెచ్. డి. రాజా (రిపబ్లికన్) శ్రీ బి. సి. బోస్ (సోషలిస్టు ప్రజా) సి. జి. రెడి (సోషలిస్టు ప్రజా) శ్రీ భూపేశగుప్తా (కమ్యూనిస్టు) శ్రీ సురేంద్ర మహంతి (గణతంత్రం) ప్రభృతులు ప్రతిఘటించారు. ఇప్పుడు ఈబిల్లు అవసరం ఏమీ లేదు, అవసరం అయితే రాజ్యాంగంలోనే అందుకు తగిన అధికారంవుంది. ఇదే వీరి అందరి వాదనాను. కొంతి నుండి కాంగ్రెసు సభ్యులు శ్రీరంగా ఈతీర్మానాన్ని బలపరిచారు. శ్రీరంగా తీర్మానాన్ని బలపరుస్తూ, ఈ అధికారాన్ని అమలు జరిపేటప్పుడు చాలా జాగ్రత్తను చూపవలసిందని హెచ్చరించారు.

దర్పకు సమాధానం ఇస్తూ వస్తువుల పంపిణీ, సరఫరాల విషయమై కంట్రోళ్లు వుండవలసిన అవసరాన్ని వాణిజ్య మంత్రి శ్రీ కృష్ణమూచారి నిరూపించారు. ఇప్పుడు ద్రవ్యోల్బణం తగ్గిన మాట నిజమే అయితే ఉద్రవ్యోల్బణతకొంత తగ్గిందికదా, ధరను కంట్రోళ్ళను తొలగించగల్గినంతటి పరిస్థితి ఏర్పడిందని నాకు అనిపించడంలేదు అని అయన అన్నారు.

దేశంలో చిల్లర వ్యాపారం వినియోదార్ల సహకార సంఘాలద్వారా జరగడం యోగ్యం అని నూడా ఆయన సూచించారు.

ఆర్థికమంత్రి కంపెనీచట్టం సవరణ బిల్లును గూర్చిన చర్చ బాయిదా వేయబడింది.

రేడియో

శనివారం జూలై 26

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వార్తలు 7-15 మద్రాసు (బి) పలె 8 ఆంగ్లమున వార్తలు.

మ॥ 1 మద్రాసు (బి) పలె 1-30 మద్రాసు (ఎ) పలె 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగున వార్తలు 4 పనిలేవాణి ఘంటసాల (రి) సాగుమా సాహినీ ప్రకృతి విజ్ఞానము భావగీతము అబ్బాయి పెళ్ళి (రూపకం) రచన మొదలి నాగభూషణశర్మ.

సా॥ 5-30 ద్వారం భావనారాయణరావు (గాత్రం) శిష్టసర్వశాస్త్రి వయొలిన్ 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణం 6-20 ఉత్తరయుకులోపరిశోధిత ఉత్తరాలు 6-30 గ్రామస్థుల కార్యక్రమం బృందావనము పద్యపఠనము రచన వెంకట పార్వతీశ్వరకవులు విశేషాలు తెలుగు గదాసాహిత్యము భట్టి విక్రమార్కులు (ప్రసంగం) ప్రకటనలు ధరలు వాతావరణం 7 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం మనసు మొహమాటం (రూపకం) రచన మొక్కపాటి నరసింహశాస్త్రి 7-30 శ్రోతలుకోరిన పాటలు కె ద్వారం భావనారాయణరావు (గాత్రం) 8-30 శిష్ట సర్వశాస్త్రి వయొలిన్ 9 ఆంగ్లమున వా॥ 9-15 గీతమంజరి (రి).

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతం 7-15 తమిళమున వార్తలు 7-30 ఎస్. ఆర్. జానకిరామన్ (గాత్రం) 8 ఆంగ్లమున వార్తలు

మ॥ 1 మహిళామండలి, ఈ నేడ లావలపు, చండీదాస్ (ప్రసంగం) మధుపటము (పాట) శిశుపోషణ ప్రసంగం. 1-30 గీతమంజరి (రి) 1-40 హిందీలో వార్తలు 1-50 గానమంజరి (రి) 2 తమిళమున వా॥ 2-10 మద్రాసు (బి) పలె. 2-15 కె. చొక్కలింగం (గాత్రం) 2-45 గానమంజరి (రి) 4 మద్రాసు (బి) పలె.

సా॥ 5-30 ఎ. ముత్తయ్య వీణ, 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణం వాణిజ్య వార్తలు (ఆంగ్లం) 6-20 పరోక్షిని సుబ్రహ్మణ్యం (గాత్రం) 7 గీతమంజరి (రి) 7-15 తమిళమున వా॥ 7-30 వీణపట్టుం స్థాపనగళు (తమిళ ప్రసంగం) 7-45 ఎస్. ఎస్. దండపాణి దేశికర్ (గాత్రం) 9 ఆంగ్లమున వా॥ 9-15 స్పోర్ట్స్ రెవ్యూ ఆంగ్ల ప్రసంగం. 9-30 మద్రాసు (బి) పలె 10 పాశ్చాత్యసంగీతం (రి).

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగున వార్తలు 7-15 ఉదయగానము (రి) 7-30 బాలానందం, 8 మద్రాసు (ఎ) పలె.

మ॥1 గీతమాలిక (రి) 1-30ఆంగ్లమున వా॥ 1-40గీతమంజరి(రి) 1-50తెలుగున వా॥ 2 వీణ. నిలయ విద్వాంసుడు 2-15 పిల్లల కార్యక్రమం (తమిళం) 4 పిల్లల కార్యక్రమం (ఆంగ్లం) 4-30 పాశ్చాత్య సంగీతం (రి)

సా॥ 5-30 మద్రాసు (ఎ)పలె 6-20 తిరువిళిమళలై సుబ్రహ్మణ్యం సోదరులు: హాదస్వరం (రి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం: బృందావనము: పద్యపఠనము విశేషాలు తెలుగు కథా సాహిత్యము: భట్టి విక్రమార్కులు (ప్రసంగం) ప్రకటనలు, ధరలు, వాతావరణం 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం మనసు మొహమాటం (రూపకం) రచన: మొక్కపాటి నరసింహశాస్త్రి 7-30 గృహ నిర్మాణ సంస్థలు (ప్రసంగం) 7-45 మద్రాసు (ఎ)పలె 9-30 ఎస్. ఎల

దోమ తెరలు
అందమైన రకములు
ధరంలో చాలా తగ్గింపు
ప్రశాంతముగా యీ వస్తువు తీసికొని శెరలమీదున మనమాగా నిద్రించి అపాయకరమగు దోమ పోటునుండి మీ శరీరాన్ని రక్షించుకొనండి
రి 7/- పోస్టేజి అదనము కొన్ని వారాల తర్వాత ధరలు 15/- పెంచబడును.
Newyork Comercial Co
P Box 2209 Calcutta 1.

స్టాకిస్టులు కావలెను

గాంధిజోస్యులు
మీ పరివారమునందు ఏ వ్యక్తి లక్షణ జాతకాలు అయినను రుజువు అయినచో కరణాలు అర్థమగుటకు రు 5. గ్రహాంతరాల వివరణ కార్యసిద్ధి గలదును. వి వి 6-10-0 జాతకాలు. వయస్సు రెండవదేనా మానుమూడా అగుపడు, తిరుగ P. O.



ఆంధ్రదేశమంతటా రెండవ లేదు.
ఆరోగ్య వర్ధకములు, పురుష లక్షణ, పుష్టి దాయకములు. హైదరాబాదు, పి జి రావు అండ్ సన్సు, బల్లగూడ. వెంకటేశ్వర లిత్రో వింయం. జనరల్. ఎ.కె. పెడుదోత్తంగారు. కొవ్వూరు.

అతిమూత్రవ్యాధి వారం రోజులలో నెమ్మదించును

మూత్రంతో అధికంగా చక్కెరపోవటం అతిమూత్ర వ్యాధి అంటారు. ఇది యెంత ఉపద్రవకరమైన వ్యాధి అంటే దీని పాలయినవారు ఆ రోజు కా రోజు మృత్యువుకు అవన్నమవుతుంటారు. దీనికి డాక్టర్లు ఇన్సులిన్ ఇన్జెక్షన్ మాత్రమే కనిపెట్టారు. వాటివల్ల వ్యాధి పూర్తిగా వయం కానేకాదు. ఇన్జెక్షన్లు గుడుము వున్నంతకాలంమాత్రం చక్కెర శాశ్వతికంగా విరిచిపోతుంది. ఈ అబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి దాహం, అకస్మిత్తరచుగా చక్కెరతో మూత్రంబయటకు పోవటంవలన, దురద మొదలైనవి ఈవ్యాధి ముదిరితే రాదవుండు, తురువుకు, కంటి పొర ఇతర చిక్కులు వంటివియు పీనస్ రామ్ అదువిక శాస్త్రంలో అద్భుతమైన చికిత్స దీన్ని వాడటంవల్ల వేనకవేలమంది మృత్యు ముఖంనుండి బయట పడ్డారు. దీన్ని వాడితే రెండవ రోజుమూడవ రోజునుండే, మూత్రంలో చక్కెరశతగ్గింపు అత్యధిక మూత్రం గూడ నివారిస్తుంది మూడురోజుల తరువాత మీకుబాగా తేలిక యిస్తుంది దీనికి పథ్యంలేదు ఇన్జెక్షన్లు అవసరంలేదు, ఇంగ్లీషులో వివరణ మాదు గలంకరవత్రాలకు ప్రాయండి. ఉచితంగా పంపుతాము.

50 బిళ్లల బుడ్డి ఖరీదు రు 6-12-0
ప్యాకింగు, పోస్టేజి ఉచితము.

పీనస్ రీసెర్చి లేబరేటరీ,
పోస్టుబాక్సు నం.587, కలకత్తా.(A.P.)

బవాసు

ఏ కారణం వలన ఎంత కాలంగా బిలిచి పోయిన, "దుంబకి రేచని"ని ఉపయోగిస్తే, 24 గంటలలో విరపాయంగా మలబంధం బవాసు అవవచ్చును అమోఘంగా పని చేస్తుంది. కాంట్రాక్టు వారి ఇస్తామ గవర్నమెంటు రిజిస్టర్డ్. గ్యారంటీడ్ రు 6-0-0

"దంపత్-సుఖ" మీ ఇష్టానుసారం సంతాన నిగ్రహం అమోఘంగా పని చేస్తుంది నిరపాయమైనది; కాళ్ళకు గుణమిచ్చేది. రు 6-0-0 కార్యాధిక గుణమిచ్చేది రు 3-0-0.

వి పి. అబ్బు 14 ఆణాలు ప్రత్యేకం శ్రీ "మదన విలాస్ రసాయన్" విద్యుత్ శక్తను, వరాల దొర్పల్యం, శక్తి హీనత, మందగొట్టుతనం మున్నగు వాటిని అత్యద్భుతంగా పారద్రోలుతుంది 7రోజులు ఉపయోగిస్తేచాలు. దాంపత్య సౌఖ్యాన్ని అనుభవించండి వెల రు 3-0-0

జాబులు ఇంగ్లీషులో వ్రాయవలెను.

KAVIRAJ C. KABYATIRTHA
70 cornwallis street Calcutta-6.

క్షామ పీడితులకు రామకృష్ణ మిషన్ సహాయం

బీదలకు పంచెలు, చీరెలు; పిల్లలకు పుస్తకాలు

కలకత్తా, జూలై 19: ఈగ్రామంలో శ్రీ. పి. యస్. సత్యరాజాగారు నిర్వహిస్తున్న రామకృష్ణ మిషన్ పాల కేంద్రంలో, యీ నెల 18 వ తేదీన రామకృష్ణమిషన్ వారు, బీదలకు 60 పంచలు 40 చీరెలు 10 తువ్వాళ్లు 20 పిల్లకు పంచిపెట్టారు. సత్యరాజాగారు కాలేజి చదువుకు పోకపోవడల్ల యీకేంద్రం నిలిపి వేయబడినదట.

14 వ తేదీ పాయంకాలం మార్కాపురంలో, ఉన్నత పాఠశాలయందు రామకృష్ణమిషన్ వారి యాజమాన్యమునబహిరంగసభజరిగింది. క్షామపీడితులకు, బాలబాలికలకు, వికలాంగులకు, వితంతువులకు, వస్త్రాలు పంచి పెట్టారు. సభకు అధ్యక్షత వహించిన వి వీరనిపంగారు ఉ. వి. రమణయ్యగారు క్షామపీడితులకు మిషన్ వారు చేస్తున్న సేవను ప్రశంసిస్తూ మాట్లాడారు.

రాయచోటి తాలూకా పరిస్థితులు

కలరా వ్యాధి ఉధృతం 138 మంది మరణం

రాయచోటి, జూలై 19: ఈతాలూకా క్షామ నివారణ కమిటి కార్యదర్శి టి. చంద్రశేఖర్ రెడ్డిగారిలా వ్రాస్తున్నారు:

"ఈ తాలూకాలో క్షామ పరిస్థితులు యింకా తీవ్రంగానే ఉన్నవి. ఏర్పాటు లేకపోవడమ యింతకన్నా పైర్లు వేయలేదు మార్కొండుంచి నీటి కరవు జాస్తరించింది. పశువులకు మేత కరవుగా ఉన్నది. దీనికి తోడు తాలూకాలో కలరా వ్యాధి ప్రబలంగా ఉన్నది. ఇంతవరకూ 885 మందికి వ్యాధి పోకడం, అందులో 188 మంది మరణించడం జరిగింది. ఆరోగ్యశాఖ వారు తగు శ్రద్ధ తీసుకొని వ్యాధి నివారణకు కృషి చేస్తున్నారు గాని తగినంత సిబ్బంది లేకపోవడ మారుమూల గ్రామాలలోనివ్యాధిగ్రస్తులకు చికిత్స అందడం లేదు. ఈ పరిస్థితుల్లో బాలుగు పంచాల వైద్య శిక్షణాలయ యేర్పరిస్తే ప్రయోజన కరంగా ఉంటుంది.

కంజి కేంద్రాలలో అందరికీ కంజి దొరకడంలేదు. ప్రభుత్వం గమనించి, అవసరమైన పదుపాయం చేయాలి.

తాలూకాలో ప్రజలకు కూలిపనులు కల్పించుటకుగాను, కంచాలమ్మ కండి చెర్వును మరమ్మతు చేయించాలి. కరవు అప్పులు సగం రొక్కంగాను, సగం సైలో రూపంలోనూ యివ్వవలసి నిల్వయించినట్లు, ఉయిలేవల, కొనువారణ పనుల కమిషనర్ చెప్పినట్లు పత్రికలలో యీదాము. కరవు అప్పులను పూర్తిగా రొక్కం రూపంలో యివ్వడం తుంచిది. పుచ్చిపోయిన సైలోను రైతులపై బలవంతాన రుద్దకూడదు, మార్కెట్టులో తక్కువ ధరకు దొరికే మంచిరకం జొన్నలను రుద్దించాలి"

కడపలో భిక్షుకుల గంజి కేంద్రం

కలరా నిరోధానికి ఉపాయం

కడప, జూలై 22: పట్టణంలో భిక్షుకుల పోషకార్థం ఒక కంజి కేంద్రం యేర్పాటు చేయుటకు కడప జిల్లా కలెక్టరు పి. సి. శేషన్నగారు నిశ్చయించారు.

ప్రజారోగ్యశాఖ ఆసిస్టెంటు డైరెక్టరు సుబ్బారావుగారు మూడు రోజులుగా యీ జిల్లాలో పర్యటించి, కలెక్టరుతో సంప్రదించి నిన్న మద్రాసుకు బయలుదేరి వెళ్లారు.

భిక్షుక కంజికేంద్రం యేర్పాటు చేయాలని, యీ సంప్రదింపుల పర్యవసానంగానే నిర్ణయింప బడినట్లు తెలుస్తున్నది. ఇలా ప్రత్యేకంగా కంజి కేంద్రం యేర్పాటు చేయడంవల్ల, యిప్పటికే జిల్లాలో ప్రబలంగా ఉన్న కలరా వ్యాధిని నిరోధించవచ్చునని ఆశిస్తున్నారు. ఈ కరవువల్ల భిక్షుకులే చాలామంది చనిపోయినట్లు, అనారోగ్య కరమైన తిండి తినడంవల్ల వారికి వ్యాధి సోకినట్లు లెక్కలవల్ల తేలింది.

పట్టణంలో ఉన్న భిక్షుకులందరినీ, ముత్యాలవారి చత్రంలో చేర్చి సగం, రాత్రి కంజి పోయుటకు యేర్పాట్లు జరుగుతున్నవి. కేంద్రం నేడు తెరవబడింది.

కరవు పనులు గంజి కేంద్రాలు కొనసాగించాలి

బద్వేలు తాలూకా కాంగ్రెసు విజ్ఞప్తి

బద్వేలు తాలూకా కాంగ్రెసు సంఘ కార్యకర్తలందాడు, త్రికం పోసు వారంగాడు, వి. రామిరెడ్డిగారి అధ్యక్షతన సమావేశమై ఇప్పటున్న కంజి కేంద్రాలను కొనసాగించాలని మరియు పైన కరవు నివారణ పనులను అవసరమైన జరపాలనీ, రైతులకు వ్యవసాయపు పనుల నిమిత్తం నిరిచిగా బుణాలిప్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

బద్వేలు ప్రయాణీకులపై పన్నుల్ని విధించే సంకల్పం విరమించాలని అర్థించారు. కంట్రోళ్లు తొలగించి వందుకు రాజాజీ మంత్రివర్గాన్ని అభినందించారు.

కమ్యూనిటీ ప్రాజెక్టుల కార్యక్రమం

కడప జిల్లాలో మరో 18 గ్రామాలకు విస్తరణ

కాపాడు కాలువ ఆయకట్టులో, కమ్యూనిటీ ప్రాజెక్టులు కార్యక్రమం అమలు జరిగే ప్రాంతంలో మరో 18 గ్రామాలను చేర్చవలసిందిగా ప్రభుత్వం యిటీవల ఉత్తర్వు చేసింది. వీటితో కలుపుకొని యీ స్కీము క్రింద యిప్పటికి 97 గ్రామాలు చేర్చబడినవి. (కడప తాలూకా 48 గ్రామాలు, ప్రొద్దుటూరు తా॥ 47, జమ్మలమడుగు 6, కమలాపురం సబ్ తాలూకా 1 గ్రామం.)

జీవనభృతి బుణాలు

సగం రొక్కం, సగం సైలో రూపంలో యివ్వడానికి నిర్ణయం

జీవనభృతి బుణాలకోసం దరఖాస్తులు పెట్టుకొన్న వారికి, బుణములు, కొంత రొక్కంగాను, కొంత సైలో రూపంలోనూ యివ్వాలని, ప్రభుత్వం ఉత్తర్వులు చేసింది.

దరఖాస్తులో కోరిన బుణములో సగం సైలో రూపంలో (మద్రాసు పడి 8 ఆణాల చొ॥) యివ్వాలని, ఉత్తర్వులో పేర్కొనబడింది. స్వ. వి.

హైద్రాబాద్, సికింద్రాబాద్‌లలో రేషనింగు: స్వేచ్ఛావ్యాపారం

ప్రభుత్వ నూతన ఆహార విధానం

సప్లయిమంత్రి చెన్నారెడ్డిగారి వివరణ

(స్వ॥ యి॥ విలేఖరి)

హైదరాబాదు, జూలై 23. హైదరాబాదు ప్రభుత్వ సప్లయిమంత్రి డాక్టర్ ముర్రి చెన్నారెడ్డిగారు తమ నూతన ఆహార విధానాన్ని గతరాత్రి వెల్లడించారు ఈ విధానం వెంటనే అమలులో పెడతారు

దీనిప్రకారం హైదరాబాదు సికింద్రాబాదులలో రేషన్ రద్దు అవుతుంది ఈ తంతా రేషనింగు రద్దు అవుతుంది ఈ జంటనగరాలలో జూలై 27 నుంచి బియ్యం మరి కొండొన్నులు ఎక్కువ ఇస్తారు. జొన్నలు, ఇతరగింజలూ యథేచ్ఛగా రవాణా చేసుకోవచ్చు. బొంబాయిరాష్ట్ర పరిహద్దుల 10 మైళ్ల ప్రాంతంలో మాత్రం ఈ స్వేచ్ఛ వుండదు రేషనింగు రద్దుతోపాటే కనీస సరఫరాలనిమిత్తం నగరాలలో పుంజేవారు తమకు కావలసిన బియ్యాన్ని రేషనింగు ప్రమాణాల ప్రకారం మిలులు ప్రాంతాలనుంచి తెప్పించుకోవచ్చు. గోధుమలపై కంట్రోలు ఏమీవుండదు. ఇవి అన్ని పాపులలోనూ అమ్ముతారు. ఎవరికి కావలసినన్ని వారు కొనుక్కోవచ్చు. రేషను కార్డులపై తలకు 6 పౌన్సుల బియ్యం 8 పౌన్సుల జొన్నలు అమ్మేవి ఇస్తారు. ఇదికాక వాడకం దార్లకు ఈ క్రింది విధంగా విభాగించడమైంది: 2 పౌన్సులబియ్యం, 10 పౌన్సుల జొన్నలు తీసుకొనేవారు, 4 పౌన్సుల బియ్యం, 12 పౌన్సుల జొన్నలు తీసుకొనేవారు 13 పౌన్సుల జొన్నలు తీసుకొనేవారు

భారత ప్రభుత్వపు 1952 ఆహార ధాన్యాల (కేటగిరీ సైన్సింగు) ఉత్తర్వుకు రాష్ట్రమంతటికీ వర్తింపచేయడమవుతుంది. దీనితో ఇంతవరకూ వున్న ఉత్తర్వులు రద్దు అవుతాయి.

పత్రికా ప్రతినిధులతో గోష్ఠిలో వివరణ

మంత్రి చెన్నారెడ్డిగారు రేడియో ప్రసంగం అనంతరం పత్రికా ప్రతినిధులతో గోష్ఠి జరిపి, నూతన విధానాంశాలను తులువిధంగా వివరించారు. హైదరాబాదు, సికింద్రాబాదులలో తప్ప మిగతా రాష్ట్రమంతటా మార్చి, చివరి రేషనింగ్ రద్దుచేసినందువల్ల ప్రభుత్వ సేకరణ విధానాన్ని రెండు చెల్లింపు సులభియే విధంగా మార్చుతాము. ఇంతవరకూ 3 లక్షల టన్నుల ధాన్యాలు సేకరిస్తూ వున్నాము. ఇకపై అంత సేకరించడం అవసరం. తరుణంలో వారణ లేక పోవడం లాంటి అందోళనకరంగా వుంది. అందుచే 1958 ధాన్య సేకరణ విధానాన్ని మార్చే ముందు పైరులు పరిస్థితి గమనించి, సప్లయి బోర్డుతో సంప్రతిస్తారు. ఈ నూతన విధానంవల్ల ప్రభుత్వం 2,80 వేల టన్నుల వినియోగ చేయగలదు. జంట నగరాలలో అనుకూలపరిస్థితులు ఏర్పడగానే రేషనింగ్ రద్దు చేస్తాము. ఇందువల్ల ఉద్యోగాలు పోయే వారికి వేరే ఉద్యోగాలు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నాము.

పిలిచి సప్లయిల కమీషనరు పి. వి. సుబ్బారావు, కార్యదర్శి ఎస్. ఎస్. వర్మ గోష్ఠిలో పాల్గొన్నారు.

పోషకిస్టుల ఆహార సత్యాగ్రహం విరమణ

కరంగల్లులో రేషనింగు రద్దు అవుతున్నందున ఆర్కాడ రేషనింగు ఆహారసత్యాగ్రహం నేటినుంచి విరమిస్తున్నట్లు సోషలిస్టు పార్టీ ప్రముఖ కార్యకర్త తెలిపారు. ఇంతవరకూ అర్కాడ 141 మంది సత్యాగ్రహులు అరెస్టు అయారట.

ప్రభుత్వ నూతన ఆహార విధానం దృష్ట్యా రేషనింగు విధానం నిర్ణయించుకొనేంతవరకు ఆహార సత్యాగ్రహకార్యాచరణ సంఘం నేడు సమావేశం కానున్నది.

పేదలకు ఉపయోగం

ప్రభుత్వ నూతన ఆహార విధానం పేదలకు ఉపయోగకరంగానుంటుందని కాసవపల్లిలోని యువజనాభివృద్ధి పార్టీ ఉపాధ్యక్షులు కె. రామకాంత అనుకూల్యం వెల్లడించారు. పేదలు ఇకపై గోధుమలకొని తీరవలసిన అవసరంలేదనీ, చవకగా దొరికే జొన్నలకొనాలనీ, ఇతర గింజలనుగాని కొనుక్కోవచ్చునని, బియ్యం కేజీ 6 పౌన్సులు చేయడంవల్ల స్థానికులకు చిరకాలాశ్రయ ఒకటి తీరిందనీ ఆయన అన్నారు. ఈ విధానం త్వరలో జంటనగరాలలోకూడా పూర్తి రేషనింగు రద్దుకు దారితీస్తుందని తాను ఆశిస్తున్నామన్నారు.

ఇద్దరు దొర్జన్యవాదుల అరెస్టు

నల్లగొండజిల్లా రామన్నపేటలో జూలై 18 వ పోలీసులు ఇద్దరు దొర్జన్యవాదులను అరెస్టుచేసినట్లు నిన్న నిక్కడ అధికారికంగా ప్రకటించారు.

విమాన ప్రమాదం; ఇద్దరి మరణం

కేరంపేట ఎయిర్ అకాడమీకి చెందిన ఒక విమానం నిన్న ఉదయం ప్రమాదానికి గురి అయి కూలి, మంటిపోయింది. అందులోవుండిన స్టయిట్ లెఫ్టినెంట్ ధాన్ సైయిట్ కాడెట్ కాశీడే మరణించారు.

భారత ప్రభుత్వ పౌరవిమాన మంత్రి సుబ్బారీలాల్ నందా హైదరాబాద్ కార్మికమంత్రి వి. వి. కాజాగారితో కలిసి నిన్న కుటీరపరిశ్రమల నిలయాలను తిలకించారు.

మానుకోట బాలికా పాఠశాల కమిటీ

మానుకోట, జూలై 21: స్థానిక బాలికా పాఠశాల కమిటీని మరల ఏర్పాటు చేశారు నిన్న శాసిల్లారు శ్రీ. వరసింహారావుగారి అధ్యక్షతన ఈ కమిటీ సమావేశం జరిగింది. 6-వ తరగతి 1-వ తరగతి విద్యార్థినులకు గానం ఒక పాఠశాలయించాలని నిర్ణయించి ఆ పనిని తాలూకా కాంగ్రెసు కార్యదర్శి గోపాలరావుగారికి అప్పగించారు నిరాశ్రయులకు ఇస్తామన్న వారి పట్టా నుంచి బాటిని పనులు చేయడానికి సభ్యులు ప్రయత్నించాలని ఒక తీర్మానం చేశారు

మానుకోటలో హర్తాళ్

మానుకోట, జూలై 21: అమ్మకం పన్ను హెచ్చింపుకు నిరసనగా స్థానిక వాణిజ్యవర్గం మొన్న హర్తాళ్ జరిపారు. కిల్లీదుకాణాలు, కాఫీహోటళ్లు కూడా మూసివేశారు. వర్తక సంఘ సభలో పన్నుకు నిరసిస్తూ పలువురు ప్రసంగించారు. ఆ మేరకు ఒక తీర్మానం చేశారు. హైదరాబాద్ వర్తక వ్యాపారుల సంఘం పంపిన నం. 2 విజ్ఞాపికపై బందలాడి వర్తకులు సంతకాలు చేసి వాటి ప్రతులను ముఖ్యమంత్రికీ, ఆర్థికమంత్రికీ పంపించారు.

మానుకోట

స్థానిక జైళ్ళ యువజన సంఘం అధ్యర్యాన డాక్టర్ గోపాలరావుగారి అధ్యక్షతతో ఒక సభ జరిగింది. జాతీయ బాలాజీ 88-వ జయంతిని పురస్కరించి ఆరవటానికి నిశ్చయించారు. ఈ 19 నుంచి అక్టోబరు 10 వరకూ 88 రోజులు రోజుకు ఒకగంట చొలు మనకటానికి కూడా నిశ్చయించారు.

సూర్యాపేట

జూలై 17-వ స్థానిక పాఠశాలలపై కొందరు కర్రలూచేసి పాఠశాలపై రుసులగొట్టారు. రెండు నెలల నుండి విప్పలుప్పు బాలకు బడుల పంతదారు చేయగా మిగిలిన చెత్తపదార్థపు చక్కెరమండి తయారు చేసిన పాలా అమ్మకుండిడమే ఇందుకు కారణమని తెలిసింది. అక్కాకి శాఖ కమీషనర్ గారు ప్రస్తుతం ఈ పాలాకప్పు మరో పాలా దొరకదని తెల్పారట. ఈ కర్మాన గూర్చి స్థానిక అధికారి, పోలీసు ఉద్యోగులకు, రక్షణ కల్పించమంటూ కోరడం జరిగింది.

భద్రాచలం పత్రికా రచయితల సమావేశం

ఏజెన్సీప్రాంతాలలో రహదారుల అభివృద్ధి: ప్రభుత్వానికి విజ్ఞప్తి

భద్రాచలం జూలై 19: ఈ పట్టణ పత్రికా విలేఖరులు, యీ క్రిందటి వారం, తాలూకా కాంగ్రెస్ ప్రెసిడెంటు కోటగిరి కొండల రావుగారి అధ్యక్షతన సమావేశమై, మద్రాసు నగరాన్ని విడిచి, విశాఖపట్నం ప్రాంతాలతో పాటుగా ఆంధ్రరాష్ట్రం నిర్మించవలసిందిగా కేంద్రప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు.

ఏజెన్సీ ప్రాంతమునకు, ఇదివరకు పంచవర్షాలలో వరలోకి, ఐ. ఎ. ఎస్. ఐ. పి. యస్. అధికారులను నియోగించాలని ఏజెన్సీ ప్రాంతాలలో, న్యాయ కార్యనిర్వాహక శాఖను విడదీయాలని ఏజెన్సీ ప్రాంతాలలో ప్రభుత్వం యింతవరకూ కోటి లక్షల రూ. ల ఖర్చు పెట్టినా రహదారులు మాత్రం యేమీ అభివృద్ధి కాలేదని అడవులపైన లక్షలాది రూ॥ ల ప్రభుత్వానికి ఆదాయం వస్తున్నప్పటికీ ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి కాకుండా అలాగే పడి ఉన్నదని కొండిలావుగారు వివరించారు.

రాత్రిపూట వచ్చే ప్రయాణీకుల పాకశాల్యార్థం గోదావరి గట్టున ఒక హోటల్ నిర్మించి యేర్పాటు చేయవలసిందిగా కూర్చు గోదావరి జిల్లాలోని అధ్యక్షుణ్ణి కోరుతూ తీర్మానించారు.

ఏలేరు రిజర్వాయరు నిర్మాణావసరం

ఇంజనీర్లకు రైతుల విజ్ఞప్తి

శీలాపురం, జూలై 19: ఈ తాలూకాలోని గొర్రికండి ప్రాంతపుగ్రామాల రైతులు యీ 18వ తేదీన చీఫ్ ఇంజనీరు, సూపరింటెండింగ్ ఇంజనీరు శీలాపురం వచ్చినప్పుడు, వారిని కలుసుకొని ఒక మెమొరాండం సమర్పించారు.

గద్దలాపల్లి వద్ద పల్లపు కాల్వకు అడ్డుగా కట్టబోతున్న రాతికట్టులవల్ల, గొర్రికండి ప్రాంతంలో 18 గ్రామాలలోని 20 వేల ఎకరాలకు చెట్టుకుసులు నని విన్నవించారు. ఏలేరు రిజర్వాయరును నిర్మించాల్సిన అవసరం గురించి ప్రత్యేకంగా కోర్కె చెప్పారు. వి. గోపాలకృష్ణ చెరుకువాడ సంగటరత్నం, వి. బుల్లిరాజాగారలు యీ రైతు రాయబార వర్గానికి నాయకత్వం వహించి ఇంజనీర్లవద్దకు వెళ్ళారు.

(ఓ. వి.)

హైదరాబాద్ ప్రభుత్వ కొత్త పన్నులు

వరంగల్లు వర్తకసంఘ సభలో విమర్శ

(స్వ॥ యి॥ విలేఖరి)

వరంగల్, జూలై 21: హైద్రాబాద్ ప్రభుత్వం అమ్మకం పన్ను హెచ్చింపుకు నిరసనగా, స్థానిక వర్తక సంఘంవారు హర్తాళ్ జరిపారు. చిల్లర దుకాణాలు, హోటళ్లు, పాన్ షాపులు పైకమ్ము పూర్తిగా మూసివేశారు.

పాయంకాలం కొమురెల్లి కాశయ్యగారి తోటలో కొండూరు బాచ్చిరాజలింగంగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. వర్తకసంఘ కార్యదర్శులైన, అత్తి సంఘము, కిరాణాసంఘము, బట్టల వర్తక సంఘము, ఆయిల్ మిల్లుల సంఘం, కొండలగుబాటి తరఫున ప్రతినిధులున్ను, తోట సుందరేశ్వరం, అగారి బుచ్చయ్య, గంగె లింగయ్య, ధూపల కృష్ణమూర్తి, దుంపా మల్లయ్య, ఉప్పల మల్లయ్య ప్రభృతి ప్రముఖులు పాల్గొన్నారు

వర్తకసంఘ కార్యదర్శి రామిని మృత్యుంజయలింగంగారు ప్రసంగించారు. హైద్రాబాద్ ప్రభుత్వము ఎక్కువ ఆదాయం వస్తుందనే ఉద్దేశ్యంతో మల్టిపల్ పాయింట్ పద్ధతిని పన్ను నిర్ణయించారు. కాని వారి అభిప్రాయం సరికాదు. ఈ విధానంవలన మధ్య తరగతి వర్తకులు వ్యాపారాన్ని వదులుకుంటారు. కొనుగోలు దారులు ఉత్పత్తి స్థానములోనే తమ అవసరపడ్డవస్తువులను కొనుగోలు చేస్తారు.

అందువలన వస్తువుల చేరుల తిరగడం మాని, వ్యాపారం తగ్గిస్తుంది. అప్పుడు పన్నులు ఎలా వసూలవుతాయో? పైగా పన్ను చేయించటంతో, చిల్లర వ్యాపారులు బయలుదేరి పుస్తకాలు లేకుండా అంతరాలకు అందని విధంగా వ్యాపారంచేసే అవకాశం ఉంది. అప్పుడు ఆ అమ్మకపు కూడాని పైకా పన్ను వసూలుచేయడం సాధ్యపడదు.

ఈ మధ్య జ్యాపారి పంటలు పండించే భూములపై ఎక్కువ పన్ను విధిస్తారనీ, పేదలకు పైన ఎకరమునకు 0-8-0 అణాల చొప్పున, పెరుకుపైన రు. 10/- చొప్పున, ఉండువారి విధ వచ్చింది. కాని మార్కెటుకు తేబడిన పదుకుపై అమ్మకాలు, కొనుగోలు, మూటికి పెరి 0-8-0 అణాలు చెల్లించాలని బిల్లు తెచ్చారు. ఈ పన్నులవలన పాడుపన్నిరైతులే ఎక్కువ నష్టం పడతారు. పాగాకు పెరుకు మొదలగునవి, పెద్దపెద్ద భూస్వాములు మాత్రమే పండిస్తారు. అది మార్కెటుకు రానే రాదు. పేదలకగ, ఎకరమునకు పాల్లు పల్లాలు పండుతుంటే కొంచెమే. 4 పల్లాలకు రు. 300/- అనుకు. అప్పుడు విక్రయదారు, కొనుగోలుదారు మూటికి రు. 0-8-0 చెల్లించాలిఅనగా, ఎకరమునకు రు. 2-8-0 పోయేపన్ను, రు. 3-8-0 చెల్లించవలసి వస్తున్నది.

ప్రభుత్వ విద్యాసంస్థలకు పన్నులు విధించుటం అవసరమే. అయితే ఇష్టం వచ్చినట్లుగా చేయడం విధరగ కాదు. తికోడ్లకీ పన్ను తగ్గిస్తున్నందువలన పన్ను వసూలన్ని కేంద్ర ప్రభుత్వాన్ని ఎందుకు అడగకుంటే దా తెలియకున్నది. జనపహార ఎగుమతి పన్నులనుండి, తమ రాష్ట్రంలో జనపహార ఎక్కువ పండుతుందనే పెపంపై బెంగాల్ ప్రభుత్వం బాటా తీసుకొంటున్నారు. అలాగే మన రాష్ట్రంలో తేయాకు బాగా పండుతుంది. మన రాష్ట్రోత్పత్తి మూడు పరుకులు కజాలర్ గా పంపబడిస్తాయి. వీటి ఎగుమతి పన్నులనుండి మనం ఎందుకు బాటా అడుగుటలేదు కేంద్రాన్ని? రైతులు, మధ్య తరగతి వర్తకులు ప్రజలు వస్తువులే పన్నులు విధించి, పెద్ద వర్తకులకు, భూస్వాములకు లాభం చేకూర్చే పన్నులు మానేయడం పరికాదు అని అయన అన్నారు.

పరిశాల భద్రయ్య, శ్రీ రాములు నాయుడుగార్లు పూర్వాడిన పిమ్మట సంస్థాన చేంబర్ ఆఫ్ కామర్స్ వారి తీర్మానాన్ని విశ్వ ప్రతిపాదనగా ఆమోదించారు. మల్టిపల్ పాయింట్ కర్రదాటేసి, సింగిల్ పాయింట్ టాక్స్ విధించాలనీ, కొత్త పన్నులు విధించేయంటు, ప్రజాభిప్రాయాన్ని అవ్యక్తంచాలనీ, ఎకరానకు ఎంతకంత పన్ను చెల్లించాలనీ తేల్చేశారు పైవాన్స్ ఎస్టేట్ కమిటీ వేయాలనీ తీర్మానించారు.

అనువాద సాహిత్యం

ఆంధ్రవారపత్రిక సేవాప్రశంస

రాయదుర్గం, జూలై 18: రాయదుర్గం ఆంధ్ర సారస్వతసంఘ అధ్యక్షులు శ్రీ విప్పాటి రంగనాథయ్యగారు "అనువాద సాహిత్యం" అను విషయంపై పుస్తకమిస్తూ జాదాత్ 30 ఏండ్ల అనువాద సాహిత్యచరిత్రను సమీక్షించారు. నేడు ఆంధ్రపత్రిక వారపత్రిక లో అనువాద సాహిత్యంలో చాలా ముందడుగు వేసిందని వారి "రాజాసేవ", "టాంసాయర్", "హైకోర్టు తీర్పిక" ట్రజరు బిలెండు చదివి ఆనందించని తెలుగువాడు లేడనీ యీనాడు ప్రకటించి జాన్క్విక్ సాటు అనుకూలంగా వుందనీ, బహుశా కాకాబాబుమ్యాగజైన్లు ప్రజల అభిరుచిని పాడుచేసే సందర్భంలో నిజమైన సాహిత్యం ఎలాంటిదో చూపి మార్గదర్శకులైనారని విప్పాటి గారు అన్నారు. సుబ్బాశాస్త్రిగారి అభినందనాలతో సభ ముగిసినది.(స్వ.వి.)

సగంధర

స్విట్జర్లాండ్ దేశము నుండి దిగుమతి అయిన గడియారములో సగముపైగా అప్పటికే అమ్ముడుపోయినవి. (ఈ మూడు సగము వరకు) తగ్గింపుధరల అవకాశము రెండు వారముల తర్వాత లభించదు 16, 17 జ్యాయెల్సుగల గడియారములు అన్నియు 8 సంవత్సరాల గ్యారంటీ. మిగిలినవి 1 సంవత్సరం గ్యారంటీ ప్రతి గడియారముతో గ్యారంటీ సర్టిఫికేట్. అందమైన స్ట్రాప్స్. పెర్ఫెక్ట్ పెర్ఫెక్ట్. ఉచితముగా పంపబడును ప్యాకింగు. పోస్టేజి. అమ్మకపువన్ను కంటేపేరు చదువుకుని వి పి పి ద్వారాకూడా పంపబడును.

ఈ చిత్రము మీద దువ్వెన అమర్చబడిన ఒక అమెరికాదేశపు ప్లాస్టిక్ మనిషిది - కుట్టులేనిది మరియు కొత్త సంవత్సరపు కాలెండరు ప్రతి గడియారంతోను ఉచితంగా వస్తువుచేయబడును.

తగింపు ధరల వివరములు :-



వాలర్ (లూప్), రేడియం	సైజు 10.1/2				
నం			రు	నం	రు
1	గ్రాం స్టీలర్	15 జ్యాయెల్సు	49	21 క్రైస్ట్	గోల్డు రేడు 4 జ్యాయెల్సు 28
2	రోలగోల్డ్ స్టీలర్	15 జ్యాయెల్సు	51	22 క్రైస్ట్	గోల్డు రేడు 7 జ్యాయెల్సు 30
15	గ్రాం స్టీలర్	డ్యాక్ 17 జ్యాయెల్సు	59	3	గ్రాం స్టీలర్ 15 జ్యాయెల్సు 39
16	రోలగోల్డ్ స్టీలర్	డ్యాక్ 17 జ్యాయెల్సు	61	4	రోలగోల్డ్ స్టీలర్ 15 జ్యాయెల్సు 41
పెంటర్	సెకండ్	సైజు 9 3/4		కర్వెర్స్	సైజు 7 3/4
23	క్రైస్ట్	గోల్డు రేడు 7 జ్యాయెల్సు	30	24	రోలగోల్డ్ స్టీలర్ డ్యాక్ 5 జ్యాయెల్సు 30
5	గ్రాం స్టీలర్	15 జ్యాయెల్సు	39	7	గ్రాం స్టీలర్ 15 జ్యాయెల్సు 39
6	రోలగోల్డ్ స్టీలర్	15 జ్యాయెల్సు	41	8	రోలగోల్డ్ స్టీలర్ 15 జ్యాయెల్సు 41
లూప్	సైజు 6.8/4			లేడీస్	సైజు 5.1/4
9	గ్రాం స్టీలర్	15 జ్యాయెల్సు	39	11	రోలగోల్డ్ స్టీలర్ విత్ స్ట్రాప్స్.
10	రోలగోల్డ్ స్టీలర్	15 జ్యాయెల్సు	41		స్టాప్సీ కవర్ 15 జ్యాయెల్సు 50
లేడీస్	సైజు 5.1/4			గెంట్స్	సైజు 8 8/4
25	రోలగోల్డ్ స్

ఉస్మానియా విశ్వ విద్యాలయం

ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, జులై 23: ఉస్మానియా విశ్వ విద్యాలయాన్ని కేంద్ర విశ్వవిద్యాలయంగా మార్చవలసిందని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి నేడు స్టేట్ కౌన్సిల్‌లో నల్లడించారు. బాలబాలికలకు కలిపి చదువు చెప్పే కేంద్రాలు 12108 గ్రామాలలోనూ, 198 పట్టణాలలోనూ స్థాపించబడ్డవి. అచ్చిగా నుగసిల్లలకోసం 5927 గ్రామాలలోనూ, 216 పట్టణాలలోనూ తెరవబడినవి. అచ్చిగా బాలికల కోసం 7 పట్టణాలలో తెరవబడినవి.

రాష్ట్రాల వారీ లెక్కలు

బొంబాయి—ఉమ్మడి కేంద్రాలు 5966 గ్రామాలు, 137 పట్టణాలు; బాలురకు 97 గ్రామాలు, 5 పట్టణాలు బాలికలకు 4 పట్టణాలు.

పంజాబ్—3128 గ్రామ ఉమ్మడి కేంద్రాలు, 35 పట్టణ కేంద్రాలు.

ఉత్తర ప్రదేశ్—1407 బాలుర గ్రామ కేంద్రాలు, 86 పట్టణ కేంద్రాలు, 8 బాలికల పట్టణ కేంద్రాలు.

మైసూరు—2406 గ్రామ ఉమ్మడి కేంద్రాలు, 11 పట్టణ కేంద్రాలు.

మద్రాసు—1829 గ్రామ ఉమ్మడి కేంద్రాలు, 14 పట్టణ కేంద్రాలు, 14 పట్టణ బాలుర కేంద్రాలు, 15 పట్టణ కేంద్రాలు.

మీబిడ్డజబ్బుగానుండి అవస్థపడు చున్నయెడల బి. సి. పి. డబ్లియు

గ్రైప్ మిక్స్చర్

దివ్యంగా పనిచేయును.

అజీర్ణము. పిత్తము. బంక విరేచనములు. వంట్లువచ్చుకాలమునసాధారణముగకలుగు జబ్బులు వగయిరా అన్నిటిని కుదుర్చును.

BENGAL CHEMICAL

కలకత్తా, బొంబాయి, కాన్పూరు.

ఏజంట్లు: ఎ. దేవాయి గౌండర్ & కో., 41. బందరువీధి. మద్రాసు.

REDUCED PRICES

ALL SWISS WATCHES. Guaranteed 5 YEARS

ALARM-TIME PIECE (ENGLISH)..16/-
EDO - SUPERIOR QUALITY.....19/-
RAILWAY POCKETWATCH (A)..10/-
-DO-SUPERIOR RADIUM.....12/-

4 Size 7¾" 15 JEWELS R/GOLD 32/SUPERIOR 45/-

5 Size 10½" CHROME 18/- ROLLED GOLD 20/- 15 JEWELS WATER PROOF C/SECOND 52/-

6 Size 8¾" 4 JEWELS R/GOLD 22/SUPERIOR 25/- 15 JEWELS R/GOLD 40/SUPERIOR 43/- POSTAGE FREE ON ORDER FOR 2.

H. DAVID & CO.

Post Box No. 11424, Calcutta-6.

దేశంలో నిర్బంధ ప్రాథమిక విద్య

పార్లమెంటులో వివరాల ప్రకటన

న్యూఢిల్లీ, జులై 22: 1949-50 లో 15 ఎ/బి తరగతి రాష్ట్రాలలోని 18,546 ప్రాంతాలలో నిర్బంధ, ఉచిత ప్రాథమిక విద్య ప్రవేశ పెట్టబడిందని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి నేడు స్టేట్ కౌన్సిల్‌లో నల్లడించారు. బాలబాలికలకు కలిపి చదువు చెప్పే కేంద్రాలు 12108 గ్రామాలలోనూ, 198 పట్టణాలలోనూ స్థాపించబడ్డవి. అచ్చిగా నుగసిల్లలకోసం 5927 గ్రామాలలోనూ, 216 పట్టణాలలోనూ తెరవబడినవి. అచ్చిగా బాలికల కోసం 7 పట్టణాలలో తెరవబడినవి.

రాష్ట్రాల వారీ లెక్కలు

బొంబాయి—ఉమ్మడి కేంద్రాలు 5966 గ్రామాలు, 137 పట్టణాలు; బాలురకు 97 గ్రామాలు, 5 పట్టణాలు బాలికలకు 4 పట్టణాలు.

పంజాబ్—3128 గ్రామ ఉమ్మడి కేంద్రాలు, 35 పట్టణ కేంద్రాలు.

ఉత్తర ప్రదేశ్—1407 బాలుర గ్రామ కేంద్రాలు, 86 పట్టణ కేంద్రాలు, 8 బాలికల పట్టణ కేంద్రాలు.

మైసూరు—2406 గ్రామ ఉమ్మడి కేంద్రాలు, 11 పట్టణ కేంద్రాలు.

మద్రాసు—1829 గ్రామ ఉమ్మడి కేంద్రాలు, 14 పట్టణ కేంద్రాలు, 14 పట్టణ బాలుర కేంద్రాలు, 15 పట్టణ కేంద్రాలు.

కాలిఫోర్నియా లో ప్రచండ భూకంపం

9 మంది మరణం

లాస్‌ఆంజలీస్, జులై 21: నేడు మధ్యాహ్నం కాలిఫోర్నియాలో భూమి ప్రచండంగా కంపించింది. 9 మంది అయినా మరణించి వుంటారు. ఆరువేల జనాభాకలటించాపీ పట్టణం యావత్తూ నేల మట్టమయింది. లాస్ ఆంజలీస్‌లో 11-52 గంటలకు భూమి ప్రచండంగా కంపించడంవల్ల ఇండ్లకు విద్యుచ్ఛక్తి తీగలకు చాలా నష్టం కలిగింది. నూనెను నిలువ చేసే పాత్రలు నిప్పంటుకొని భస్మమయ్యాయి. ఇక్కడ భూమి మూడు నిమిషాల పర్యంతం కంపించింది. తరువాత అర్ధ గంటలో భూమి రెండోసారి కంపించింది. నగరంలో కొన్ని భాగాల్లో భూమి నిరంతరంగా అదురుతూనే వున్నది. జననష్టం మాత్రం లేదని తెలుస్తున్నది. సాన్ ఫ్రాన్సిస్కోలో మూడు స్వల్పకంపాలు జరిగాయి. ఒక రైల్వేలైను విచ్ఛిన్నమైందని, ఆ లైనులో వున్న సారంగం కూలి పాతాళంలో కానికి పోయిందని రైల్వే అధికారులు తెలిపారు.

కొలంబో, జులై 22: స్థానిక సంస్థల ఎన్నికలను ఏడాది పాటు వాయిదా వేస్తూ సింహళ ప్రభుత్వం తీసుకున్న చర్యకు ఆక్షేపణ తెలపాలని కొలంబో మునిసిపల్ సంఘం నేడు తీర్మానించింది.

నేడు మీరు మెక్లీన్‌తో పళ్లు తోముకున్నారా?



మీటూత్ బ్రష్ మీద మెక్లీన్స్ పెరాక్సైడ్ టూత్‌పేస్టును కొంచెం పేసుకుని పళ్లుతోముకోండి — అటుపైన మీనోరు అత్యద్భుతంగా ఎంత పరిమళవంతంగా ఉంటుందోచూడండి. దంతక్షయానికి మూలకారణమైన నోటిలోని ప్రమాదకరమైన ఆమ్లాలను మెక్లీన్స్ పెరాక్సైడ్ టూత్‌పేస్టు వెంటనే విరిచివేసి, అనవసరకరమైన మరకలను రొలగించి, పళ్లను శుభ్రపరచడంతోపాటు మీశ్వాసను పరిమళభరిత మొనర్చుతుంది.

నోటి ఆరోగ్యం, రెండవ ఆకర్షణీయమైన దంతాల నిమిత్తం నిత్యం-రోజుకు రెండుసార్లు- మెక్లీన్స్ పెరాక్సైడ్ టూత్‌పేస్టును ఉపయోగించండి. దీని పరిశుభ్రతకు హామీకలదు.

నేడే మెక్లీన్స్‌ను కొనండి!



ఇప్పుడు పెద్ద సైజులోనూ. మరిన్నీ అధిక లాభకరమైన భారీసైజులోనూ దొరుకుచున్నది.

వ్యాపార వివరాలకు: జె.ఎల్. మెహతా, సన్ అండ్ కోన్స్ (ఇండియ) లిమిటెడ్, పో. బా. 6527, బొంబాయి 20; పో. బా. 3871, కలకత్తా. పో. బా. 1370, మదరాసు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St, Madras.

హైదరాబాద్ ప్రభుత్వం అధ్వర్యాన నిర్మాణమవుతున్న కార్మిక గృహాలలో ఒకటి. ఇది రెండు కుటుంబాలు నివసించడానికి వీలైనది. ఒక్కొక్క వాటాలో రెండు వరండాలూ, రెండు గదులు, వంటగది, స్నానాలగది, కక్కసు వుంటాయి. ఒక్కొక్క వాటాకు వుండే స్థలం. పరిమితి 700 చ. గజాలు. ఇట్లాంటివి 300 ఇళ్లు ముషీరాబాద్‌లో (హైదరాబాద్) తయారవుతున్నాయి. భారత ప్రభుత్వ ప్లానింగుమంత్రి గుల్జారీలాల్ నందా ఈ మధ్య ఈ ఇళ్ళను చూచారు. రాష్ట్రంలో ఇతరచోట్లకూడా కార్మికులకు ఈ విధమైన గృహవసతి ఏర్పాటుచేసేందుకు ప్రభుత్వం ఈ మధ్యనే ఒక చట్టం కూడా చేసింది.

పశ్చిమ బెంగాలుకు కేంద్రం నిర్ణయించిన ఆహారవిధానం

సక్రమంగా అమలు జరిగిందని పార్లమెంటులో ఆహారమంత్రి కిద్వాయ్ వివరణ

న్యూఢిల్లీ, జులై 22: కేంద్ర ఆహార మంత్రి శ్రీ రఫీఅహ్మద్ కిద్వాయి తాను పశ్చిమ బెంగాలు విషయమై, ప్రకటించిన ఆహారవిధానం సక్రమంగా అమలుజరుపబడిందని, అందులో ఏమీ లోపం జరగలేదని నేడు పార్లమెంటులో ప్రకటించారు.

శ్రీ కిద్వాయ్ ప్రకటించిన ఆ ఆహార విధానం మూడు భాగాలుగా వుంది. (1) క్షామప్రాంతాలలో అన్న సంతర్పణలు చేయడమేగాక, బియ్యం, గోధుమ చౌకగా అమ్మడం. అన్న సంతర్పణనిమిత్తం 5 వేల మణుగుల బియ్యం, 65 వేల మణుగుల గోధుమ ఉచితంగా ప్రజలకు పంచిపెట్టబడాలని, లక్ష టన్నుల బియ్యం, లక్ష టన్నుల గోధుమలు, మణుగు 1 కి 15 రూపాయలు చొ॥న అమ్మేందుకుగాను విడుదలచెయ్యాలని విధానంనిర్ణయించబడింది. ఈ విధానం వెంటనే అమలు జరిగింది.

(2) ఇది విశాల కలకత్తాప ఆహారాన్ని సమకూర్చడాన్ని గూర్చింది. పల్లెపట్టులనుంచి, కలకత్తానగరానికి ఆహారధాన్యాలు దొంగ రవాణాను అరికట్టడానికి కేంద్రమే ఈ నగరం బాధ్యతను వహిస్తే బాగుంటుందని నిర్ణయం చేసాం. ఈ ఏర్పాటు ఈసంవత్సరంలో మిగిలివున్న ఆరునెలలపాటు విధిగా, అవసరమైతే వచ్చేసంవత్సరం అంతా అమలులో వుండాలని గూడా నిశ్చయం చేసాం. ఈ నిర్ణయం చేసినప్పుడు కలకత్తాలో 94 రోజుల రేషనింగుకు సరిపోయే ధాన్యం నిల్వవుంది. పోతే ఇంకా మూడు నెలల సంగతి కలకత్తా విషయములో చూచుకోవలసి వుంది, పోతే ఈమూడు నెలలకుగాను పల్లెల్లో సేకరించవలసిన ధాన్యాన్ని సేకరించాము. అది పల్లెల్లో నేమి గిలిపోతుంది.

(3) క్షామ ప్రాంతాలు, కలకత్తా పోను, మిగిలిన ప్రాంతాల్లో ప్రొక్యూరు మెంటు పద్ధతిని సవరించాలని గూడా మరో నిర్ణయం చేసాం ప్రస్తుతం వున్న ప్రొక్యూరు మెంటు పద్ధతిని రద్దుచేసి వచ్చేసంవత్సరం నుంచి లెవీపద్ధతి ప్రవేశపెట్టబడుతుందని నేను కలకత్తాలోనే చెప్పివున్నాము. ఆపద్ధతిని ప్రవేశపెట్టిన అనంతరం, కలకత్తాను మినహాయించి, తక్కిన పశ్చిమబెంగాలు రాష్ట్రం అంతటా సరుకు ఎట్టినిర్బంధాలు లేకుండా హాయిగా కదలే పావకాశేంకల్గుతుంది.

ఈవిధానం ఇంతస్పష్టంగా వుండుగా కొంతనుందిదాన్ని ఎందుకు అపార్థం చేసుకొని, గల్లంతు చేస్తున్నారో తెనకు అర్థంకాకుండా వున్నదని ఆయన అన్నారు.

ఈరకమైన స్కీము అంటూ ఒకటి తయారు కాకముందుజరిగిన ఇతరమైన ఏర్పాట్లను గూర్చి గూడా శ్రీ కిద్వాయి ఈసందర్భంలో వ్యక్తం చేసారు.

ఈ ఏర్పాట్లు ఇంకా జరక్కముందు బెంగాలు ప్రభుత్వం ఒక లక్ష టన్నుల బియ్యాన్ని తమ రాష్ట్రానికి కేటాయించవలసిందిగా కోరింది. అందుకు సరే నన్నాం. ఈస్కీము అనంతరం మరికొంత బియ్యాన్ని కేటాయించమని అడిగింది. రేషనులుకు గాక ఇతరంగా అమ్మేందుకు చేతివీదాకొంత సరకు నిల్వవుంటే, దాన్ని అమ్మజూపి దొంగరవాణా పద్ధతిని అరికట్టవచ్చునని బెంగాలు ప్రభుత్వం సూచించింది. అనూచనను గూడా ఆమోదించాం. ఈ అన్ని సూచనవల్ల ప్రస్తుతానికి 2 లక్షల టన్నుల సరుకును వెంటనే బెంగాలు రాష్ట్ర ప్రభుత్వం సుజాగ్రత్త వుంచేటట్లు, అవసరమైనప్పుడు కేటాయింపులకుగాను ఒక లక్ష టన్నులధాన్యం విడిగా వుంచేటట్లు ఏర్పాట్లుజరిగాయి, నేను బెంగాలునుంచి వచ్చే సరికే బెంగాలు 2 లక్షల టన్నుల ధాన్యం కేటాయించడం పూర్తి అయింది. ఈసరకును అంతా ఒక్కసారిగా పంపించడం సాధ్యంకాదు. జూన్, జులైలలో 44 వేల టన్నులు బెంగాలుకు చేరాయి. వైజాగునుంచి వస్తున్న బియ్యం లక్ష టన్నులు బెంగాలుకేకేటాయించబడ్డాయి.

ఇందులో 37 వేల టన్నులుఆప్పటికే కలకత్తాకేవుకు చేరాయి. మిగిలింది ఈ నెలలో చేరుతుంది. ఈఅన్ని విషయాలను చూచిన ప్రతివారికి, కేంద్రం ఇస్తానన్న 2 లక్షల టన్నుల బియ్యాన్ని బెంగాలుకు ఇచ్చినట్లు స్పష్టముగా వెల్లడి అవుతుంది.

కేంద్రం ఇచ్చే బియ్యం ధర అధికం

పశ్చిమబెంగాలుకు కేంద్రం సప్లయి చేసిన 55 వేల టన్నుల బియ్యం ధర ప్రజలు కొనలేనంత ఎక్కువగావున్నదని బెంగాలుప్రభుత్వం నేడు ప్రకటించింది. ఇంతవరకు శ్రీ కిద్వాయ్ ప్రకటనలో పేర్కొన్న 37 వేల టన్నుల బియ్యం వచ్చాయి. ఇంకా 18 వేల టన్నుల బియ్యం చేరవలసి వుంది అని ఈ ప్రకటనలో స్పష్టం చేయబడింది.

క్షామప్రాంతాలను గూర్చి శ్రీ కిద్వాయ్ చెప్పిన విధంగా 5 వేల మణుగుల గోధుమలు, 5 వేల మణుగుల బియ్యము, ఇవిగాక తీసేందుకు పనికి వచ్చే గోధుమ సరుకులు ఉచిత సంతర్పణకుగానుఎప్పుడో పంపబడినాయి. అయితే, రాష్ట్రప్రభుత్వం ఇంతటితో ఆగలేదు. ఈ ఉచిత సంతర్పణ నిమిత్తమాను ఇంకా అదనంగా 15 వేల మణుగుల బియ్యమూ, 15 వేల మణుగుల గోధుమలు పంపించింది. తక్కువ ధరలకు అమ్మడానికిగాను 15 వేల టన్నుల బియ్యం, 15 వేల టన్నుల గోధుమలు ఈ క్షామప్రాంతాలకుగాను ప్రభుత్వం కేటాయించింది.

విశాఖపట్నంలో నావలనిర్మాణం

కౌన్సిల్ ఆఫ్ స్టేట్సులో ఉపమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, జులై 23: 'విశాఖపట్నం నౌకానిర్మాణశాఖలో యిప్పుడు 8 వేల టన్నుల సరుకుల నావలు రెండు నిర్మించబడుతున్నవి. వీటిలో ఒకటి ఈ మాసంలో పూర్తి అవుతుంది. రెండవది వచ్చేసంవంబరులో పూర్తి అవుతుంది' అని మరమ్మతు గృహ నిర్మాణము, సప్లయిశాఖ ఉపమంత్రి శ్రీ ఎస్. బూరాగోహెన్ నేడు కౌన్సిల్ ఆఫ్ స్టేట్సులో ప్రకటించారు. ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆయన యింకా ఇలా అన్నారు: "నౌకానిర్మాణశాల విచ్ఛిన్నం కాకుండా వుండడానికిన్నీ, ఈ నిర్మాణశాలలో పనిచేస్తున్న ప్రవీణులను పనివారు చల్లాచదరై పోకుండా వుండడానికిన్నీ ప్రభుత్వంవారు ఈ రెండు నావల నిర్మాణానికి ఆర్డరు యిచ్చారు. నావ గర్భనిర్మాణారంభ సమయమున ఈ రెండు నావలను బ్రిటిష్‌నావల అమ్మకంధరతో సమానమైనధరకు నిండియా కంపెనీకి అమ్మదలచుచున్నాము."

పార్లమెంటుహక్కులకు విరుద్ధంకాదు

న్యూఢిల్లీ, జులై 23: త్రిపుర కమ్యూనిస్టు సభ్యుడు దశరథ దేవుగారిని జూన్ 11 న అగర్తలా పోలీసు అరెస్టు చేయటం పార్లమెంటు హక్కులకు విరుద్ధంగాదని పార్లమెంటు హక్కుల సంఘం నేడు పార్లమెంటుకు నివేదించింది. ఈ సంఘానికి హోంమంత్రి డా॥ కట్జూ అధ్యక్షుడు.

దేవ్‌గారు అరెస్టయిన వెంటనే జామీనుమీద విడుదల అయినారు. కనుక, మేజస్ట్రేటు పార్లమెంటుకు ఆ విషయమై తెలిపే అవసరం లేదనీ, అందువల్ల జూన్ 24 తేదీన ఆయుడ ఈ సమాచారాన్ని తెలియజేస్తూ సందేశం పంపటం పార్లమెంటు హక్కులకు విరుద్ధం కానీ హక్కుల సంఘం నివేదికలో వివరించింది.

డిటెన్షన్ చట్టసవరణ: తొలిచర్చ ముగింపు

ముఖర్జీ ప్రతిపాదనలు

న్యూఢిల్లీ, జులై 22: పార్లమెంటులో ఈ వేళ ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టసవరణబిల్లును గురించిన తొలిచర్చ డా॥ శ్యాంప్రసాద్ ముఖర్జీగారి ప్రసంగంతో ముగింపుకు వచ్చింది.

డా॥ ముఖర్జీగారు తమ ప్రసంగంలో "హోంమంత్రి డా॥ కట్జూ ఈ బిల్లును ప్రతిపాదించడానికి అయిన కారణాలేమిటో వివరించలేదు సరే కదా, తమ అభిప్రాయాలతో ఏకీభవించడానికి సోచుకోవటమంటే దురదృష్టవంతులను అవమానపరంగా ఆయన దుర్భాషలాడారని" విమర్శించారు. అసలు ప్రివెంటివ్ డిటెన్షన్‌చట్టాన్ని ఉంచటం ఎంతవరకు యుక్తం? దీనిని ఇంతటితో రద్దుచేసినందువల్ల నష్టంఏమిటి, ఈ మొదలైన ప్రశ్నలన్నీకూడా విచారించేందుకు సెలెక్టుకమిటీకి అధికారం ఇవ్వాలనీ, అట్లా అధికారం ఇవ్వని పక్షంలో తాము సెలెక్టుకమిటీలో పాల్గొనేదిలేదనీ, డా॥ ముఖర్జీ స్పష్టం చేశారు.

భారతప్రభుత్వం ఈ సలహాను పెడచెవినిపెట్టి తన సూటిప్రకారం తాను పోయేటయితే, ఇక ఆ తర్వాత వచ్చే ఫలిత పర్యవసానాలను ప్రభుత్వమే అనుభవించవలసి వుంటుంది దానికి మా జవాబారీలేదు" అని ఆయన హెచ్చరిక చేశారు.

మరి ముగ్గురు ప్రతిపక్ష సభ్యులు హిందూమహాసభ నాయకుడైన డా॥ ఖరే గణతంత్రపరిషత్తు నాయకుడైన పాట్నా మహారాజా, సోషలిస్టుప్రజా పార్టీ సభ్యుడైన పండిట్ సురేశ్‌చంద్రమిశ్రగారలు ఈ ప్రివెంటివ్ డిటెన్షన్‌చట్టాలు నల్లమందువంటివనీ, ఒకసారి దానికి అలవాటుపడితే, ఇక దానిని వదల్చుకోవటం అసంభవమనీ హెచ్చరిక చేశారు.

నరమాంసం మరిగినవ్యాఘ్రం ఇతర ఆహారాన్ని ఎట్లా ముట్టదో అట్లాగే మన ప్రభుత్వంకూడా ఈ శాసనాన్ని మరిగి దానిని విడిచి పెట్టలేక పోతున్నదనీ మిశ్రగారు అన్నారు.

డా॥ జయసూర్యగారు (పిపుల్స్ డెమ్యూక్రాటిక్ ఫ్రంట్ - హైదరాబాదు) ఆత్మవిశ్వాసంవున్న ఏప్రభుత్వమూ ఇలాంటిబిల్లులను తీసుకరాదనీ, ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం న్యాయంగా అమలుజరుపబడుతుందనే విశ్వాసం తనకేకోశానా కలగటంలేదనీ విమర్శించారు.

తెలంగాణాలో పోలీసులు అధమం 2000 మందిని హత్యచేశారనీ, ఇకవారిచే చెరచబడిన స్త్రీల సంఖ్యకు అంతేలేదనీ ఆయన అన్నారు.

ఇంతలో ఒక కమ్యూనిస్టు సభ్యుడు లేచి పిడికిలి బిగించి, "ఎవరిదా కాకా ఎందుకు నా స్వంత చెల్లెల్ని పోలీసులు చెరచారయ్యా" అని అరిచాడు.

డా॥ జయసూర్యగారు తమ విమర్శలు శృతిమించి రాగావ పడడంవల్ల, ఆయన ప్రసంగంలోని అసభ్యమైన భాగాలన్నీ రికార్డుమంచి తొలగించబడినవి.

జి. హెచ్. దేశపాండే, ఎస్. వి. రామస్వామి, పండిట్ ఠాకుర్దాస్ భార్గవా, ప్రా॥ ఎస్. ఎన్. అగర్వాల్ ప్రభృతులు బిల్లుమ బలపరుస్తూ మాట్లాడారు. దేశంలో ప్రస్తుతం ప్రవర్తిల్లుతూన్న పరిస్థితులలో ఇలాంటి బిల్లు ఎంతైనా అవసరంఅనీ, సమాజవిద్రోహశక్తులూ ప్రజాస్వామ్యంమీద విశ్వాసంలేనటువంటి రాజకీయ పక్షాలూ స్వైరవిహారం చేయకుండా వాటిని కొంత అదుపులోవుంచటం ప్రభుత్వం విధిఅనీ వారు అన్నారు.

పండిట్ భార్గవాగారుమాట్లాడుతూ అత్యాచారాలు జరిపే పక్షాలను లేదా ప్రజలను అత్యాచారాలు జరపకుండా నిగ్రహించడానికి ఈ బిల్లు వుద్దేశించబడిందనీ, నేరాలు చేయనిచ్చి కఠిన శిక్షలు విధించేకంటే, ఇప్పుడు ఈ బిల్లులో సూచించిన మార్గం ఎంతో మార్దవమైనదనీ, ప్రశంసించారు.

హోంమంత్రి చర్చకు రేపు సమాధానం ఇస్తారు.

కాంగ్రెస్ మహాసభ

ఆహ్వానసంఘం

సికింద్రాబాదు, జులై 23: హైదరాబాదుప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం, డిసెంబరులో ఈ రాష్ట్రంలో జరుగనున్న అఖిల భారత కాంగ్రెస్ మహాసభకు ఆహ్వానసంఘమును ఏర్పాటుచేశారు. ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులందరూ, మంత్రులు 13 మందితోసహా ఈసంఘంలో 75 మంది వుంటారు. వివిధ వ్యావర్తులకు చెందిన ప్రముఖులుకూడా సభ్యులుగా వుంటారు.

మహాసభ ఎక్కడ జరగాలన్నదీ ఆహ్వానసంఘం నిర్ణయిస్తుంది. ప్రదేశం విషయంలో భేదాభిప్రాయం వచ్చినట్లు తెలిసింది. కొందరు హైదరాబాదు నగరంలోనే జరపాలనీ, మరికొందరు వరంగల్లులో జరపాలనీ అంటున్నారట.

నల్లగొండ, వరంగల్లు జిల్లాలలో జరగనున్న శాసనసభ ఉపన్నికల నిర్వహణకు గోపాలరావు ఎక్బోటే కన్వీనరుగా ఒక సంఘాన్ని ఏర్పాటు చేశారు. వి. బి. రాజు, కె. వి. రంగారెడ్డి, పండిట్ నరేంద్రజీ, బి. వి. గురుమూర్తిగార్లు ఈ సంఘంలో సభ్యులు.

క్రీడారంగం:

ఒలింపిక్ పోటీలలో మరి నాలుగు కొత్తరికార్డులు

కుస్తీపోటీలలో రష్యన్ల గెలుపు: భారత ప్రతినిధికి కంచు మెడల్

హెల్సింకీ, జులై 23: ఈ వేళ ఒలింపిక్ పోటీ విశేషాలలో చెప్పుకోదగిన అంశం వాలుగు కొత్తరికార్డులు స్థాపించటం ఇండియాకు ముఖ్యమయిన విషయం భారత ప్రతినిధి కె. డి. జాధవ్ బాంటం వెయిట్ తరగతి కుస్తీ పోటీలో మూడోస్థానం లోకివచ్చి కంచుపతకాన్ని పొందటం.

కొత్తరికార్డులు ఈవిధంగా ఉన్నవి అమెరికా ప్రతినిధి సి. వై. యంగ్ జావలిన్ త్రో ఫైనల్సులోనూ (242 3/4 అం) హాఫ్-స్టెప్-అండ్ జంప్ ఫైనల్సులో బ్రాజిల్ ప్రతినిధి ఫెరీరా డాసిల్వా (53 అ. 2½ అం) స్త్రీల 80 మీటర్ల హార్డిల్స్ పందెం సెమి ఫైనల్సులో ఆస్ట్రేలియా ప్రతినిధి పర్సీ జ్విక్లాండు (10.8 సెకండ్లు) స్టీపుల్ ఛేజ్ పందెంలో అమెరికా ప్రతినిధి ఆల్టెన్ ఫెల్టర్ (8 నిమిషాల 57 సెకండ్లు) వీటిని సెలకోల్పారు ఇంతకు ముందు వీటి రికార్డులు ఈవిధంగా ఉన్నవి. జావలిన్ త్రో 238 అ 63/4 అం (1932 ఫిన్లండ్ ప్రతినిధి ఆర్వి చేన్) హాఫ్ స్టెప్ అండ్ జంప్ 52 అ. 6½ అం. 1948 (డాసిల్వా) స్త్రీల 60 మీటర్ల హార్డిల్స్ 11 సెకండ్లు (1948 డచ్చి ప్రతినిధి ఫానీబ్లాంకర్స్ కూన్) స్టీపుల్ ఛేజ్ 9 నిమిషాల 3.8 సెకండ్లు పురుషుల 200 మీటర్ల పరుగు పందెం ఫైనల్సులో గెలిచిన అమెరికన్ ప్రతినిధి ఎ. ఫ్లాన్‌ఫీల్డ్ 20.7 సెకండ్లలో దూరాన్ని పూర్తిచేసి, 1936 ఒలింపిక్స్‌లో జెస్సీ ఓవన్స్ నెలకొల్పిన రికార్డుతో సమానంగా ఉన్నాడు.

కుస్తీలో రష్యన్ ప్రతిభ

కుస్తీలో హెవీ వెయిట్, మిడిల్ వెయిట్ తరగతులు రెండింటిలోనూ రష్యన్ ప్రతినిధులే విజయం సంపాదించి బంగారు పతకాలు పొందారు. స్టాలిన్ జన్మస్థలమయిన జార్జియా రాష్ట్రపు పౌరుడు ఎ. మెక్కెకెన్‌విచ్ హెవీ వెయిట్ పోటీలలో స్వీడన్ ప్రతినిధి బి. ఆంటన్‌సన్‌ని ఓడించటం వల్లనూ, మరొక రష్యన్ ప్రతినిధి డి. సిమకురిన్ మిడిల్ వెయిట్ తరగతిలో పర్షియా ప్రతినిధి జ. తక్తిని ఓడించటం వల్లనూ ఈ గౌరవాలు అందుకున్నారు. బాంటం వెయిట్ తరగతిలోకూడా రష్యన్ ప్రతినిధి రకీద్ మాముద్ షెకోవ్ భారత ప్రతినిధి కె. డి. జాధవ్‌ని ఓడించి బంగారు పతకం సంపాదించాడు. జాధవ్ జపాన్ ప్రతినిధి షిహీలీ చేతిలో పాయింట్లమీద ఓడిపోయినాడు. అయితే జాధవ్ కి కంచు మెడల్ వచ్చింది.

పోటీల ఫలితాలు

పురుషుల హాఫ్ - స్టెప్ - జంప్ ఫైనల్సు:- ఫెరీరా డాసిల్వా 53 అ. 2½ అం. (బ్రాజిల్); ఎల్. షెర్బకోవ్ (రష్యా); ఎ. జెవినిన్ (వనిజులా).

పురుషుల 200 మీటర్ల పరుగు ఫైనల్సు ఫ్లాన్‌ఫీల్డ్ 20.9 సెకండ్లు (అమెరికా); డబ్లియు. బెకర్ (అమెరికా); జెగర్ఫర్న్ (అమెరికా).

ఇండియా ప్రతినిధి, ఆసియాలో కల్లపరుగులో ప్రవీణుడూ అయిన లావిపింటో సెమిఫైనల్సులోనే ఓడిపోయినాడు.

పురుషుల జావలిన్‌త్రో ఫైనల్సు:- సి. వై. యంగ్ 242 అ. 3/4 అం. (అమెరికా); [illegible]

స్త్రీల లాంగ్ జంప్ ఫైనల్స్:- మరీ స్టెర్క్ లాండ్ [illegible] సెకండ్లు (ఆస్ట్రేలియా).

రక్తదోషవ్యాధివల్ల లోగడ పోటీల నుంచి విరమించుకున్న 1948 ఒలింపిక్ ఛాంపియన్ మిసెస్ ఫానీబ్లాంకర్స్‌కూన్ ఈవేళ పోటీచేసింది కాని, ఫిమిఫైనల్సులో రష్యన్ ప్రతినిధుల చిచ్చాచేత ఓడించబడ్డది.

స్త్రీల లాంగ్‌జంప్ ఫైనల్స్:- యివెట్ విలియమ్స్ 20 అ. 6¼ అం. (కన్యూజీలాండ్).

ఈమె, రష్యన్ ప్రతినిధినీ నాటు జుకినాలు ఒలింపిక్ రికార్డును మించారు.

ఫుట్‌బాల్, పడవపందాలు

ఒలింపిక్ ఫుట్ బాల్ క్వార్టర్ ఫైనల్సులో ఈవేళ స్వీడన్, ఆస్ట్రేలియాను ఓడించింది (3-1).

పడవపందెం నలుగురిలో:-చుక్కాని పట్టేవాడు ఉంటే పద్ధతిలో ఫైనల్సు:- (1) జెకోస్లవేకియా; (2) స్విట్జర్లాండ్ (3) అమెరికా.

చుక్కానివాడు లేకుండా ఫైనల్సు:- (1) యుగోస్లావియా, (2) ఫ్రాన్స్ (3) హిన్లండ్.

ఇద్దరు నడిపే పడవలు చుక్కానివాడు లేకుండా (1) అమెరికా (2) బెల్జియం (3) స్విట్జర్లాండ్.

ఒకమనిషి నడిపే పడవపందెం. (1) సోవియట్ ప్రతినిధి జుకలావ్, (2) ఆస్ట్రేలియా ప్రతినిధి వుడ్, (3) హాలెండ్ ప్రతినిధి నోచెంక్.

ఇండియా-కామన్వెల్త్ క్రికెట్

బ్లాక్‌పూల్, జులై 23: ఇండియా క్రికెట్ జట్టుకూ, కామన్వెల్తు జట్టుకూ నేడక్కడ ఫోటీ ప్రారంభమయింది. ఇండియా మొదటి ఇన్నింగ్సులో 362 పరుగులను చేయగా, కామన్వెల్తు జట్టు ఆట ముగింపులేకకు 1 వికెట్ నష్టానికి 24 పరుగులు చేసింది.

ఇండియా స్కోరు—మంత్రి 12. జి. కె. గైక్వాడ్ 9, అధికారి 28, హజారే 30, ఉమ్రిగర్ 19, ఘన్కర్ 94, గోపీనాథ్ 79, సర్వతే 5, రామ్‌చంద్ (అవుటుకాలేదు) 45, పింజే 24, హెచ్. జి. గైక్వాడ్ 10, ఎన్స్ ట్రాలు 7.

కామన్వెల్తు బౌలర్లలో గుణసేన 4, పార్క్స్ 2, పోలార్డ్ 2, ఎం. అహమద్, వాలంటైన్‌లు చెరోకటి వికెట్లను తీసుకున్నారు.

కామన్వెల్తుజట్టు సి. బార్నెట్, పార్క్స్, రిచార్డ్స్, డౌడింగ్, పోర్మన్, మహమద్ సయద్, బి. బార్నెట్, మక్నూ అహమద్, గణసేన, పోలార్డ్, వాలంటైన్.

60 గంటల సైకిల్ స్వారి

కడప, జులై 23: బొంబాయివాస్తవ్యుడు హైదర్ అలీ అనే ఆయన కిందటివారం ఇక్కడ దీర్ఘకాలం సైకిల్ తొక్క శక్తిని ప్రదర్శించాడు. రాత్రింబగళ్లు విరామంలేకుండా 60 గంటలసేపుఆయనసైకిల్ తొక్కాడు. సైకిల్ మీద పోతూనే జనం అందించిన పండ్లను తీసుకుని, న